ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు, fb.com/vaartha
PUBLISHED FROM ONGOLE, GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
8-5-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 97, పేజీలు : 12 వెల : 6.50



మేఘాలయ అధికారపార్టీలో పిడిఎఫ్ విలీనం
చత్తీస్‌గఢ్‌లో 2వేల కోట్ల మద్యం అవినీతి
9లో


# బిజెపి, కాంగ్రెస్ హోరాహోరీ




అధికారాన్ని నిలబెట్టుకోవాలని బిజెపి, ఎలాగైనా మళ్లీ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ కర్ణాటక క్షేత్రంలో హోరాహోరీ పోరాడు తున్నాయి. ప్రధాని మోడీ, అమిత్‌షా, సోనియా గాంధీ సహా ఉభయులకు చెందిన అతిరథ, మహారథులందరు కర్ణాటకలోనే తిష్ఠవేసి తమ బల ప్రదర్శన చేస్తున్నారు. అసలు పరీక్ష ఇక రెండు రోజుల్లోనే.. ప్రచారానికి సోమవారంతో తెరపడుతోంది.

### కర్ణాటకలో పోటాపోటీగా ప్రచారం
### బెంగళూరు నగరం చుట్టేసి వచ్చిన ప్రధానిమోడీ
### డెలివరీబాయ్ వేషం కట్టి ప్రచారం నిర్వహించిన రాహుల్
### ఎన్నికల ప్రచారంలో రాహుల్ వెంట నడిచిన సోనియా

**బెంగళూరు, మే 7:** కర్ణాటక అసెంబ్లీ ఎన్ని కలకు ప్రచారగడువు సమీపిస్తున్న కొద్దీ ప్రధా న పార్టీలప్రచారం తారస్థాయికి చేరింది. భార తీయ జనతాపార్టీకే మళ్లీ అధికారం సాధించుకునే దిశగా బిజెపి ఆమూలాగ్రం తన బలం బలగాలను ఉపయోగిస్తోంది. మరోపక్క బిజెపి ప్రచార స్టార్‌గా రంగంలోకి దిగిన ప్రధానిమోడీ ఏకంగా రెండురోజుల పాటు 23 నియోజకవర్గాల్లో సుడి గాలి ర్యాలీ నిర్వహించారు. ముందురోజు 26 కిలోమీటర్లమేర 13 నియోజకవర్గాల్లో ఎన్నికల ర్యాలీ నిర్వహించిన ప్రధానిమోడీ ఆదివారంసైతం పదికిలోమీటర్లమేర మరో పదినియోజకవర్గాల్లో చుట్టివచ్చారు. అనంతరం నాలుగు బహిరంగసభల్లోకూడా ప్రసంగించారు. ఈసారి పర్యట నల్లో అభివృద్ధి అజెండాను పక్కనపెట్టి పార్టీలపై విమర్శలు పెరిగాయి. సుమారు వారంరోజులపాటు కర్ణాటకపైనే ఫోకస్‌పెట్టిన ప్రధానిమోడీ తన ప్రచారాన్ని మరింత ఉధృతంగానిర్వహించారు. ప్రచారానికి 48 గంటలముందు గడువు ముగుస్తున్నదశలో కాంగ్రెస్, బిజెపిలు రెండూకూడా పోటాపోటీగాప్రచారంనిర్వహించాయి. సోమ వారం సాయంత్రం ఐదుగంటలతోనే ప్రచారగడువు ముగుస్తుండటంతో ప్రధాన పార్టీలనేతలు తెరవెనుక ≫2

# మణిపూర్ నుంచి తెలుగు విద్యార్థులు వెనక్కి

### ప్రత్యేక విమానాల్లో తరలింపునకు చర్యలు
### ఢిల్లీలో ఎపి విద్యార్థుల సహాయానికి కంట్రోల్ రూమ్
### విద్యార్థులను కాపాడుతామన్న మంత్రి బొత్స సత్యనారాయణ

**విజయవాడ,మే7,ప్రభాతవార్త ప్రతినిధి:** మణిపూర్‌లో భయానక పరిస్థితుల్లో ఉన్న ఏపీ విద్యార్థులను రాష్ట్రానికి రప్పించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సహాయక చర్యలు చేపట్టాయి. అక్కడ వున్న తెలుగు విద్యార్థులను రాష్ట్రానికి రప్పించేందుకు చర్యలు తీసుకున్నారు. మణిపూర్‌లో 150మంది తెలుగు విద్యార్థులున్నట్లు ప్రభుత్వం వద్ద సమాచారం ఉందని ఏపీ విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు భయపడాల్సిన పనిలేదని తెలిపారు. మణిపుర్‌లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. అక్కడి హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులతో ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో హింస చెలరేగింది. గిరిజనులు, గిరజనేతరులమధ్య హింసాత్మక ఘర్షణలతో ఆ రాష్ట్రం అట్టుడుకుతోంది. ప్రార్ధనా స్థలాలు, వాహనాలకు నిరసన కారులు నిప్పంటించి భారీగాఆస్తి, ప్రాణనష్టం కలిగించారు. మణిపూర్ ఎన్ఐటీ క్యాంపస్‌లో 150 వరకు ఏపీ, తెలంగాణాకు చెందిన తెలుగు విద్యార్థులు ఉన్నారు. వారిలో 70 మంది వరకు ఏపీకి చెందిన వారున్నట్లు అక్కడి విద్యార్థులు మీడియాకు సామాజిక మాధ్యమాల ద్వారా తెలిపారు. వారంతా అక్కడ దయనీయ పరిస్థితుల్లో ఉన్నారు. తమను ఆదుకోవాలని, కనీసం తాగేందుకు నీరు దొరకడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేసారు. వారి విజ్ఞప్తికి స్పందించిన ఏపీ సీఎం జగన్ ఇచ్చిన ఆదేశాలకు స్పందించి అధికార యంత్రాంగం తక్షణ సహాయక చర్యలు చేపట్టింది. ఇటు కేంద్రంతోను, మరో వైపు మణిపూర్ ప్రభుత్వం సంప్రదింపులు జరిపారు.. తెలుగు విద్యార్థులకు ప్రత్యేక విమానాల్లో ఢిల్లీ తరలించే ఏర్పాట్లు చేసారు. మణిపూర్ ఘర్షణలు జరుగుతున్న నేపథ్యంలో అక్కడ చదువుతున్న ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు సహాయం అందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీలోని ఏపీ భవన్‌లో కంట్రోల్‌రూం ఏర్పాటు చేసింది. మణిపూర్ ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తున్నామని, అక్కడున్న ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు ఏ


ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి బొత్స

సమాచారానికైనా కంట్రోల్ రూమ్‌లోని 011-2384016, 011-23387089 హెల్ప్‌లైన్ నెంబర్లకు ఫోన్ చేయచ్చునని ఏపీ భవన్ అధికారులు సూచించారు. విద్యార్థులు తల్లిదండ్రులు హెల్ప్‌లైన్ల నెంబర్లకు ఫోన్‌చేసి తమ పిల్లల సమాచారం అందజేయ వచ్చని పేర్కొన్నారు. మణిపూర్ అధికారులను సైతం సంప్రదించవచ్చని వెల్లడించారు. వారి ఫోన్ నెంబర్లు ఈ విధంగా ఉన్నాయి. మణిపూర్ అధికారులను సైతం సంప్రదించవచ్చని వెల్లడించారు, ఎంఎన్ మైఖేల్‌అకోమ్. ఐఆర్ఎస్ -839988292, రెహనుద్దీన్‌చౌదరి, జాయింట్‌సెక్రటరీ(హోంశాఖ) 9436034 077, పీటర్ సాలం, జాయింట్ సెక్రటరీ(హోంశాఖ)- 7005257 760, డాక్టర్ టీహెచ్ చరణ్‌జీత్‌సింగ్ .జాయింట్ సెక్రటరీ(హోంశాఖ) 87944 75406, డాక్టర్ మెయింగ్‌బమ్ వెటోసింగ్ డిప్యూటీ సెక్రటరీ(హోంశాఖ) 8730931414, ఎస్.రుద్రనయన్ సింగ్ డీఎస్పీ- 70855 17602 నెంబరుల్లో సంప్రదించవచ్చునన్నారు. ప్రభుత్వం ఇప్పటికే పౌరవిమానయాన శాఖను ఒప్పించి ప్రత్యేక విమానం సర్వీసు ద్వారా మణిపూర్‌లో ఉన్న ఏపీ విద్యార్థులను రప్పించేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

# టెన్త్ విద్యార్థిని ఆత్మహత్య

**పెండ్లిమర్రి, మే 7, ప్రభాతవార్త:** పెండ్లిమర్రి మండలం మాచనూరు గ్రామానికి చెందిన పొలతల అనూష అనే బాలిక శనివారం వచ్చిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో తను ఫెయిల్ అయినందుకు మనస్తాపంతో చెంది ఆదివారం ఉదయం తన ఇంట్లోని బాత్‌రూంలో ఉరి వేసుకొని చనిపోయింది. ఈ అమ్మాయి చౌటపల్లెలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చదువుతూ ఉంది. దుర్ఘటన జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడం రోజు వారి పనులకు వెళ్లి వచ్చి తల్లిదండ్రులు ఆంజనేయులు, తల్లి శాంతకుమారి కన్నీరు మున్నీరుగా విలపించారు. బాలిక ఆత్మహత్య గ్రామస్థులను కలచివేసింది. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారి ఉదయభాస్కర్ రాజు సంఘటనా స్థలానికి వెళ్లి వారిని విచారించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### అమెరికాలోని మాల్‌లో
# కాల్పులు
### పోలీస్ అధికారి సహా 8 మంది మృతి

**వాషింగ్టన్, మే 7:** అమెరికాలోని ఓ మాల్‌లో దుండగుడు జరిపిన కాల్పులకు ఓ పోలీస్ అధికారిసహా 8మంది చనిపోగా, ఏడుగురు గాయపడ్డారు. అందులో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని స్థానిక పోలీసులు తెలిపారు. ఎదురుకాల్పుల్లో దుండగుడు కూడా హతమయ్యాడని పోలీసులు తెలిపారు. టెక్సాస్ రాష్ట్రం డల్లాస్ నగరశివారు అలెన్‌లోని ప్రీమియర్ మాల్‌లో ఈఘటన జరిగింది. దుండగుడి ఆకస్మిక చర్య అక్కడ షాపింగ్ చేస్తున్నవారిని ఉక్కిరిబిక్కిరి చేసింది.
అమెరికా కాలమానం ప్రకారం శనివారం మధ్యాహ్నం 3..36 సమయంలో ఓ వ్యక్తి మాల్ బయట కారు ఆపి కాల్పులు జరుపుతూ లోనికి ప్రవేశించాడని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు బయటకు వచ్చాయి. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు దుండగుడిపై కాల్పులు జరపడంతో అతడు చనిపోయాడు. మృతుల్లో ఐదేళ్ల చిన్నారి నుంచి 61 యేళ్ల వయసువారున్నారని పోలీసులు తెలిపారు. గాయపడినవారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు.

### 'నీట్' పాట్లు!
# విద్యార్థులకు కనిపించిన చుక్కలు
### తనిఖీల పేరుతో నానా అవస్థలకు గురిచేసిన నిర్వాహకులు
### చెవికమ్మలు, ముక్కు పోగులను సైతం కత్తిరించిన వైనం



**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో నీట్ పరీక్షా కేంద్రాల వద్దలు ఆదివారం పలు పాట్లు పడ్డారు. అధికారులు పరీక్షా కేంద్రాల్లోకి ప్రవేశించడానికి పలు నిబంధనలను పెట్టడంతో వారు పలు ఇబ్బందులు పడ్డారు. దేశవ్యాప్తంగా499 కేంద్రాల్లో వైద్యవిద్యలో ప్రవేశానికి నీట్ పరీక్షలను ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 5.20గంటల వరకు నిర్వహించారు. ఏపీలో విశాఖ పట్టణం, విజయవాడ, తిరుపతి పరీక్షా కేంద్రాల్లోను తెలంగాణాలో హైదారాబాద్, వరంగల్, కరీంనగర్ లోని పరీక్షా కేంద్రాల్లో నీట్ పరీక్షలు జరిగాయి. పరీక్షా కేంద్రాల్లో ప్రవేశానికి వచ్చిన విద్యార్థులు ఆయా కేంద్రాల నిర్వాహకులు చుక్కలు చూపించారు. పరీక్షా కేంద్రాల వద్ద మెటల్ డిటెక్టర్లతో తనిఖీ చేసి విద్యార్థులను లోపిలికి పంపించారు.
ఎవరైనా విద్యార్థులు లోహాలతో తయారు చేసిన ఉంగరాలు, ముక్కుపుడకలు ధరించి వస్తే వాటిని తొలిగింప చేసారు. విద్యార్ధినీలకు పుట్టకతో వేసి, దాదాపు శరీరంతో అత్కుపోయే స్థితిలో ఉన్న చెవికమ్మలు, ముకు ్కపోగులు కత్తిరించిన తరువాత లోపలకు పంపించారు.
విద్యార్థుల దుస్తులు, లోదుస్తులు కుడా విప్పి తనిఖీ చేసిగాని పరీక్షా కేంద్రంలోకి అనుమతించలేదు. ఈ పరిస్థితుల పట్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. నీట్ పరీక్షలకు విద్యార్థులు ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా అనుమతించలేదు. పరీక్షలు అత్యంత ప్రశాంత వాతావరణంలో జరిగాయి.



### గ్రామ సచివాలయాల ద్వారా
# పౌర సేవల విస్తరణ
- ప్రజల అవసరాలకు అనుగుణంగా చర్యలు
- ప్రజల అర్జీలపై తక్షణ స్పందన ఉండాలి
- నిర్దేశిత వ్యవధిలో పరిష్కరించాలి: సిఎం జగన్

**విజయవాడ, మే7,,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ సచివాలయ వ్యవస్థద్వారా పౌర సేవలను మరింతగా విస్తరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణను అమలు చేస్తోంది. అన్ని సచివాలయాల్లో మీసేవలపై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. ప్రతి రోజు లబ్దిదారుల అవసరతలను గుర్తించి, సంబంధిత దరఖాస్తులను నిర్దిష్ట వ్యవధిలో పరిష్కరించాలన్నారు. గ్రామ/వార్డు సచివాలయాలు సమగ్రమైన దిశలో ప్రజలకు సేవలందించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ప్రభుత్వం ఆర్థిక అడ్డంకులను, ఇతర సమస్యలను అధిగమించడానికి పాలనా వ్యవస్థలో తీసుకుని వచ్చిన సంస్కరణలే కారణమన్నారు. రైతు భరోసాకేంద్రాలకు అనుసంధానంగా వాలంటీర్లును అందుబాటులోకి తీసుకుని వస్తామని తెలిపారు. గ్రామాల్లో, అర్బన్ ప్రాంత వార్డుల్లో సచివాలయ వ్యవస్థ అమలులోకి వచ్చిన తరువాత సమర్థవంతంగా సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకుని వెళ్తున్నామన్నారు. రేషన్ బియ్యం పంపిణీపై పర్యవేక్షణ, వివిధ రకాల పెన్షన్ల అందజేత, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు గ్రామ/వార్డు వాలంటరీ వ్యవస్థ వినియోగిస్తున్నామన్నారు.
మరింత మెరుగైన రీతిలో గ్రామీణ సచివాలయ వ్యవస్థను తీర్చిదిద్దాలన్నారు. రాష్ట్రంలో పాలనా వ్యవస్థలో మౌలిక మార్పులు, గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థల పనితీరు తదితరంశాలపై సీఎం జగన్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసారు. విలేజ్, వార్డు సెక్రటేరియట్‌లలో ప్రజల రాష్ట్రం సుస్థిర సమగ్రాభివృద్ధిని సాధించేందుకు ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన 17లక్ష్యాలను అందుకునే విధంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు కావాలన్నారు. ఈ లక్ష్యాలను చేరకునే క్రమంలో ఐక్యరాజ్యసమితి, అనుబంధ విభాగాలు సహా ప్రపంచస్థాయి సంస్థల భాగస్వామ్యం తీసుకోవాలన్నారు. ప్రజల ముంగిటకు పరిపాలన వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చే క్రమంలో గ్రామ సచివాలయ వ్యవస్థ నిర్వహిస్తున్న పాత్ర అపూర్వమన్నారు. ఇందుకు గ్రామ వాలంటీర్లు స్వచ్ఛంధంగా అందిస్తున్న సేవలకుగాను వారిని గౌరవించుకోవాల్సి వుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ కార్యక్రమం నిర్దేశిత లక్ష్యాలను సాధించే దిశలో ముందుకు సాగాలన్నారు. ఇందుకు అనుగుణంగా గ్రామ సచివాలయాల్లో డేటా క్రోడీకరణను ఒకరికి అప్పగించాలన్నారు. గ్రామ సచివాలయాల్లో ఉండే డిజిటల్ అసిస్టెంట్‌కు ఈ బాధ్యతలను అప్పగించాలన్నారు. మండల స్థాయిలో ఉన్న ఉద్యోగి దీన్ని పర్యవేక్షించాల్సి వుంటుందన్నారు. ఇది ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో కీలకమైన నిరంతర ప్రక్రియగా జరగాల్సి వుందన్నారు. రైతు భరోసా కేంద్రాల పట్ల డేటా క్రోడీకరణ అంశంపై పూర్తి దృష్టిని పెట్టాలన్నారు. రైతుభరోసా కేంద్రాల్లోచేస్తున్న ఈ- క్రాపింగ్ వంటి డేటానుకుడా పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఈ-క్రాపింగ్‌పని తీరును తెలుసుకోవచ్చునన్నారు. ఆయావ్యవస్థల పాలన, పనితీరు సమర్థవంతంగా ≫2

### విద్యుత్ బకాయిల
# ఫైల్స్ ఇవ్వండి
### కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖకు హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నడుస్తున్న వివాదంపై తెలంగాణ హైకోర్టు ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇరు రాష్ట్రాల మధ్య ఉన్న విద్యుత్ బకాయిలకు సంబంధించిన ఫైళ్లను సమర్పించాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖను ఆదేశించింది. ఏప్రాతిపదికన తెలంగాణ విద్యుత్ సంస్థలు బకాయిల సొమ్మును ఆంధ్రప్రదేశ్‌కు చెల్లించాలని ఉత్తర్వులు ఇచ్చారో వాటి వివరాలతో కూడిన ఫైళ్లను అందచేయాలని తెలిపింది. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ సంబంధిత బకాయిల ఫైళ్లను అందచేసిన తదుపరి వాటిని పరిశీలించాకే తెలంగాణ పిటీషన్‌పై విచారణ చేస్తామని ≫2

# వానముంపులో 'వెలిగొండ'


ఆదివారం వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్స్‌ను పరిశీలిస్తున్న మంత్రి ఆదిమూలపు

### సొరంగాల వద్ద నిలిచిన వర్షపు నీటిని మరికొన్ని మోటార్లు పెట్టి తోడివేయండి
### కరెంట్ మరమ్మతులు చేసి నిలిచిపోయిన సొరంగం పనులు పునరుద్ధరించండి
### వెలిగొండ ప్రాజెక్టు అధికారులను ఆదేశించిన మంత్రి ఆదిమూలపు సురేష్

**పెద్దదోర్నాల, మే 7, ప్రభాతవార్త :** శ్రీశైలం ప్రాజెక్టు డ్యాం ఎగువ భాగంలో ఉన్న కొల్లం వాగు వద్ద ఎగువ అటవీ ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వెలిగొండ ప్రాజెక్టు సొరంగాల ద్వారా వచ్చి చేరిన వర్షపు నీటిని యంత్రాలతో తోడువేసి కరెంటు మరమ్మత్తులు చేసి నిలిచిపోయిన వెలిగొండ ప్రాజెక్టు సొరంగాలు పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అధికారులను ఆదేశించారు. పెద్దదోర్నాల మండలం కొత్తూరు వద్ద వెలిగొండ ప్రాజెక్టు మొదటి, రెండు టన్నెల్‌ను శనివారం సందర్శించి వరద నీటిని పరిశీలించారు. వర్షపు నీరు ఇలా రావడం ఆనందం కలిగించినప్పటికి ఒక వైపున ఈ కారణాలతో నిలిచిపోయిన పనులతో ఆందోళన కలిగిస్తుందని, కేవలం వర్షపు నీరు మాత్రమే ఎక్కడో కొల్లం వాగు నుంచి సొరంగాల ద్వారా రావడం ఆనందం కలిగిస్తుంది అన్నారు. అదే శ్రీశైలం డ్యాం కు చేరుకున్న వరద నీటితో హెడ్ రెగ్యులేటర్ ద్వారా వరద నీరు వస్తే ఎంతో సంతోషం కలిగిస్తుందని ఆయన తన్మయం వ్యక్తపరిచారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కొల్లం వాగు వద్ద నుంచి ≫2

### విలువల రాజకీయాలకు
# స్ఫూర్తి రోశయ్య
### తెనాలి విగ్రహావిష్కరణలో మంత్రి నాగార్జున


ఆదివారం తెనాలిలో రోశయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి మేరుగ తదితరులు

**తెనాలి, మే 7, ప్రభాతవార్త :** రాష్ట్ర రాజకీయాల్లో విలువలతో కూడిన రాజకీయాలకు స్ఫూర్తి కొణిజేటి రోశయ్య రాజకీయ జీవితమేనని రాష్ట్ర సాంఘీక, సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ మెరుగ నాగార్జున కొణిజేటి రోశయ్య కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా పేర్కొన్నారు. వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థాన సత్రం కమిటీ ఛైర్మన్ నూకల వెంకట వేణుగోపాలరావు పర్యవేక్షణలో కమిటీ సభ్యుల సహకారంతో ఆలయానికి ఆగ్నేయం వైపున జిలేబి కొట్ల బజారు, బోసురోడ్డు కూడలిలో ఏర్పాటు చేసిన మండపంలో అపరచాణుక్యుడు కొణిజేటి రోశయ్య నిలువెత్తు కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ప్రజాప్రతినిదులు, ఆర్యవైశ్య ప్రముఖులు సమక్షంలో ఆది ≫2



ఆదివారం న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆందోళన జరుపుతున్న రెజ్లర్లకు మద్దతునిచ్చిన రెజ్లర్ వినేష్ ఫోగట్

# రాజకీయాలకు స్ఫూర్తి రోశయ్య

≫వారం ఉదయం శాస్త్రోక్తంగా నిర్వహించారు. పంచామృతాలతో రోశయ్య కాంస్య విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసిన క్రమంలో రోశయ్య పెద్ద కుమారుడు విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్థానిక శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్, సాంఘీక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ మెరుగ నాగార్జునలు రోశయ్య కాంస్య విగ్రహానికి గజమాలను వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో కొణిజేటి రోశయ్య రాజకీయ ప్రస్థానం ఆదర్శ వంతంగా కొనసాగిందన్నారు. తన నియోజకవర్గంలో ప్రాధాన్యతను సంతరించుకున్న రోశయ్య కాంస్య విగ్రహం ఏర్పాటులో తోడ్పాటు నందించిన నూకల వెంకట వేణుగోపాలరావు, నంబూరు కృష్ణమూర్తిల జన్మస్థలం కూడా తన నియోజకవర్గమే కావడం తనకు ఆనందంగా ఉందన్నారు.

తెనాలిలో అపరచాణుక్యుడు రాజకీయ మేధావి కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఎంతైనా అవసరమని ఈ ప్రాంతం నుంచి రాజకీయాల్లో రాణించాలనుకునే వారికి పార్టీలు ఏవైనా రోశయ్య రాజకీయ ప్రస్థానం స్ఫూర్తి దాయకంగా నిలుస్తుందన్నారు. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ ఆదర్శ ప్రజానాయకుడు కొణిజేటి రోశయ్య ఆశయాలను ఆర్యవైశ్య సంఘీయులు ముందుకు తీసుకువెళుతున్న తీరు ముదావహమన్నారు. ఆదర్శ ప్రాయమైన రాజకీయ జీవితం గడిపి తనకు లభించిన పదవులకు వన్నె తెచ్చిన కొణిజేటి రోశయ్య మాలాంటి వారికి ఆదర్శప్రాయులన్నారు. జిలేబి కొట్ల బజారు ఇక నుండి కొణిజేటి రోశయ్య మార్గంగా పిలవబడుతుందని ఈ మార్గానికి ముఖద్వారం ఏర్పాటు చేయడంలో కూడా తన వంతుగా పూర్తి సహకారాన్ని అందిస్తామన్నారు. సత్రం కమిటీ ఛైర్మన్ నూకల వెంకట వేణు గోపాలరావు మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్ట చేయాలన్న తలంపు రావడంతో నంబూరు వెంకట కృష్ణమూర్తి వితరణతో విగ్రహాన్ని ఇవ్వడం జరిగిందని, మందిర నిర్మాణం తన వంతుగా చేపట్టడం జరిగిందని అన్నారు.

విగ్రహ ఏర్పాటు విషయంలో జిలేబి కొట్ల బజారుకు కొణిజేటి రోశయ్య మార్గంగా కౌన్సిల్‌లో తీర్మానించే విషయంలో తోడ్పాటును అందించిన ఎమ్మెల్యే శివకుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు. పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు రోశయ్య కాంస్య విగ్రహం చెంత పువ్వులుంచి నివాళులర్పించారు. అదే విధంగా టిడిపి నాయకులు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, కాంగ్రెస్ పార్టీ తెనాలి నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ చందు సాంబశివుడు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పొన్నూరు నాగసూర్య శశిధర్, గాంధీ ఆశ్రమ వ్యవస్థాపకులు వజ్రాల రామలింగాచారి, సంగిరెడ్డి, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భాస్కరుని శ్రీనివాసరావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు దేసు శ్రీనివాస రావు, ఉప్పల వరదరాజులు, మద్దాలి శేషాచలం, వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పార్టీలకు అతీతంగా పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు.

# హోరా హోరీ

≫రాజకీయాలు షురూచేస్తున్నారు. ఓటు బ్యాంకును పటిష్టంచేసుకునేందుకు తాపత్రయపడుతున్నారు. నియోజకవర్గాలవారీగా అభ్యర్థులతోపాటు బాధ్యులకు ఎన్నికల విధులు అప్పగించారు. ఏఐసిసి మాజీ అధ్యక్షుడు వాయనాడు మాజీ ఎంపి రాహుల్‌గాంధీ సైతం నియోజకవర్గాలను చుట్టివస్తున్నారు. అన్నింటికంటే సుదీర్ఘకాలం పాటు ఎన్నికల ప్రచారానికి ఆరోగ్యకారణాలరీత్యా దూరంగా ఉన్న ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఈసారి కర్ణాటక ఎన్నికల ప్రచారంలో రాహుల్‌తో పాటు పాల్గొన్నారు. ఆమెతోపాటు ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, కెపిసిసి చీఫ్ డికెశివకుమార్, ఏఐసిసి వ్యవహారాల ఇన్‌ఛార్జి కెసివేణుగోపాల్, మాజీ సిఎం సిద్ధరామయ్యఇతర అగ్రనేతలందరూ ప్రచారంలో తోడునిలిచారు. ఓటర్లను ఆకర్షించేందుకు రాహుల్ డెలివరీ బాయ్ వంటివేషాలు కూడా కట్టి ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నంచేసారు. ఇక ఇతర పార్టీలపరంగా ప్రచారం జరిగినా ప్రధానపోటీ ఈరెండు పార్టీలమధ్యనే జరిగింది. ఇక మూడోపార్టీగా ఉన్న జెడిఎస్ ఈసారి ప్రచారంలో వెనుకబడిందనే చెప్పాలి. పార్టీ అధ్యక్షుడు మాజీ సిఎం కుమారస్వామి, మాజీ ప్రధాని దేవెగౌడ తదితరులతోపాటు ఇతర కీలక నేతలుప్రచారంచేస్తున్నారు. పలువురు కన్నడ నటులు కూడా ఈ రెండుపార్టీలతరపున అభ్యర్థులకోసం ప్రచారంనిర్వహించారు. ఏపార్టీ అధికారంలోకి వచ్చినా తమ పార్టీ మద్దతు తప్పదని సంకీర్ణ ప్రభుత్వం ఖాయం అన్న ధీమా జెడిఎస్‌లో వ్యక్తంఅవుతోంది. ఎన్నికల సర్వేలు ఒపక్క కాంగ్రెస్‌పార్టీకే ఓటర్లు అనుకూలంగా ఉన్నారని బాహాటంగానే చెప్పాయి. దీనితో బిజెపి ఫోకస్ మరింతపెరిగింది. కర్ణాటకలో ప్రభుత్వంపై వ్యతిరేకత భారీ ఎత్తున ఉన్నట్లు గుర్తించింది. దీనికితోడు ఓటర్లలో నెలకొన్న నిరుద్యోగం, పేదరికం కూడా పార్టీని ఓటమి పాలుచేయగలవన్న భావన వ్యక్తం కావడంతో వేలకోట్లు ప్రాజెక్టులరూపంలో కుమ్మరించి ఉపాధికల్పనకు పెద్దపీటవేసింది. మొత్తం 224 అసెంబ్లీస్థానాలకు ఒకేరోజు ఎన్నికలు నిర్వహిస్తుండటం, 12వ తేదీనే ఓట్ల లెక్కింపు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిర్ణయించడంతో ఇపుడు ప్రధానపార్టీలన్నీ తమ ఓటుబ్యాంకును పరిరక్షించుకునే కార్యక్రమంలోపడ్డాయి. ప్రస్తుత అసెంబ్లీలో భారతీయ జనతాపార్టీకి 119 మంది ఎమ్మెల్యేలుండగా కాంగ్రెస్‌పార్టీకి 75, జెడిఎస్‌కు 28 స్థానాలున్నాయి. ఇపుడు పార్టీప్రతిష్టాత్మకంగాతీసుకుంటున్నందున ప్రధాన పార్టీలకు ఈ ఎన్నికలు అత్యంత కీలకంగా మారాయి. మెజార్టీమార్కు 113 స్థానాలు దాటి కనీసం 120 స్థానాలైనా దక్కించుకోవాలనే కృషిలో ఇపుడు పార్టీలు తహతహలాడుతున్నాయి. గతంలోజరిగిన తిరుగుబాటుతరహా ఎదురయినా కూడా ప్రభుత్వానికి ఢోకాలేని విధంగా సీట్లు సాధించే లక్ష్యంతో ప్రధానపార్టీలు కృషిచేస్తున్నాయి. కర్ణాటక గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాలన్నీ కూడా ఇపుడు పార్టీల జెండాలతో రెపరెపలాడుతున్నాయి. మోడీ పర్యటన సందర్భంగా బెంగళూరు నగరాన్ని కాషాయ మయం చేసేసారు.

# నేడు హైదరాబాద్‌కు ప్రియాంకగాంధీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే7:** ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ టూర్ షెడ్యూల్‌లో మార్పులు చోటు చేసుకున్నాయి. సోమవారం సాయంత్రం 3.30 గంటలకు ప్రత్యేక విమానంలో బేగంపేటకువస్తారు. బేగంపేట నుంచి రోడ్డు మార్గాన ఎల్బీనగర్ చౌరస్తాకు చేరుకుంటారు. అక్కడ శ్రీకాంతాచారి విగ్రహానికి నివాళి అర్పిస్తారు. ఎల్బీనగర్ నుంచి సరూర్‌నగర్ స్టేడియానికి చేరుకుంటారు. సరూర్‌నగర్ స్టేడియంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువ సంఘర్షణ సభలో ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా ఇటీవలి కాలంలో వివిధ ప్రమాదాల్లో చనిపోయిన కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలకు బీమా సాయం అందించనున్నారు. ప్రియాంక ప్రసంగం 20 నుంచి 25 నిమిషాల పాటు ఉంటుంది. సభ ముగిసిన తర్వాత... బేగంపేట నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి పయనమవుతారు. ప్రియాంకగాంధీకి తెలంగాణలో ఇది తొలి రాజకీయ సభ కావడంతో విజయవంతం చేసేందుకు పార్టీ నేతలు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

కర్ణాటక ఎన్నికల ప్రచారంలో ఉన్న ప్రియాంక ఆ రోజు తనకున్న టైట్ షెడ్యూల్‌తో అతి తక్కువ సమయం మాత్రమే తెలంగాణకు కేటాయించగలిగారు. ఒక విధంగా ఆమె సుడిగాలి పర్యటన చేస్తున్నారు. మొత్తంగా సరూర్‌నగర్ స్టేడియంలో జరిగే యువ సంఘర్షణ సభలో ప్రియాంకగాంధీ 45 నుంచి 50 నిమిషాల పాటు గడపనున్నట్లు వెల్లడించారు. ప్రియాంక సమక్షంలో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క, పిసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ప్రసంగించనున్నారు. బట్టి పాదయాత్ర ముగింపులో ఉంది. ఆదివారం రాత్రి నగరంలోని ఎల్‌బినగర్‌కు చేరుకుంది. సోమవారం ఉదయం ఎల్‌బి నగర్ నుంచి సరూర్‌నగర్ వరకు పాదయాత్ర చేస్తారు.



కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆదివారం కర్ణాటకలోని కమలాపూర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న చిత్రం

# ఫైల్స్ ఇవ్వండి

≫ స్పష్టం చేసింది. అనంతరం విచారణను జూన్ 9వ తేదీ నాటికి వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ తుకారంజీలతో కూడిన డివిజన్ బెంచ్ ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. కాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం 2014 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తదుపరి విద్యుత్ వినియోగానికి సంబంధించి బకాయిల రగడ ఇరు రాష్ట్రాల మధ్య ఏర్పడింది. విద్యుత్ వినియోగించినందుకుగాను తమకు తెలంగాణ ప్రభుత్వం దాదాపు 7 వేల కోట్ల రూపాయల మేర బకాయిలను చెల్లించాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. విద్యుత్ ఉత్పత్తి సరఫరా నిమిత్తం చెల్లించాల్సిన బకాయిలు తాలూకా అసలు 3,441.78 కోట్ల రూపాయలు, దీన్ని చెల్లించకుండా జాప్యం చేసినందుకుగాను సర్ చార్జి తదితర వాటికింద మరో 3,315.14 కోట్ల రూపాయలు కలిపి మొత్తం 6,756.92 కోట్ల రూపాయలను చెల్లించాలని తెలంగాణ విద్యుత్ సంస్థలకు 2022 అగస్టు నెలలో కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అయితే ఈ ఉత్తర్వులపై తెలంగాణ విద్యుత్ సంస్థంస్థలు, రాష్ట్ర ప్రభుత్వం కూడా హైకోర్టును ఆశ్రయించాయి. ఈ పిటీషన్ ఇటీవల విచారణకు వచ్చింది. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ కేంద్రానికి బకాయిల వివరాలను సమర్పించాలని ఆదేశించింది.

# పది నియోజకవర్గాల్లో మోడీ ఎన్నికల మెగార్యాలీ!

**బెంగళూరు, మే 7:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ తేదీ సమీపిస్తున్న కొద్దీ ప్రధానిమోడీ తన ఫోకస్ మొత్తం రాష్ట్రంపైనే పెట్టారు. ముందురోజు 26 కిలోమీటర్లమేర ర్యాలీ నిర్వహించి 13 నియోజకవర్గాలను కవర్‌చేసిన ప్రధానిమోడీ ఆదివారం కూడా పదినియోజకవర్గాలపరిధిలో ఎన్నికల ర్యాలీనిర్వహించారు. నీట్ పరీక్ష జరుగుతుండటంతో విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా ర్యాలీని కుదించారు. పదికిలోమీటర్లమేర ర్యాలీని ఆదివారం నిర్వహించారు. పోలింగ్‌కు మూడు రోజులు మాత్రమే మిగిలి ఉన్న తరుణంలో బిజెపి రాష్ట్రంలో తన పట్టును ఎలాగైనా కొనసాగించేందుకు తాపత్రయ పడుతోంది. మరోపక్క కాంగ్రెస్‌పార్టీకి ఎన్నికల్లో ఆదరణ పెరుగుతోందని ప్రభుత్వ వ్యతిరేకత ప్రజలను కాంగ్రెస్‌వైపు మళ్లిస్తోందన్న ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు మోడీ తనవంతుగా విస్తృత ప్రచారంనిర్వహిస్తున్నారు. ఆదివారం ఉదయం పది గంటలకు కెంపెగౌడ విగ్రహం వ్దనుంచి బయలుదేరింది. హెచ్‌ఎఎల్ రెండో స్టేజ్, ఓల్డ్‌మద్రాసురోడ్డుమీదుగా ట్రినిటీ సర్కిల్‌కు చేరి 11.30 గంటలకు ముగిసింది. బెంగళూరు వ్యవస్థాపకుడు కెంపెగౌడ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం సెంట్రల్ బెంగళూరులో ర్యాలీనిర్వహించి ఐదునియోజక వర్గాలను చుట్టుముట్టారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై మోడీ ర్యాలీతీసారు. కేంద్ర సహాయ మంత్రి రాజ్‌చంద్రశేఖర్, బెంగళూరు సెంట్రల్ ఎంపి పిసి మోహన్‌లు మోడీ వెంట పర్యటనలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం బిజెపి ఏర్పాటుచేసిన నాలుగు బహిరంగసభల్లో ప్రసంగిస్తారని బిజెపి నేతలు వెల్లడించారు. కర్ణాటక ఎన్నికలకు మే పదవ తేదీ వెళుతుంది. లెక్కింపు మే 13వ తేదీ నిర్వహిస్తారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:07/05/23

DAY - SINGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 639752
2nd Prize Rs.7000/- 84137
3rd Prize Rs.3500/-
12719 17221 17453 19597 24218
25152 28184 61293 73963 77854
4th Prize Rs.200/-
0272 1416 2391 5410 6177 6562 6695
7234 9809 9984
5th Prize Rs.100/-
0454 4745 6432 6653 7318 7512 7805
7948 8252 9629
6th Prize Rs.50/-
0358 0948 2467 4719 5934 7535 8894
0418 0964 2834 4814 6079 7677 9205
0459 1070 2973 4893 6259 7755 9343
0558 1313 3004 4934 6531 7764 9361
0601 1339 3088 4962 6666 7938 9411
0609 1516 3109 5047 6741 7986 9535
0610 1538 3111 5269 6939 8083 9627
0640 1793 3714 5272 7026 8240 9745
0714 1836 4016 5338 7136 8303 9815
0717 2179 4124 5398 7153 8584 9830
0767 2194 4145 5661 7198 8670
0787 2214 4370 5819 7228 8680
0800 2233 4453 5833 7383 8719
0864 2238 4560 5842 7408 8742
0895 2313 4659 5851 7502 8745

DAY - KUIL SERIES Dr No:185
1st Prize Rs.100000/- 485623
2nd Prize Rs.7000/- 69042
3rd Prize Rs.3500/-
11361 11441 13744 29538 37191
46308 56968 81813 86250 91977
4th Prize Rs.200/-
0130 1258 3516 4679 5475 6099 6184
6838 6918 9271
5th Prize Rs.100/-
2202 2276 4911 5545 7410 7678 8144
8511 8792 9273
6th Prize Rs.50/-
0117 1808 2993 4991 6059 7526 9249
0271 1867 3044 5153 6100 7566 9345
0322 1899 3099 5252 6332 7656 9362
0360 1984 3267 5273 6431 7707 9407
0393 2004 3323 5334 6512 8023 9625
0429 2014 3388 5445 6522 8026 9661
0606 2364 3486 5464 6667 8053 9669
0646 2521 3616 5566 6724 8269 9776
0755 2535 3719 5631 6881 8423 9894
0899 2751 3844 5722 7019 8434 9954
0926 2758 4339 5727 7174 8506
1296 2774 4381 5746 7202 8821
1458 2901 4412 5757 7311 8911
1587 2960 4443 5800 7363 8998
1644 2964 4591 5842 7462 9157

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:07/05/23

DAY - ROSA SERIES Dr No:185
1st Prize Rs.100000/- 779387
2nd Prize Rs.7000/- 54907
3rd Prize Rs.3500/-
07682 14903 15467 47743 51573
56100 59288 61760 81304 99168
4th Prize Rs.200/-
0466 1742 1834 3022 3181 4586 6149
8136 8437 9268
5th Prize Rs.100/-
0875 3329 4544 5027 5261 7677 7855
8134 8442 9884
6th Prize Rs.50/-
0025 1565 2556 3707 5432 7569 9002
0312 1659 2646 3739 5472 7607 9016
0348 1672 2665 3935 5750 7643 9057
0380 1750 2881 4092 5989 7756 9172
0431 1842 2926 4130 6115 7792 9237
0440 1976 2960 4173 6165 7831 9762
0513 2033 3078 4237 6279 7852 9791
0617 2060 3303 4423 6305 7873 9833
0667 2111 3451 4647 6412 8178 9849
0751 2223 3465 4717 6551 8253 9944
1131 2293 3466 4807 7056 8278
1261 2350 3516 4859 7397 8430
1373 2473 3518 4870 7430 8607
1394 2501 3573 5110 7479 8870
1468 2539 3621 5115 7489 8899

DAY - DEAR SERIES Dr No:185
1st Prize Rs.100000/- 536244
2nd Prize Rs.7000/- 47736
3rd Prize Rs.3500/-
03474 12476 21150 25707 40370
53083 65249 82466 85404 90826
4th Prize Rs.200/-
0177 2023 2487 2852 3087 4033 4335
6568 7166 9617
5th Prize Rs.100/-
0348 1439 4441 7137 7320 7367 8025
8392 9423 9934
6th Prize Rs.50/-
0027 1608 3213 4579 5885 7384 9127
0077 1793 3283 4589 5926 7470 9203
0316 1865 3358 4803 6002 7625 9272
0435 2010 3391 4834 6012 7775 9393
0479 2124 3415 4886 6061 7931 9454
0615 2233 3496 5138 6110 8121 9455
0747 2465 3539 5271 6161 8181 9753
0895 2468 3636 5543 6219 8188 9767
0901 2489 3679 5559 6326 8290 9890
0920 2563 3729 5566 6339 8399 9894
0997 2805 3849 5610 6574 8401
1159 2935 3933 5683 7051 8402
1196 2982 4113 5719 7103 8528
1368 3061 4255 5746 7115 8794
1592 3094 4533 5860 7374 8934

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:07/05/23

DAY - THANGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 116980
2nd Prize Rs.7000/- 42199
3rd Prize Rs.3500/-
16621 34787 43855 44609 46852
56161 57235 72267 87084 93824
4th Prize Rs.200/-
1788 2213 4228 5477 5820 6225 6365
6777 8261 9778
5th Prize Rs.100/-
0858 1510 2144 2605 4972 5212 6197
8238 9365 9543
6th Prize Rs.50/-
0117 1450 3297 4813 6444 7878 9506
0173 1504 3409 4836 6474 8078 9517
0368 1586 3471 4856 6531 8345 9526
0444 1881 3512 4904 6538 8406 9588
0484 2271 3516 5024 6550 8413 9652
0503 2408 3658 5091 6834 8427 9756
0518 2456 3702 5102 6853 8456 9771
0549 2643 3806 5313 6929 8511 9850
0653 2651 3821 5690 7037 8513 9868
0718 2855 3993 5863 7069 9024 9978
0801 2918 4008 5969 7172 9044
0855 3146 4014 6011 7267 9183
0962 3179 4233 6064 7529 9225
1162 3263 4427 6263 7593 9373
1394 3273 4641 6276 7723 9374

DAY - VAIRAM SERIES Dr No:44
1st Prize Rs.50000/- 964645
2nd Prize Rs.7000/- 93478
3rd Prize Rs.3500/-
01417 17006 32808 46273 51662
53539 55382 56924 81216 99227
4th Prize Rs.200/-
0442 0836 3203 4004 5325 5518 5546
6145 7892 8489
5th Prize Rs.100/-
0997 1397 1586 1623 4433 6245 7232
8854 9325 9621
6th Prize Rs.50/-
0157 1457 3334 4275 5403 6753 8475
0288 1561 3336 4355 5429 7037 8576
0390 1570 3350 4481 5432 7416 8628
0409 1765 3468 4516 5503 7494 8817
0525 1916 3532 4520 5539 7496 8836
0696 2024 3580 4585 5611 7571 9181
0710 2113 3779 4700 5754 7651 9441
0763 2230 3914 4799 5794 7741 9705
0952 2459 4026 4800 5867 7765 9794
1047 2887 4056 4912 5900 7789 9901
1110 2965 4135 4959 6087 7862
1128 3075 4190 4985 6202 7887
1248 3102 4229 5039 6313 8061
1292 3240 4235 5055 6665 8142
1400 3304 4274 5348 6716 8368

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:07/05/23

DAY - NALLANERAM SERIES Dr No:185
1st Prize Rs.50000/- 267217
2nd Prize Rs.7000/- 82049
3rd Prize Rs.3500/-
02599 04159 13567 16964 23340
27176 44040 62097 66283 79835
4th Prize Rs.200/-
2796 3345 4332 4564 6643 7316 7519
8313 9493 9569
5th Prize Rs.100/-
2012 2397 2832 2855 4206 5023 5100
5341 6146 6759
6th Prize Rs.50/-
0001 1324 3126 4546 5861 7983 9087
0011 1477 3314 4604 6168 8048 9137
0040 1673 3357 4630 6173 8107 9221
0214 1680 3370 4723 6229 8119 9263
0328 1803 3429 4838 6241 8310 9433
0387 2106 3488 4929 6469 8340 9489
0481 2197 3553 5046 6525 8407 9522
0654 2266 3638 5049 6578 8474 9540
0719 2342 3724 5211 6819 8630 9712
0748 2493 3842 5230 7134 8632 9818
0856 2859 3880 5258 7570 8884
1070 2981 3894 5591 7585 8986
1117 3008 4072 5631 7714 9012
1311 3032 4315 5659 7810 9013
1319 3118 4369 5684 7936 9031

DAY - MANI SERIES Dr No:44
1st Prize Rs.50000/- 885329
2nd Prize Rs.7000/- 75617
3rd Prize Rs.3500/-
10442 11693 19007 19996 41103
55766 66566 73395 78903 99066
4th Prize Rs.200/-
0611 2532 3936 4125 5756 6432 7121
8086 8373 8626
5th Prize Rs.100/-
0077 1248 3376 5688 6094 6680 7757
7894 7917 9505
6th Prize Rs.50/-
0302 1807 3317 4726 6675 7750 9340
0308 1879 3485 4728 6690 7780 9379
0393 1918 3633 4930 6696 7788 9450
0443 1927 3685 4939 6862 7876 9490
0596 2070 3823 5131 6937 7989 9555
0768 2114 3837 5630 6997 7993 9564
0862 2115 3983 5657 7073 8056 9593
0940 2137 4000 5711 7157 8107 9683
1368 2202 4105 5742 7243 8729 9838
1407 2344 4219 5760 7343 8973 9972
1521 2726 4287 5899 7425 9082
1562 2778 4304 6048 7508 9095
1620 2874 4450 6294 7639 9143
1627 3047 4527 6480 7645 9164
1675 3213 4621 6562 7663 9322

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:07/05/23

DAY - KUMARAN SERIES Dr No:185
1st Prize Rs.50000/- 669618
2nd Prize Rs.7000/- 45330
3rd Prize Rs.3500/-
10970 18233 21983 45597 48383
78749 79383 80858 82305 95658
4th Prize Rs.200/-
1070 1315 1874 2435 4574 4665 5349
6136 6405 9129
5th Prize Rs.100/-
1619 2059 3215 4722 6288 6541 6614
7067 8598 9186
6th Prize Rs.50/-
0110 1852 2892 4136 5348 6892 9117
0121 1946 2950 4208 5360 7286 9190
0204 2036 2971 4255 5361 7442 9219
0395 2180 2994 4356 5395 7488 9330
0523 2329 3023 4504 5484 7494 9478
0580 2330 3073 4568 5495 7761 9588
0984 2382 3110 4606 5578 7777 9629
1149 2457 3174 4687 5888 7786 9782
1216 2496 3359 4755 6209 7917 9853
1309 2567 3506 4866 6233 8010 9940
1343 2676 3599 4948 6254 8290
1532 2679 3600 5024 6633 8439
1704 2772 3642 5058 6764 8581
1747 2785 3650 5093 6822 8917
1805 2825 3918 5269 6837 8969

DAY - VISHNU SERIES Dr No:185
1st Prize Rs.50000/- 135712
2nd Prize Rs.7000/- 73921
3rd Prize Rs.3500/-
02330 09161 15090 17027 69501
74255 75370 77582 81775 93346
4th Prize Rs.200/-
2171 2970 3601 4405 4559 6314 6712
7665 8523 9874
5th Prize Rs.100/-
1185 1406 1848 1979 2488 5233 6684
6812 7341 9516
6th Prize Rs.50/-
0082 1844 3402 4916 6564 7794 9410
0085 1993 3584 5340 6915 7873 9439
0441 2141 3701 5362 6964 7893 9580
0508 2228 3777 5391 7064 8088 9640
0604 2243 3820 5394 7124 8385 9680
0722 2261 3949 5514 7309 8386 9735
1004 2364 3986 5592 7325 8582 9817
1033 2557 4186 5757 7380 8588 9843
1122 2558 4234 5872 7411 8625 9856
1396 2572 4409 5945 7522 8724 9950
1451 2598 4439 6097 7558 8768
1477 2711 4487 6267 7696 9213
1722 2940 4634 6320 7699 9249
1765 3251 4641 6452 7723 9287
1838 3349 4794 6499 7781 9310

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:07/05/23

SWARNALAXMI SERIES Dr No:185
1st Prize Rs.50000/- 351703
2nd Prize Rs.7000/- 62619
3rd Prize Rs.3500/-
16721 27846 38228 38738 49589
51144 62228 73428 84960 95412
4th Prize Rs.200/-
1195 2155 2765 3211 3299 6182 6439
6680 7305 9990
5th Prize Rs.100/-
0489 2425 2885 5291 6551 6586 6879
8678 8685 8862
6th Prize Rs.50/-
0099 1732 2815 5023 6534 7732 9276
0201 1807 3025 5137 6644 8070 9301
0272 1902 3140 5150 6654 8141 9476
0511 1949 3234 5265 6774 8172 9492
0564 1970 3388 5319 6815 8180 9499
0580 2082 3519 5353 6846 8287 9530
0704 2294 3749 5749 7047 8531 9610
0971 2344 3787 5764 7205 8533 9762
1113 2371 3958 5829 7230 8633 9840
1322 2428 3969 5923 7313 8646 9886
1346 2457 4050 6111 7357 8817
1416 2467 4081 6188 7376 9058
1475 2634 4105 6245 7472 9070
1498 2780 4366 6302 7639 9137
1556 2785 4691 6361 7678 9151

DAY - LION SERIES Dr No:44
1st Prize Rs.50000/- 859328
2nd Prize Rs.7000/- 61121
3rd Prize Rs.3500/-
15858 26407 26851 37692 48949
59648 61650 72795 83570 94407
4th Prize Rs.200/-
1116 1656 2328 3635 4009 4312 5040
7504 8537 9835
5th Prize Rs.100/-
0875 1008 2361 3463 7283 7503 7648
9352 9759 9940
6th Prize Rs.50/-
0002 1193 2610 4597 5982 7924 8959
0143 1218 2664 4710 6025 7986 8976
0163 1397 2918 4862 6235 8007 9565
0212 1513 3055 4920 6421 8013 9573
0354 1657 3180 4998 6736 8117 9599
0596 1734 3449 5185 6793 8161 9612
0610 1836 3476 5352 6945 8300 9823
0822 1995 3829 5361 6969 8463 9970
0842 2119 3859 5374 6973 8492 9972
0877 2223 3899 5509 7658 8505 9986
0911 2245 3943 5743 7708 8513
0916 2258 3952 5795 7731 8514
1143 2377 4023 5833 7886 8645
1164 2412 4417 5899 7907 8798
1166 2464 4451 5922 7911 8932

# వానముంపులో 'వెలిగొండ'

≫హెడ్‌రెగ్యులేటర్ ద్వారా వరద నీటి ప్రవాహం 18 కిలోమీటర మేర ప్రయాణించి టన్నల్ 1, టన్నల్ 2 ఎగ్జిట్ పాయింట్ల వద్దకు చేరుకుని 15 అడుగుల ఎత్తు ఐదుమీటర్ల మేర ఒక లక్ష 73 వేల క్యూబిక్ మీటర్ల వర్షపు నీరు నిలిచిపోయిందని దీంతో సొరంగాల లోపల వేసిన విద్యుత్ సరఫరా సైతంఅంతరాయం కలగడంతో సొరంగం పనులు నిలిచిపోయాయని అధికారులు యుద్ధప్రాతిపదికన మరమ్మత్తు పనులు పూర్తి చేసి వెలిగొండ ప్రాజెక్టు సొరంగం పనులు పునరుద్ధరించాలని మంత్రి సురేష్ అధికారులను ఆదేశించారు. 15 అడుగుల ఎత్తు ఐదు మీటర్ల వరకు వ్యాపించి నిలిచిన వరద నీటిని 485 హార్స్ పవర్ గల 9 మోటార్ల ద్వారా వెలుపలికి పంపుతున్నట్లు అధికారులు గుత్తేదారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ నీటిని తోడేందుకు మరో వారం రోజులు పడుతున్నప్పటికి అధికారులు యుద్ధప్రాతిపదికన ఈ 9 మోటార్లతో పాటు మరో 9 మోటార్లు ఏర్పాటు చేసి రేపు లేదా ఒకటి, రెండు రోజుల్లో నిల్వ నీటిని పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. వచ్చిన వరద నీటితో సొరంగాల్లో నీరు ఉండటం వలన రైలు పట్టాలు, యంత్రాలు నీటిలో మునిగిపోయాయని, దీంతో తాత్కాలికంగా పనులు నిలిచిపోయాయని మంత్రిసురేష్ తెలిపారు. ఏది ఏమైనప్పటికి మరమ్మత్తు పనులు రేపటిలోగా చేసి సొరంగాల పనులు యథావిధిగా జరుగులాగున గుత్తేదారులు అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఇక్కడి పరిస్థితులను జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పర్యవేక్షిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకే అనుకున్న సమయానికి వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి నీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. మంత్రి సురేష్‌తో పాటు ప్రాజెక్టు ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు షేక్ అబుతాలిం, మెఘా ఇంజనీరింగ్ ప్రతినిధి కృష్ణారెడ్డి, పెద్దదోర్నాల వైఎస్సార్సీ మండల కన్వీనర్ ఘంటావెంకటరమణారెడ్డి, వైఎస్సార్సీ నాయకులు మాజీ జడ్పీటీసీ సభ్యులు అమిరెడ్డి రామిరెడ్డి, ఘంటా గురవారెడ్డి, షేక్ అబ్దుల్ మజీద్, కొత్తూరు ఎక్కంటి వెంకటేశ్వరరెడ్డి, అల్లు రాంభూపాల్‌రెడ్డి, పులి వేముల గాలయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పౌర సేవల విస్తరణ

≫ ముందుకు సాగుతుందన్నారు. ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్. యునెస్కో వంటి సంస్థలతో కుడా భాగస్వామ్యాన్ని కలుపుకుని మనం ముందుకు నడవాల్సివుందన్నారు. ఈ క్రమంలో మనం ఎంత వరకు ఎంత వరకు లక్ష్యాలను చేరుకుంటు న్నామనే అంశంలో అత్యంత అవగాహన అవసరమన్నారు. లోపాలేమిటో ఎప్పటికప్పుడు గుర్తించాలన్నారు. వాటిని సరిదిద్దుకోవాలన్నారు. నిరంతరం మనం ప్రతి విషయంలో నిశిత పరిశీలన చేయాల్సివుంటుందన్నారు. అందుకు అనుగుణంగా సృజనాత్మకంశాలను గుర్తించాల్సి వుంటుందన్నారు. ఈ క్రమంలో మనకు డేటాను క్రోడీకరించుకోవడం వలన ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. సచివాలయాల రోజు వారి పనితీరుపై జిల్లా కలెక్టర్లుకు. సంబంధిత విభాగ నిర్దేశిత జాయింట్ కలెక్టరుకు పర్యవేక్షణ ఉండాలన్నారు. సంక్షేమ పథకాలకు సంబంధించి అర్హత ఉండి వాటి ప్రయోజనాలను అందుకొని వారిని గుర్తించి, సంబంధిత లబ్దిని అందించాలన్నారు. గ్రామ సచివాలయంలో అన్ని రకాల సేవలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. ఎటువంటి ప్రభుత్వ సేవైనప్పటికి గ్రామ సచివాలయంలో లభిస్తుందనే దిశలో ప్రజలకు సేవలు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు 521పైగా పౌరసేవలు అందుబాటు లో ఉంచామన్నారు. కనీసంగా 300ల వరకు సేవలు 72గంటల వ్యవధిలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. మరిన్ని సేవలను సచివాలయ వ్యవస్థ ద్వారా అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. ఈ సేవలను అందించే విషయంలో సచివాలయ ఉద్యోగుల్లో అంకిత భావం అవసరమన్నారు. బాధ్యతగా ప్రజలకు సేవలను అందించడంతో పాటుగా జవాబుదారీతనం లోపించకూడదన్నారు. అందువలనే తాము కలెక్టరు, ఆపై స్థాయి అధికారులను నిరంతరం సచివాలయాలపై పర్యవేక్షణ కలిగివుండాలని ఆదేశాలు జారీ చేస్తున్నామన్నారు. గ్రామ/ వార్డు సచివాలయాల ఉద్యోగులు సేవలను విస్తరించుకో వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలోనే వారి సేవలకు, వారు చేస్తున్న పనికి అత్యంత గుర్తింపును ఇవ్వాలన్నారు. సచివాలయాల ఉద్యోగులు, గ్రామ, వార్డు వాలంటీర్లు బాధ్యతగా వ్యవహరించాలన్నారు., గ్రామ, వార్డు సచివాలయాలు మరింత మెరుగ్గా, సమర్థవంతంగా పనిచేసేలా చూడండి. సచివాలయాల సిబ్బంది పనితీరుపై కచ్చితమైన మానిటరింగ్ ఉండాలన్నారు. ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన ప్రతి సంక్షేమ పథకాన్ని సచివాలయ వ్యవస్థ ద్వారానే అమలు చేస్తున్నామన్నారు. ఆయా పథకాలను గురించి ప్రజలకు వివరించడం, లబ్దిదారులనుంచి దరఖాస్తులను ఆహ్వానించడం దగ్గరనుంచి అనేక కీలక బాధ్యతలు సచివాలయాల సిబ్బందిపై ఉంచామన్నారు. ఈ గురుతర బాధ్యతను వారు సక్రమంగా నిర్వహించాల్సివుందన్నారు. ఈ బాధ్యతను ఏ మాత్రం విస్మరించినా వ్యవస్థ అమలులో ఇబ్బంది ఉంటుందన్నారు. అయితే గ్రామ సచివాలయ సిబ్బంది ఈ బాధ్యతను కచ్చితంగా నిర్వహిస్తున్నారన్నారు.. ప్రతి సంక్షేమ పథకానికి సంబంధించి క్షేత్రస్థాయిలో సామాజిక ఆడిట్ విషయంలోను శ్రద్ధ ఉండాలన్నారు. పథకాల ప్రయోజనం పారదర్శకంగా అందరికి అందాలన్నారు. లబ్దిదారుల్లో అర్హులకు ఏ కారణం చేతనైనా ఆ పథకాల ప్రయోజనం వర్తించకుంటే తిరిగి వారికి ఆ ప్రయోజనం కల్పించాలన్నారు. ప్రతి గ్రామ, వార్డు సచివాలయాల వద్ద 1902 నంబరును కచ్చితంగా డిస్‌ప్లే చేయాలన్నారు. అలా చేయడం వలన ప్రజలు నేరుగా ఆయా పథకాల లబ్ది, ఇతర అంశాల్లో తమకు ఏలా ప్రయోజనం కలుగుతున్నది తెలుసుకునే వీలుకలుగుతుందన్నారు, ఆయా అంశాల్లో ప్రజల ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించడానికి వీలు కలుగుతుందన్నారు. అందుకే ఈ టోల్‌ఫ్రీ నెంబరుపై వచ్చే ప్రతికాల్‌కు స్పందించాలన్నారు. ప్రజలు దృష్టికి తీసుకుని వచ్చి అంశాలపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి అంశంలోను జవాబుదారితనం అత్యంత కీలకమన్నారు.

## వారం - వర్జ్యం

8-5-2023 సోమవారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తి భరణి
తదియ రా.07-17; జ్యేష్ఠ రా.08-18
వర్జ్యం లేదు
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** రుణాలు చేస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యంగా ఉంటాయి.

**వృషభం:** ఖర్చులధికం. ముఖ్యమైన పనుల్లో ఆటంకాలుంటాయి.

**మిథునం:** ఉద్యోగులకు పదోన్నతి. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**కర్కాటకం:** సొంతింటి స్వప్నం సాకారమవుతుంది. చర్చలు ఫలిస్తాయి..

**సింహం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కన్య:** విశేష వస్తువులు కొనుగోలు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**తుల:** సాహిత్య సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ధన యోగం.

**వృశ్చికం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తవుతాయి. ప్రయాణ సూచనలున్నాయి.

**ధనుస్సు:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**మకరం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. ఉద్యోగులకు స్థానచలన సూచనలున్నాయి.

**కుంభం:** ఆర్థికంగా బాగుంటుంది. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**మీనం:** సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# వాయులింగేశ్వరుని దర్శనం కోసం జనం జాతర



**శ్రీకాళహస్తి,మే 7 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెండు రోజులుగా భకక్తులు కదలి తరంగాల్లా కదలి వస్తున్నారు., రెండేళ్ల తరువాత వేసవి కాలంలో ఆలయానికి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఆలయం భక్తులతో కిక్కిరిసింది.ఎటు చూసినా భక్త జనమే. ఎటు చూసినా వాహనాల రద్దీయే కనబడింది. వరుస సెలవులతో జిల్లాలోని ఆలయాలు కిట కిట లాడుతున్నాయి. ఓ వైపు ఎండ మాడు పగల గొడుతున్నా, మధ్యాహ్నం నుంచి వర్షం కురుస్తున్నా లెక్క చేయక భక్తులు కదలి వచ్చారు. దాంతో వాయులింగేశ్వరుని దర్శనం కోసం భక్త జనులు సతమతమయ్యారు.

**బస సదుపాయం ఓ సమస్య:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్ధలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని,ఆదివారాల్లో పొద్దుపోయాక వచ్చే భక్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు. గతంలో చోటు చేసుకున్న కొన్ని సంఘటనలతో ఇఒ వికెసాగర్ బాబు వచ్చిన భక్తులకు ప్రసాదాల అందుబాటుకు సంబంధించి పరిశీలించుకున్నారు. అయితే శని వారం రాత్రి నుంచి సునామిలా భక్త జనం శ్రీకాళహస్తి చేరుకున్నారు. శివయ్యా! ఇదెక్కడి జనం అంటూ పరిశీలకులు ఆశ్చర్యపోతున్నారు. నెల రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల తాకిడి పెరుగుతుంది.తిరుమలేశుని దర్శనం సులభతరం చేయటంతో ఇంకా రద్దీపెరిగింది. ఓవైపు బస్సులు, మరో రైళ్ళలో ఇంకొక వైపు కార్లలో తండోపతండాలుగా భక్తులు శివయ్య కరుణ కోసం పరుగులు తీస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడి ఆలయం రూపు రేఖలు మార్చటానికి భక్తుల సౌకర్యార్థం రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలు అరచేతిలో స్వర్గంగా మారింది.

**తండోపతండాలుగా భక్తులు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతు దోష నివారణ పూజలకు విశేష స్పందన లభిస్తుంది. దేశ విదేశాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల సమస్యలు వచ్చిన తరువాత కానీ అర్థం కావటం లేదు. ముఖ్యంగా శని,ఆదివారం రాత్రి వచ్చే భక్తుల సంఖ్యను బట్టి ఇక్కడి లాడ్జి యజమానులు రేట్లు ఖరారుచేస్తున్నారు. సింగిల్‌గదికూడా రూ.2500లు వసూలు చేసుకుంటున్నారంటే ఇక్కడి లాడ్జిల యజమానుల దోపిడి అర్థమౌతుంది.ఈ దోపిడికి సంబంధించి ఇటీవల ఇక్కడ మీఎస్‌పితో మీ స్పందన కార్యక్రమంలో భక్తులను లాడ్జిల యజమానులు ఎలా దోపిడీ చేస్తున్నారో కొందరు వివరించారు. ఈ అంశం తమ పరిధిలో లేదని జిల్లా కలెక్టర్ దృష్టికి తెస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఇక్కడి లాడ్జిలకు ఎక్కడా పార్కింగ్ సదుపాయం లేదు. రోడ్ల మీదనే వాహనాలు పార్కింగ్ చేస్తారు.అయినా పోలీసులు పట్టించుకోరు.కారణం వారికి గదుల కేటాయింపు,మామూళ్లను అందజేస్తారు కాబట్టి ఏవీ అడ్డం ఉండవు.

**సామాన్య భక్తుల తిప్పలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామాన్య భక్తులు బస కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడ రద్దీ రోజుల్లో గదులు వేలరూపాయలు పలుకుతుంటే వచ్చిన సామాన్య భక్తులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితి చోటు చేసుకుంటుంది. దేవస్థానంకు సంబంధించిన గదులు పరిమితంగా ఉన్నాయి.వాటికి సంబంధించి కూడా సమాచారం లేదు. దాంతో ఆటోడ్రైవర్ల ఇష్టారాజ్యంగా మారింది. లాడ్జిల యజమానులతో కాంటాక్టు పెట్టుకొని నిలువునా దోచుకుంటున్నారు. భక్తులనుంచి దోచుకుంటున్న సొమ్మును లాడ్జిల యజమానులు సగం, ఆటోల డ్రైవర్లు సగం అంటూ పంచుకుంటూ నిలువు దోపిడి చేస్తున్నారు. భక్తుల ఆవేదనను పట్టించుకునే దిక్కు లేదు. శనివారం రాత్రి భక్తులు పోలో మని వచ్చారు. వచ్చిన వారికి తిండి కోసం ఉన్న కొన్ని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో కనీసం అల్పాహారం కూడా దొరక్క తిప్పలు పడ్డారు.కనీసం టీ కూడా దొరకని స్థితి.ఆలయానికి వచ్చే భక్తులకు కృష్ణారెడ్డి మండపంలో సమాచారం అందించి అక్కడే సెంట్రల్ రిసెప్షన్‌ను ఏర్పాటు చేస్తే కొంత వరకు ప్రైవేటు దోపిడి నుంచి భక్తుల్ని కాపాడిన వారౌతారు.

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల వాహనాలు పార్కింగ్ చేయటానికి సరైన సదుపాయం లేదు. సన్నిధివీధిలో ఎక్కడ బడితే అక్కడ పార్కింగ్ సదుపాయం కల్గించారు. కానీ ఎక్కడా నిలువ నీడ లేదు. ఎండలైతే తల మాడు పగలాల్సిందే. ఇలా భద్రత కరువై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దేవస్థానం ముక్కుపిండి పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారు తప్ప వారికి కనీస సదుపాయాలే కల్పించాలనే ధ్యాస లేకపోవటం శోచనీయం.



## 16న సంపూర్ణ సుందరకాండ

# అఖండ పారాయణం

### హనుమజ్జయంతి ఉత్సవాలకు అంజనాద్రి ముస్తాబు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగవైకుంఠం ఏడుకొండలపైన మరో దివ్యక్షేత్రం ఆకాశగంగ సమీపంలోని "అంజనాద్రి"లోనే అంజనీదేవి హనుమంతునికి జన్మనిచ్చిందని పురాణాలు, శాస్త్రాలు ఆధారంగా టిటిడి పండితుల కమిటీ ధృవీకరించింది. ఈ నేపథ్యంలో అంజనాద్రిలో గత రెండు సంవత్సరాలుగా హనుమజ్జయంతి ఉత్సవాలను తిరుమల తిరుపతి దేవస్థానం ఘనంగా నిర్వహిస్తోంది. ఈ ఏడాది అంజనాద్రిలోనే హనుమజ్జయంతి వేడుకలను వైభవంగా జరిపించేందుకు టిటిడి ఏర్పాట్లు చేస్తోంది. యాదాద్రి తరహాలో అంజనాద్రిని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు రెండు సంవత్సరాల క్రిందట టిటిడి ప్రణాళికలు రూపొందించింది. ఈ మేరకు ఆలయ అభివృద్ధికి, యాత్రికులకు సౌకర్యాల కల్పనకు భూమిపూజ పనులు కూడా మొదలుపెట్టింది. అవసరాల మేరకు పనులు చేపట్టేందుకు శ్రీకారం పడింది. కానీ కొన్ని అనివార్యకారణాల వల్ల ఈ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఈ హనుమజ్జయంతికి కూడా అదనపు ఏర్పాట్లతోనే టిటిడి సరిపెట్టనుంది. ఇదే సమయంలో దివ్యక్షత్రం అంజనాద్రిలో జరిగే హనుమజ్జయంతి వేడుకల్లో భాగంగా ఈనెల 16వతేదీ మంగళవారం దాదాపు 16గంటల పాటు 67మంది ప్రముఖ పండితులతో తిరుమల ధర్మగిరి వేదపాఠశాలలో సంపూర్ణ సుందరకాండ అఖండ పారాయణం జరిపించేందుకు టిటిడి సమాయత్తమవుతోంది.

16వతేదీ ఉదయం 5.50గంటల నుంచి రాత్రి 10.30 గంటల వరకు నిరాటంకంగా అఖండ పారాయణంలో 2,900శ్లోకాలను పండి తులు పారాయణం చేయనున్నారు. హనుమంతుడు సీతాన్వేషణ కోసం లంకకు వెళ్లి సీతమ్మజాడ తెలుసుకుని శ్రీరామచంద్రునికి తెలియ జేసే పూర్తి ఘట్టంలోని ఈ శ్లోకాలు విశ్రాంతి లేకుండా రామకార్యం కోసం వెళ్లిన విధంగా పండి తులు నిరంతరాయంగా సంపూర్ణ సుందరకాండను పారాయణం చేస్తారు. తిరుమల ధర్మగిరి వేదవిజ్ఞానపీఠం, ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, టిటిడి వేదపండితులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఆ రోజు ఎస్వీబిసి ఈ సంపూర్ణ సుందరకాండ అఖండ పారాయణం ప్రత్యక్షప్రసారం చేయనుంది.



## భగవన్నామస్మరణతోనే

# భక్తులకు ముక్తి

### దత్తపీఠం పీఠాధిపతి గణపతిసచ్చిదానంద

**తిరుమల,మే 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో భగవన్నామస్మరణతోనే భక్తులకు మోక్షం కలుగుతుందని, ముక్తిమార్గం లభిస్తుందని మైసూరు దత్తపీఠం పీఠాధిపతి గణపతిసచ్చిదానందస్వామి తెలిపారు. కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి అనుగ్రహంతోనే లోకంక్షేమంగా ఉంటుందని, ప్రజలు సిరిసంపదలతో విరాజిల్లుతున్నారని అన్నారు. ఆదివారం ఉదయం శిష్యులతో కలిసి ఆలయం వద్దకు విచ్చేసిన గణపతిసచ్చిదానంద స్వామికి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్, ఆలయ పేష్కార్ శ్రీహరి, అర్చకులు స్వాగతం పలికారు. స్వామివారికి వెంకన్న దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# 72 గంటల్లో ధాన్యం కొనుగోలు చేయాలా?

### ఏప్రిల్ 16 నుంచే నిరంతరాయంగా కొనుగోళ్లు

### అకాల వర్షాలతో నిబంధనల సడలింపు

### రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



**రాజమహేంద్రవరం సిటీ, మే 7, ప్రభాతవార్త:** 72 గంటల్లో ధాన్యం కొనుగోళ్ల చేయాలని అల్టిమేటం ఇవ్వడం హాస్యాస్పదమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా వ్యాఖ్యానించారు. తూర్పుగోదావరి జిల్లా కేంద్రం రాజమహేంద్ర వరంలో ఆదివారం జక్కంపూడి రాజా మీడియాతో మాట్లాడారు. ఏప్రిల్ 16 నుంచి రబీ ధాన్యం కొనుగోళ్లు నిరంతరాయంగా సాగుతుంటే ఇప్పుడు కొత్తగా 72గంటల గడువుతో అల్టిమేటం ఇవ్వడం ఆయన రాజకీయ దురాగతాన్ని బహిర్గతం చేస్తోంద న్నారు. అసలు చంద్రబాబు గోదావరి జిల్లాల పర్య టన పరమార్థం చిట్‌ఫండ్ వ్యవహారాల్లో నిబంధ నలు ఉల్లంఘించి, సిఐడి కేసులో ఇరుక్కుని, సెంట్రల్ జైలు పాలైన తమ పార్టీ నేతలను పరామ ర్శించుకోవడానికేనని స్పష్టం చేశారు. మొదటి పంట అయిన ఖరీఫ్‌ను ముందుగానే ప్రారంభిం చేలా సిఎం జగన్ ప్రణాళిక రూపొందించారని, జూన్ 1కే ఖరీఫ్ పంటకు నీరివ్వడం ఇందులో భాగమేనన్నారు. అకాల వర్షాలు ప్రస్తుత రబీ సీజ నులో రైతులకు తీవ్ర నష్టాన్ని కల్గించాయన్నారు. రబీ పంటకు సంబంధించి గత తెలుగుదేశం ప్రభుత్వం 11,014 కోట్లు ఖర్చుచేస్తే, 74,69, 981 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే, నాలుగేళ్ల వైఎస్సార్ ప్రభుత్వ హాయాంలో గత ప్రభుత్వం రైతులకు చెల్లించవల్సిన బకాయిలు చెల్లించడంతో పాటు, కోటి 31 లక్షల 83వేల 454 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి, 24,488 కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని రాజా వివరిం చారు.

51లక్షలకు పైగా అధికంగా ధాన్యం కొనుగోలు చేశామన్నారు. గత ప్రభుత్వం 4.31 లక్షల మంది రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తే తమ ప్రభుత్వం 9.97 లక్షల మంది నుంచి ధాన్యం కొనుగోలు చేసిందని రాజా వివరించారు. అన్ని రకాలుగా రైతులకు మేలు చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ అంకెలు రుజువు చేస్తున్నాయన్నారు. 26 జిల్లాలకు గానూ 13 జిల్లాల్లో వర్షాలు రైతులను ఇబ్బంది పెట్టాయని, ప్రజలకు అన్నం పెడుతున్న రైతన్న నష్టపోకూడదని, రంగుమారిన, మొలకెత్తిన ధాన్యం కూడా కొనుగోలు చేయాలని సిఎం జగన్ ఆదేశించాం న్నారు. సిఎం జగన్ పట్ల పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకే చంద్రబాబు నాయుడు కోడిగుడ్డుపై ఈకలు పీకే చందంగా వ్యహరిస్తున్నారని ధ్వజమెత్తారు.

సుమారు 11వేల రైతుభరోసా కేంద్రాలను తీర్చిదిద్దారన్నారు. తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి 6వతేదీ నాటికి 1,18,466 టన్నుల ధాన్యం కొనుగోళ్లు జరిగాయని, ఇప్పటివరకూ రూ.64.33 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. మరో రూ. 115 కోట్ల వరకూ చెల్లించాల్సి ఉందన్నారు. సగటున 10 రోజుల్లోపు రైతు ఖాతాలకు సొమ్ము చేరుతోందని వివరించారు. గత ఎన్నికల్లో వచ్చిన 23 సీట్లు కూడా వచ్చే అవకాశం టిడిపికి లేదన్నారు. పార్టీ కనుమరుగై కార్యాలయానికి తాళాలు వేసుకునే పరిస్థితి ఎదురవుతుందని గుర్తించాలని జక్కంపూడి రాజా హితవు పలికారు.

# బెంగళూరు వెంకన్న ఆలయంలో సుందర పుష్కరిణి



**తిరుమల,మే 7ప్రభాతవార్తప్రతినిధి:** కర్నాటక రాష్ట్రం బెంగుళూరునగరంలోని తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధంగా ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో 7లక్షల రూపాయలతో సుందరంగా పుష్కరిణిని నిర్మించారు. ఆలయం ఆవరణలోనే కల్యాణకట్టను ఆదివారం ఉదయం టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ప్రారంభించారు. బెంగుళూరు స్థానిక సలహామండలి అధ్యక్షుడు సంపత్ రవి నారాయణన్, ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ అడిగ, కార్యదర్శి భక్తవత్సలరెడ్డి పాల్గొన్నారు. బెంగళూరులోని వయ్యాలికావల్‌లో ఉన్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో నూతనంగా నిర్మించిన పుష్కరిణి, కల్యాణకట్ట తిరుమలకు రాలేని భక్తులకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. అన్ని ఏర్పాట్లు ఇక్కడ ఆలయంలో కల్పించామని ఛైర్మన్ తెలిపారు. కల్యాణకట్ట, ప్రసాదాల విక్రయ కేంద్రం, టిటిడి ఉత్పత్తుల విక్రయ కేంద్రం, టిటిడి సేవా టిక్కెట్ల కౌంటర్‌ను ప్రారంభించారు. బెంగళూరులోని టిటిడి కల్యాణమండపంలో జరుగుతున్న ఎస్వీబిసి స్టూడియో పనులను ఈ సందర్భంగా సుబ్బారెడ్డి పరిశీలించారు.

# రైతును హతమార్చిన ఏనుగులు

### కుప్పం సరిహద్దు తమిళనాడు కృష్ణగిరిలో ఘటన

**కుప్పం, మే 7 ప్రభాతవార్త:** వ్యవసాయ పొలాల వద్ద ఉన్న ఓ రైతును రెండు ఏనుగులు హతమార్చాయి. ఈసంఘటన కుప్పం సరిహద్దు తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరి నగరం సమీపంలోని కుందార్ల నపల్లి వద్ద చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి స్థానికుల కథనం మేరకు వివరాలిలా.. కృష్ణగిరి నగరం సమీపంలోని చెరువు వద్దకు రెండు ఏనుగులు చేరాయి. వాటిని దారి మళ్లించేందుకు అటవీ అధికారులు, స్థానికులు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో చెరువు నుంచి బయటకు వచ్చిన రెండు ఏనుగులు సమీపంలోని కుందార్ల నపల్లి వద్ద వ్యవసాయ పొలంలో ఉన్న రైతు పెరుమాళ్ '(65)ను హతమార్చాయి. ఓ ఏనుగు పెరుమాళ్‌ను తన దంతంతో పొడిచి పైకి ఎత్తి కిందకు పడేయ దంతో అతని ప్రేగులు బయటకు వచ్చేశాయి. దీంతో గ్రామంలో విషాదం చోటు చేసుకుంది.

# అన్నమయ్య గొప్పసామాజిక వేత్త

### భూమన సుబ్రమణ్యం రెడ్డి



**తిరుమల,మే 7ప్రభాతవార్తప్రతినిధి:** భగవంతుని దృష్టిలో మనుషులంతా సమానమేనని తన సంకీర్తనల ద్వారా చాటిచెప్పిన మహనీయుడు తాళ్ళపాక అన్నమయ్య గొప్పసామాజికవేత్త అని శ్వేత మాజీ సంచాలకుడు భూమన సుబ్రమణ్యంరెడ్డి చెప్పారు. 600 సంవత్సరాల క్రితం అప్పటి సామాజిక పరిస్థితులకు వ్యతిరేకంగా అన్నమయ్య గళం విప్పారని అన్నారు. పలు సంకీర్తనల్లో ఆనాటి గ్రామీణ పరిస్థితులు, పాడిపంటలు, సాగునీరు, కుటుంబసంబంధాలు తదితర అంశాలను తెలియజేశారని అన్నారు. మహిళలకు సమాన అవకాశాలుండాలని నొక్కి చెప్పారని తెలిపారు. అన్నమాచార్యకళామందిరంలో జరుగుతున్న అన్నమయ్య 615వ జయంతి ఉత్సవాల్లో ఆదివారం జరిగిన సభలో అన్నమయ్య-సామాజికత అంశంపై ఉపన్యసించారు. అన్ని మతాలవారు శ్రీవేంకటేశ్వరస్వామిని కొలిచారని చెప్పారు. అన్యమతాలకు చెందిన ప్రభువులు, రాజులు తిరుమల సందర్శించినప్పుడు వెంకన్నకు సమర్పించిన కానుకలను కొండపై ఇప్పటికీ చూడవచ్చన్నారు. బెంగుళూరుకు చెందిన ఆచార్య జిఎస్ మోహన్, తిరుపతికి చెందిన జి.నాగేశ్వరనాయుడు బృందం అన్నమయ్య సంకీర్తలను ఆలపించారు.

# శివయ్యసేవలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి



వెండి కిరిటాలు అందిస్తున్న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి

**శ్రీకాళహస్తి,మే 7 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి కుటుంబసమేతంగా పూజలు జరిపించుకున్నారు.

### వెండి కిరీటాలు బహూకరణ

రాహుకేతుదోష నివారణ దివ్యక్షేత్రంగా విరాలజిల్లుతున్న శ్రీకాళహస్తీశ్వరాలయానికి తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా పొరుగున ఉన్న తమిళనాడు, కర్ణాటకల నుంచి విశేష సంఖ్యలో జ్యూడిషియల్ శాఖకు చెందిన ప్రముఖులు వస్తున్నారు.

ఆదివారం హైకోర్టు న్యాయమూర్తి పి.సుధా కుటుంబసభ్యులతో వచ్చారు.వారికి ఆలయ మర్యాదలతో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దక్షిణగోపురం వద్ద వేదపండితులతో స్వాగతం పలికారు.

**వెండి కిరిటాలు బహూకరణ:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన స్వామి అమ్మవార్లకు భక్తుల నుంచి విరివిగా విరాళాలు అందుతున్నాయి.ఈ నేపథ్యంలో తెలంగాణ న్యాయమూర్తి పి.సుధా వెండి కిరిటాలు విరాళంగా తెచ్చారు.వాటిని ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ద్వారా ఆలయాధికారులకు అందించారు. ఈకార్యక్రమాల్లో ఆలయానికి చెందిన సూపరింటెండెంట్ నాగభూషణం, వెంకటస్వామి, సుదర్శనం నాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

## మణిపూర్‌లో తెలుగు విద్యార్థులను కాపాడడంలో

# ప్రభుత్వం విఫలం: అచ్చెన్నాయుడు




**మంగళగిరి, మే 7, ప్రభాతవార్త :** మణిపూర్‌లో ఉన్న తెలుగు విద్యార్థులను ఆదుకునేందుకు ఎపి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గం. అక్రమ కేసులు పెట్టడంపై ఉన్న శ్రద్ధ విద్యార్థులను కాపాడటంలో లేదని టిడిపి అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడు విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా తెలుగువారి సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. వైఎస్సార్సీ మాత్రం అవినీతి సంపాదన, అక్రమ కేసులే ప్రధాన అజెండగా మలుచుకుందని ఆరోపించారు.తెలుగు విద్యార్థుల సమస్యలు మీకుపట్టవా? రంగులువేయడం కోసం, పార్టీ ప్రచారం కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు గానీ ఆపదలో ఉన్న విద్యార్థులను ఆదుకోరా? అని ప్రభుత్వాన్ని నిలదీశారు.ప్రత్యేక విమానాల్లో తిరిగే ముఖ్యమంత్రి మణిపూర్‌లో ఉన్న తెలుగు విద్యార్థులను తీసుకొచ్చేందుకు ఒక ప్రత్యేక విమానం ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటన్నారు.

# ఇద్దరు యువతుల ఆత్మహత్యాయత్నం

### ఒకరు మృతి, మరొకరి పరిస్థితి విషమం

**నాయుడుపేట, మే 7 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా నాయుడుపేట మండలం తిమ్మాజికండ్రిగ గ్రామ సమీపంలో స్వర్ణముఖి నదివద్ద ఇద్దరు యువతులు కూల్‌డ్రింక్‌లో గుళికలు కలుపుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. వీరిలో ఒకరు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఓజిలి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన ముమ్మడి రజిత (20), సమీప బంధువైన బట్టా యామినిలు స్కూటీ నేర్చుకునేందుకు వెళుతున్నామని చెప్పి నాయుడుపేటకు వచ్చారు. స్వర్ణముఖి నది వద్ద వారి వెంట తెచ్చుకున్న గుళికలను తిని కొంతసేపటి తర్వాత తాము గుళికలు సేవించినట్లు యామిని తండ్రి సురేష్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దాంతో సురేష్ 108కు సమాచారం అందించి కుటుంబ సభ్యులతో సంఘటన స్థలానికి చేరుకొని వారిని నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రిలో రజిత చికిత్స పొందుతూ మృతిచెందింది. యామిని పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్య చికిత్సల నిమిత్తం నెల్లూరుకు తరలించారు.

# ఐఐటిని జాతికి అంకితమివ్వనున్న ప్రధాని



ఏర్పేడులో ఐఐటి పరిసరాల్లో హెలిపాడ్‌ల ఏర్పాటుకు పరిశీలిస్తున్న జిల్లా అధికారులు,సెక్యూరిటి సిబ్బంది

**శ్రీకాళహస్తిరూరల్,మే 7 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు వద్ద ఏర్పాటు చేసిన ఐఐటి విద్యాసంస్థలను ప్రధాని నరేంద్రమోడీ జాతికి అంకితమివ్వటానికి త్వరలో వస్తున్నట్లు సమాచారం అందింది. ఈ మేరకు ఆదివారం జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎస్‌పి పరమేశ్వరరెడ్డిలు సెక్యూరిటి సిబ్బందితో కలసి స్థల పరిశీలన జరిపారు. 2015లో అప్పటి కేంద్ర ప్రభుత్వం, తెలుగుదేశం ప్రభుత్వం కలసి తిరుపతి పుణ్యక్షేత్రం సమీపంలో కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ప్రతిష్టాత్మక రెండు విద్యాసంస్థలను మంజూరు చేసింది. అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు,స్థానిక నాయకుడుమంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సారధ్యంలో ఏర్పేడు మండల కేంద్రానికి సమీపంలో ఐఐటి, ఐసర్ విద్యాసంస్థల ఏర్పాటుకు నిర్ణయించారు.

**ఐఐటికి 540 ఎకరాల స్థలం కేటాయింపు:**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి సుమారు 15 కిలోమీటర్లదూరంలోని ఏర్పేడు

### హెలిపాడ్ ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

మండల కేంద్రానికి సమీపంలో రెండు ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను మంజూరు చేయగా అప్పటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు స్థానిక మంత్రి గోపాలకృష్ణారెడ్డితో చర్చించి ఐఐటికి 540 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. 2016 నుంచి విద్యాసంస్థలను తాత్కాలిక ప్రాతిపదికన తిరుపతికిసమీపంలోని ఓ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో శ్రీకారం చుట్టారు. విద్యా సంవత్సరాన్ని ప్రారంభించారు. నాడు ఇక్కడ శంకుస్థాపన కార్యక్రమాలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,కేంద్ర మంత్రి వెంకయ్యానాయుడు,స్మృతి ఇరాని హాజరయ్యారు.ఏర్పేడు సమీపంలో మరో ప్రపంచంగా 'ఐఐటి భవనాలను' తీర్చి దిద్దారు.రూ.850కోట్లతో ఇక్కడ విద్యాలయంతో పాటు విద్యార్థులకు హాస్టల్ సదుపాయంతో పాటు చక్కటి గ్రంథాలయం,గ్రౌండ్ ఏర్పాటు చేసారు. ఇక్కడి డైరెక్టర్ సత్యనారాయణ విద్యార్థులకు సదుపాయాలతోపాటు విద్యాప్రమాణాల్లో దేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టడానికి కృషి చేస్తున్నారు.ఈ నేపథ్యంలో 2019 నుంచి తరగతులను ఏర్పేడు వద్ద ఉన్న సొంత భవనాల్లో దశల వారిగా భవన నిర్మాణాలు పూర్తి చేసారు.

**ప్రధాని పర్యటనకు పరిశీలనలు:**

శ్రీకాళహస్తికి సమీపంలోని ఏర్పేడు వద్ద నిర్మించిన ఐఐటిని జాతికి అంకితం చేయటానికి ప్రధాని నరేంద్రమోడీ వస్తున్నట్లు సమాచారం అందింది.ఈ నెలలోనే ఆయన పర్యటన ఉంటుందని భావిస్తున్నారు. 2014 ముందు బిజెపి నాయకుడుగా నరేంద్ర మోడీ శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు చేయించుకున్నారు. బహుశా వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరుగనున్న దృష్ట్యా ఏర్పేడు పర్యటనతో పాటు శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని సందర్శిస్తారా? అనేది చర్చించుకుంటున్నారు.

# నేటి నుంచి బెల్గాం ఎక్స్‌ప్రెస్ మణుగూరు వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, మే 7 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల మీదుగా, ప్రస్తుతం బెల్గాం-సికింద్రాబాద్-బెల్గాంల మధ్య తిరుగుతున్న ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈనెల వరకు ప్రయోగాత్మకంగా మణుగూరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెల్గాం నుంచి మణుగూరు వెళ్లే నెంబర్ 07335 రోజువారి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 07 ఆదివారం నుంచి ఈ నెల 31 వరకు సికింద్రాబాద్‌నుంచి ప్రతిరోజు తెల్లవారు జామున 05-25/40, భువనగిరి ఉదయం 06-14/15, జనగాం 06-41/42, ఖాజీపేట 07-43/45, వరంగల్ 7-53/55, కె.సముద్రం 07-59/8-00, మహబూబాబాద్ 08-59/09-00, డోర్నకల్ 09-23/25, మణుగూరుకు మధ్యాహ్నం 12-50 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మణుగూరు నుంచి బెల్గాం వెళ్లే నెంబర్ 07336 రోజువారి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 08 సోమవారం నుంచి జూన్ 01 వరకు ప్రతి రోజు మధ్యాహ్నం 3:40 గంటలకు మణుగూరు నుంచి బయల్దేరి, భద్రాచలం రోడ్ సాయంత్రం 4:50/05:00, డోర్నకల్ 06:03/05, మహబూ బాబాద్ 06-19/20, కె.సముద్రం 06-31/32, వరంగల్లు 07-28/30, ఖాజీపేట 07-50/52, జనగాం 08-37/38, భువనగరి 09-09/10, సికింద్రాబాద్ రాత్రి 10-20/30 గంటలకు బెల్గాంకు బయల్దేరుతుంది. ఈరైళ్ల రాకపోకలవేళలకు సంబంధించి, బెల్గాం-బేగంపేట-బెల్గాంల మధ్య వేళల్లో ఎలాంటి మార్పులులేవని రైల్వే వర్గాలు తెలిపాయి.

వార్త

రాజకీయాలలో తప్పులు చేస్తే వాటి విషఫలితాలను లక్షలు, కోట్ల మంది అనుభవించవలసి వస్తుంది.

-గోథే

# ఆగని మాటల యుద్ధం


చర్చలు సంప్రదింపులే లేనివిధంగా రెండుదేశాలమధ్య గడచినకొన్నేళ్లుగా కొనసాగిన పరిస్థితులు నెలకొన్న తరుణంలో షాంఘై సహకార సంస్థ సదస్సుకు దాయాది దేశం నుంచి విదేశాంగశాఖమంత్రి మొట్టమొదటిసారి హాజరయ్యారు. ఎస్‌సిఒ విదేశాంగ మంత్రుల సదస్సుకు హాజరైన పాక్ విదేశాంగమంత్రి బిలావల్‌భుట్టోజర్దారి భారత విదేశాంగమంత్రి జైశంకర్‌లమధ్య మళ్లీ మాటల యుద్ధం తప్పలేదు. చర్చలద్వారానే పరిస్థితులను చక్కబెట్టుకోవాలని దాయాది ప్రతినిధి చేసిన వ్యాఖ్యలు మంచిదే అయితే కాశ్మీర్‌పై చేసిన ప్రస్తావనకు భారత విదేశాంగమంత్రి కౌంటర్ ఇచ్చారు. ఆగస్టు ఐదవ తేదీకి ముందున్న హోదాను కాశ్మీర్‌కు కల్పించాలన్న డిమాండ్‌ను తీసుకువచ్చిన భుట్టో తీరుచూస్తుంటే ఇప్పటికీ కాశ్మీర్‌కోసమే కుట్రలుచేస్తున్నట్లు స్పష్టంగాకనిపిస్తోంది. సంప్రదింపులతో పరిష్కారానికి తాము సిద్ధమేనని చెపుతున్న పొరుగుదేశం భారత్ గడ్డపైకి వచ్చినా అదేతీరు అదేధోరణి అవలంబించిందని చెప్పకతప్పదు. షాంఘైసహకారసంస్థ విదేశాంగ మంత్రుల సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. ఈ సమావేశానికి ఇతర దేశాలతోపాటు పాక్ ప్రతినిధిగా భారత్‌కు వచ్చిన ఆదేశ మంత్రి బిలాలవల్ భుట్టోజర్దారి వచ్చారు. ఉగ్రవాదం పెంచి పోషిస్తూ భారత్ పైకి రెచ్చగొడుతూ దాడులకు తెగబడుతూ ఇరుదేశాల మధ్య చర్చలుకూడా లేనిస్థితిలో ఉన్న తరుణంలో భుట్టో పర్యటన ఇపుడుచర్చనీయాంశంగా మారింది. ఇరుదేశాలు డిజిటల్ విప్లవం, ఉక్రెయిన్‌రష్యా యుద్ధం, అంతర్జాతీయ పరిస్థితులు, పెట్టుబడులు ఇతర వాణిజ్యఅంశాలు కీలకంగా చర్చించుకోవాలని అజెండా రూపొందించినా సమావేశంలో కాశ్మీర్ ప్రస్తావనకు సైతం తీసుకురావడం ఇపుడు ఇరుదేశాలమంత్రులమధ్య వాగ్యుద్ధానికి దారితీసింది. పాక్ మంత్రి పర్యటన సందర్భంగా ఇరుదేశాలమంత్రులమధ్య జరిగిన మాటల యుద్ధంచూస్తుంటే చర్చలకు ఎక్కడా తావులేదన్న వాతావరణమే కనిపించింది. బిలావల్ భుట్టో జర్దారిని ఉగ్రవాదాన్ని పెంచిప్రోత్సహించే దేశ ప్రతినిధిగా భారత మంత్రిజైశంకర్ పేర్కొన్నారు. ఉగ్రవాదానికి బాధితులైనవారు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న ప్రతినిధులతో కలిసి కూర్చుని చర్చలుజరపడం కల్ల అని స్పష్టంచేసారు. కుట్రదారులతో కూర్చుని చర్చలేమిటన్నట్లు ఆయన వ్యాఖ్యానించారు. ఈ తీరుతోనే ఇద్దరుమంత్రుల మధ్య ఎలాంటి ద్వైపాక్షిక చర్చలుకూడా జరగలేదు. జమ్ముకాశ్మీర్‌లోని పూంచ్‌సెక్టార్‌లో ఐదుగురు సైనికులు చనిపోయిన సంఘటన జరిగిన తరుణంలోనే భారత్‌లో పాక్‌మంత్రి పర్యటన ఇపుడు చర్చలకు తావిచ్చింది. చర్చలు సంగతి అటుంచితే 2011తర్వాత భారత్‌లో మళ్లీ పాక్‌మంత్రి పర్యటించారు. ఆనాటి విదేశాంగమంత్రి హినా రబ్బాని ఖర్ భారత్‌లో పర్యటించి చర్చలుజరిపారు. మంత్రి హోదాలో సర్తాజ్ అజీజ్ 2016లో పర్యటించారు. ఆ తర్వాత ఇరుదేశాల మధ్యదౌత్య, సంబంధాలు పునరుద్ధరించుకోవాల్సి ందిపోయి పాక్ మళ్లీ అదేధోరణిలోవ్యవహరించింది. పుల్వామా ఘటన తర్వాత ఇరుదేశాలమధ్య పచ్చగడ్డివేస్తే భగ్గుమనే వాతావరణం ఉంది. ఈ తరుణంలో కూడా భారత్ తన దౌత్యనీతిని ప్రదర్శించిందనే చెప్పాలి. పాక్ విదేశాంగమంత్రిని సాదరంగా ఆహ్వానించింది. సదస్సులో విదేశాంగమంత్రి ఉగ్రవాదాన్ని సమిష్టిగా ఎదుర్కొనాలని, సమిష్టి కార్యాచరణ, ప్రణాళికలతోనే ముందుకుపోవాలని భారత్ విదేశాంగమంత్రి వెల్లడిస్తే పాక్‌మంత్రి తనధోరణిలో తాను ప్రసంగించడం ఆశ్చర్యపరిచింది. తన పర్యటన ద్వారా ప్రతి ముస్లింఉగ్రవాది అనుకునే భావన తొలగిపోతుందని విశ్వసిస్తున్నామని, భారత్‌తో ఇప్పటికీ చర్చలు సంప్రదింపులకు తాము సిద్ధమేనని ఆగస్టు ఐదవ తేదీకి ముందున్న స్థాయిని కాశ్మీర్‌కు కల్పించాలని, ప్రత్యేక రాష్ట్ర హోదా ఇవ్వాలని, ముస్లిం మైనార్టీలకు రక్షణ పెంచాలని చేసిన వ్యాఖ్యలు పొరుగుదేశం అంతర్గత వ్యవహారాల్లో జోక్యంచేసుకోవడమే. భుట్టో, జైశంకర్‌లమధ్య ద్వైపాక్షిక భేటీ జరగకపోయినా ఇరువురునేతలమధ్యమాటలయుద్ధం మాత్రం పతాకస్థాయిలోనే జరిగింది. ఉగ్రవాదంపరంగా పాకిస్థాన్‌ప్రతిష్ట ఆదేశ విదేశీకరెన్సీ రిజర్వులకంటేవేగంగా తగ్గిపోయిందని, తీవ్ర ఆర్థికసంక్షోభంలో చిక్కుకున్న ఆ దేశం ఇపుడు అప్పులోకోసం ప్రతిదేశం తలుపుతడుతున్నదని జైశంకర్ చేసినవ్యాఖ్యలు భుట్టోకు సూటిగా తగిలాయి. ప్రతిష్టాత్మకమైన జి20దేశాల సదస్సును వచ్చే సెప్టెంబరులో గతంలో ఎన్నడూలేని విధంగా నిర్వహించేందుకు సిద్ధం అవుతున్న భారత్ ముందుగా సన్నద్ధ సమావేశాలు కూడా భారీస్థాయిలోనే నిర్వహిస్తోంది. ముందుగా జరిగిన షాంఘై సహకారసంస్థ విదేశాంగ మంత్రుల సదస్సు ఈ సదస్సులోభాగమే. అయితే ఇతర ఉజ్బెకిస్తాన్, తజకిస్తాన్, కజికిస్తాన్, కిర్గిజ్, వంటిదేశాలతోపాటు పాకిస్థాన్, భారత్‌లు కూడా ఈ కూటమిలో శాశ్వత సభ్యదేశాలుగా ఉన్నాయి. చైనాపాకిస్థాన్ ఆర్థిక కారిడార్‌కోసమే ఈ కూటమి ఆవిర్భవించిందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అయితే భారత ఆక్రమిత కాశ్మీర్ గుండా ఈ కారిడార్ వెళుతుండటం పై భారత్ తీవ్ర అభ్యంతరాలు ఆక్షేపణలు తెలియ జేసింది. ఈకోణం నుంచి చూస్తే ఆక్రమిత కాశ్మీర్‌లో కార్యకలాపాల ద్వారా ఇపుడు కాశ్మీర్‌వైపు పాకిస్థాన్ ఫోకస్ పెంచిందని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఇరుదేశాల మధ్య కనీసం మాటలు కూడా లేనిస్థాయిలో ఆదేశమంత్రి భారత్ పర్యటనలో అయినా కనీసం రెండుదేశాలమధ్య దౌత్య, వాణిజ్య సంబంధాలు పెంచుకునే ప్రయత్నాలు కూడా కనీసం జరగలేదనిపిస్తోంది. అసలు పాక్‌మంత్రి ఎప్పుడూ కూడా కాశ్మీర్ పాకిస్థాన్‌లో అంతర్భాగమని ఎప్పటికైనా సాధిస్తామని చేసిన ప్రకటనలు కూడా ఈసందర్భంగా గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. ఐక్యరాజ్యసమితిలో నిత్యం కాశ్మీర్ పైనే గళం విప్పి భంగపడుతున్న పొరుగుదేశం ఇపుడు ఎస్‌సిఒ సదస్సులో కూడా తన హుందాతనాన్ని కాపాడుకోలేకపోయిందని చెప్పవచ్చు.

> రాజకీయం అనేది గొప్పకళ. పేదల నుండి ఓట్లు, సంపన్నుల నుండి నోట్లు తీసుకొని ఒకరి నుంచి మరొకరిని రక్షిస్తామని చెప్పడమే రాజకీయం.



ఆస్కార్ అమెరింగల్

> రాజనీతిజ్ఞుడు తాను ప్రభుత్వానికి చెందిన వాడినని అనుకుంటే రాజకీయవేత్త ప్రభుత్వమే తనది అని అనుకుంటాడు.



డబ్ల్యు.ఆర్.ఆల్జర్

# రైతు కంట నీరు దేశానికి అరిష్టం

**దేశంలో రైతులు లేనిదే పంటలు లేవు. ఏ రంగంలో అభివృద్ధికైనా వ్యవసాయ పంటలే ఆధారం. ఒకవైపు చైనాను అధిగమించి ప్రపంచంలో అధిక జనాభా గల దేశంగా భారతదేశం పేరుపొందింది. మరోవైపు పట్టణీ కరణ వల్ల పారిశ్రామిక అవసరాలకు వ్యవసాయ భూములు తరిగి పోతున్నాయి. రియల్ ఎస్టేట్ బిజినెస్ బాగా పెరిగింది. రైతులకు వ్యవ సాయం చేయడానికి భూమిలేదు. ఉన్నా వివిధ కారణాల వల్ల పంట దిగుబడి తగ్గింది. పండించిన పంటకు కనీస మద్దతు ధర లభించడం లేదు. ఆహార కొరత ఏర్పడితే 145 కోట్ల జనాభా పోషణ దుర్భరమవుతుంది. ఈ విపత్కర పరిస్థితులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుచూపుతో వ్యవ హరించి ఆహారసమస్యలు తలెత్తకుండా చూడాలి.**

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

మనదేశంలో గ్రామీణ పేదల అభ్యున్నతికి భూమి యాజమాన్యం కీలకం. బ్రిటిష్ వలసవాదం నుండి స్వాతంత్ర్యం పొందిన డెబ్బై సంవత్సరాల తరువాత కూడా ధనిక భూస్వామ్యవర్గాలు విస్తారమైన భూమిని ఆక్రమించగా 80 శాతం మంది రైతులు, వ్యవసాయ కౌలుదార్లు కొద్దిపాటి భూమిని మాత్రమే కలిగిఉన్నారు. పేదరిక నిర్మూలన ప్రక్రియలో వ్యవసాయోత్పత్తి అలాగే ఉత్పాదకతను గుణాత్మకంగా, పరిమాణాత్మకంగా పెంచడంలో భూమిలేని పరిస్థితి వారికి ప్రధాన అడ్డంకి. తర్వాత వచ్చిన ప్రభుత్వాలు అమలును సౌకర్యవంతంగా విస్మరించి భూ సంస్కరణల అజెండాను కూడా తారుమారు చేశాయి. నయా ఉదారవాద ఆర్థిక సంస్కరణలు భూమిని, ఆహారాన్ని అమ్ముకోదగిన వస్తువులుగా మార్చడానికి తోడ్పడ్డాయి. దక్షిణాసియాలో మిలియన్ల మంది పేద రైతులనూ భూమిలేని గ్రామీణ పేదలను దూరం చేశాయి. మనదేశంలో స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే, జమీందారీ వ్యవస్థను రద్దు చేశారు. రైతులకు భూమిని పంపిణీ చేయాలనే ఉద్దేశ్యంతో భూ సంస్కరణలు ప్రతిపాదించారు. భూమి లేని వారికి కొంత భూమిని అందించి చిన్న రైతులుగా మార్చడమే అసలు ఉద్దేశం. కానీ ఇది మన దేశమంతటా విజయవంతంగా అమలు కాలేదు. చాలా తక్కువ పరిమాణంలో భూమి ఉన్న రైతులు దానిని లాభదాయకంగా ఉపయోగించలేని పరిస్థితుల్లో వాటిని వేగంగా కోల్పోతున్నారు. 1960వ దశకం చివరిలో హరిత విప్లవం, ఆహారోత్పత్తిని పెంచింది. అయితే గ్రామాల్లో చిన్న, సన్నకారు రైతులు అలాగే ధనిక భూస్వాముల మధ్య అసమానతలు కూడా పెంచింది. దేశంలో భూ సంస్కరణల ఫలితాలు వేగంగా తిరోగమిస్తున్నాయి. భూస్వామ్య దోపిడీకి, బ్రిటిష్ వలసవాదులకు వ్యతిరేకంగా కార్మికవర్గంతో కలిసి పోరాడిన రైతాంగానికి చాలా ద్రోహం జరిగింది. 1950 ప్రారంభంలో తెలంగాణ (పశ్చిమ బెంగాల్)లో భూ యాజమాన్యంలోని అసమాన భూపోరాటాలు సమగ్రంగా అలాగే ప్రజానుకూలమైనవి కానందు వల్ల వాటి అమలు బలహీనంగా, టోకెన్ పంపిణీకి దారితీసింది. చివరిగా గ్రామాల్లో భూమి యాజమాన్యం నిర్మాణంలో గణనీయంగా మార్పుఏమీ జరగలేదు. అధిక మొత్తంలో భూమి ధనిక రైతాంగం, మధ్య తరగతి రైతు వర్గాల చేతుల్లోనే ఉండిపోయింది. వెనుకబడిన దళిత, నిమ్నవర్గాలకు చెందిన చిన్న పాటిరైతులకు కొద్దిపాటి భాగం మాత్రమే అందుబాటులోకి వచ్చింది. అసలు సెంటు వ్యవసాయ భూమిలేని వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. కాలక్రమంలో ప్రభుత్వం చేపట్టిన భూ సంస్కరణల వైఫల్యంతో మిగులు భూములు ప్రభుత్వం జప్తు చేసింది. సాగు భూమిలో కేవలం 2.1 శాతం భూమి మాత్రమే అతి తక్కువగా పేదలకు పంపిణీచేశారు. చాలా భూమి పెద్దమొత్తంలో ధనిక రైతుల ఆధీనంలో కొనసాగుతుంది. కొన్నిచోట్ల చట్టవిరుద్ధంగా అధికార ప్రతిష్టంభనలో భాగంగా కోర్టు వివాదాల్లో చిక్కుకొని అపరిష్కృతంగా మిగిలిపోయింది. చట్టపరంగా వివాదాలులేని మిగులు భూములను, భూమిలేని రైతులకు పంపిణీ చేయాలన్న ఆలోచనే నెరవేరలేదు. నేషనల్ శాంపిల్ సర్వే, 2020 ప్రకారం చిన్న, సన్నకారు రైతులకు భూస్వాములకు చెందిన దాదాపు పదిలక్షలఎకరాల భూమిలో 84.2శాతం భూమిలేని పేదలకు పంపిణీ చేయాలని, ఆయా రాష్ట్రాల్లో 1960-70లలో అఖిల భారత కిసాన్‌సభ పోరాటాలు చేసింది. అలాగే ఈ సమస్యను భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ భూ సంస్కరణలను ప్రధాన ఎజెండాగా మళ్లీ ప్రధాన స్రవంతిలోకి తీసుకువచ్చింది. ఈపోరాటాల కారణంగా భారతప్రభుత్వం, వివిధ రాష్ట్రప్రభుత్వాలు భూ సంస్కరణల అమలును పునఃపరిశీలించవలసి వచ్చింది. ఫలితంగా కొన్ని రాష్ట్రాల్లో చట్టాలు చేశారు. భూపరిమితి చట్టంచేశారు. మరికొంత భూమి భూస్వాముల నుండి జప్తు కూడా చేశారు. ముఖ్యంగా వివిధ రాష్ట్రాల్లో పేదరికం, నిరుద్యోగం అధికంగాఉన్న గ్రామాల్లో భూమి పంపిణీ సమస్య ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉంది. 2020 నాటికి చిన్న, సన్నకారు రైతులు 84.2 శాతం మంది రైతులు రెండు హెక్టార్ల కంటే తక్కువ భూమినే కలిగి ఉన్నారు. చిన్న, సన్నకారు



రైతులు కలిసి సొంతంగా సాగు చేసుకుంటున్నారు. పంట విస్తీర్ణంలో 47.3శాతం మాత్రమే మిగిలిన 52.7 శాతం పెద్ద, మధ్య తరగతి వర్గాల రైతుల వద్ద ఉండిపోయింది. తెలంగాణలో 1973 భూసంస్కరణల చట్టం వ్యవసాయ హోల్డింగ్స్‌పై సీలింగ్ నిబంధనల ప్రకారం అమలు చేశారు. 2.0హెక్టార్ల కంటే తక్కువ భూమిని కలిగి ఉండి మొత్తం రైతుల జనాభాలో 13.8 శాతం ఉన్నారు. భూమి కలిగిన ధనికరైతులు 47.3 శాతం కలిగి ఉన్నారు. పంట భూమి పంపిణీలో వివిధరాష్ట్రాలలో భూయాజమాన్య నిర్మాణంలో కూడా భారీ వ్యత్యాసం ఉంది. పంజాబ్, బీహార్‌లలో 80 శాతం భూమి కేవలం 10 శాతం ధనిక భూస్వాముల ఆధీనంలో ఉంది. అయితే తెలంగాణ, రాజస్థాన్, కర్ణాటకలలో 55 శాతం వ్యవసాయ భూమి 10శాతం ధనికుల ఆధీనంలోఉంది. భారతదేశంలో కేవలం 4.9శాతం మందిరైతులు 32శాతం వ్యవసాయ భూమిని నియంత్రిస్తున్నారు. ఒక పెద్దరైతు చిన్నపాటి రైతు కంటే 45 రెట్లు ఎక్కువ భూమిని కలిగి ఉన్నారు. నాలుగు మిలియన్ల ప్రజలు లేదా 56.4 శాతం గ్రామీణ కుటుంబాలు భూమిలేనివారుగా మిగిలిపోయారు. మొత్తం నికరపంట విస్తీర్ణంలో దాదాపు 82 శాతం సారవంతమైన, నీటిపారుదల భూమి అగ్రశ్రేణిధనిక రైతుల స్వాధీనంలో ఉంది. దేశంలో చిన్న, సన్నకారు రైతుల వద్ద ఉన్న భూమి తక్కువ సారవంతమైన, ఎక్కువగా వర్షాధార సాగు భూమిగా ఉంది. చాలా మంది రైతులు తమ భూమిని కోల్పోవడంతో వ్యవసాయ కూలీలుగా మారుతున్నారు. చిన్న, మధ్యతరహా రైతులు తమ భూమిని కోల్పోవడానికి గల కారణాలలో సాగుఖర్చు పెరగడం ముఖ్యమైనది. రసాయన ఎరువులు, డీజిల్ విత్తనాల అధిక ధరలు రైతులు భరించలేకపోవడం. మార్కెట్లో దోపిడీ, పెద్ద అగ్రి బిజినెస్ కార్పొరేషన్ల ద్వారా చిన్న రైతులు ఎక్కువగా దోపిడీకి గురవుతున్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం విధానాల వల్ల, కనీస మద్దతు ధర లభించకపోవడం, మార్కెట్‌లో వ్యవసాయక ఉత్పత్తులకు విలువ లేకపోవడంతో చిన్న, సన్నకారురైతులు గ్రామీణ రుణ భారానికి గురయ్యారు. చిన్నరైతులను స్థానభ్రంశం చేసి కార్పొరేట్ యాజమాన్యానికి భూమిని అప్పగించడానికి కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూర్చడానికి భూ సంస్కరణల నమూనాను పూర్తిగా తారుమారు చేయబడింది. రైతుల ఆదాయం 2018-19లో వ్యవసాయ కుటుంబాల సగటు నెలవారీ నికరఆదాయం రూ.8,337. కానీ వ్యవసాయ కుటుంబాల నెలవారీ ఆదాయంలో దాదాపుసగం ఇతర రంగాలలో, వ్యవసాయ కూలీలుగా సంపాదించినవి. కూలీ ఆదాయం పంటల సాగు నుండి కాకుండా కూలీ పని, పాడి పశువులు, కోళ్ల పెంపకం ద్వారా సంపాదించినందున ఇది పెద్ద మార్పు కనపడుతుంది. ఒకహెక్టారు కంటే తక్కువ భూమి ఉన్న వ్యవసాయ కుటుంబాలకు బయటి పంటలసాగు ప్రధాన వనరుగా మారింది. ఆదాయ నష్టం, విద్యావైద్య ఖర్చుల భారంతో రైతులు అప్పులపాలై తమ భూములను తక్కువ ధరలకే అమ్ముకుంటున్నారు. ఈభూమిని రియల్‌ఎస్టేట్ లాబీలు లేదా పెద్ద సంస్థలు లేదా ధనిక భూస్వాములు స్వాధీనం చేసుకుంటున్నారు. రైతుల కౌలుదారుల సంఖ్యపెరగడం సాగుకు అధికఖర్చులు కావడం పంటలకు కనీస మద్దతు ధర లభించకపోవడంతో రైతులు భూములు కోల్పోవడానికి, రైతులు పేదలుగా మారడానికి ప్రధాన కారణాలు. భారతదేశంలో 2001 జనాభా లెక్కల ప్రకారం 127.3 మిలియన్ల భూమిని కలిగి ఉన్న రైతులున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో భూమిని కలిగిఉన్న రైతులసంఖ్య 8.6 మిలియన్లు తగ్గింది. భూమిలేని, చిన్న రైతులు కౌలు రైతులుగా మారారు. తెలంగాణ, గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాల్లో దాదాపు 40 శాతం వరకు ఇదే పరిస్థితులలో ఉన్నారు. పశ్చిమబెంగాల్, కేరళ, త్రిపుర, జమ్మూకాశ్మీర్ రాష్ట్రాల్లో భూమి పంపిణీ జరిగింది. దేశవ్యాప్తంగా వామపక్షాలు చేసిన భూ ఆక్ర మణ పోరాటాలతర్వాత ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్, త్రిపుర, పంజాబ్, తమిళనాడులలో రాష్ట్రప్రభుత్వాలు భూ సంస్కరణలను అమలు చేశాయి. భారతదేశం అంతటా 68.72 లక్షల ఎకరాల భూమి సీలింగ్ మిగులుగా ప్రకటించబడింది. ఇందులో 60.27 లక్షల ఎకరాలు ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోగా, 2006 వరకు 48.99 లక్షల ఎకరాలనుపంపిణీ చేశారు. దేశంలో రైతులు లేనిదే పంటలు లేవు. ఏ రంగంలో అభివృద్ధికైనా వ్యవసాయ పంటలే ఆధారం. ఒకవైపు చైనాను అధిగమించి ప్రపంచంలో అధిక జనాభా గల దేశంగా భారతదేశం పేరుపొందింది. మరోవైపు పట్టణీకరణ వల్ల పారిశ్రామిక అవసరాలకు వ్యవసాయ భూములు తరిగిపోతున్నాయి. రియల్ ఎస్టేట్ బిజినెస్ బాగా పెరిగింది. రైతులకు వ్యవ సాయం చేయడానికి భూమిలేదు. ఉన్నా వివిధ కారణాల వల్ల పంట దిగుబడి తగ్గింది. పండించిన పంటకు కనీస మద్దతు ధర లభించడం లేదు. ఆహార కొరత ఏర్పడితే 145 కోట్ల జనాభా పోషణ దుర్భరమవుతుంది. ఈ విపత్కర పరిస్థితులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుచూపుతో వ్యవహరించి ఆహారసమస్యలు తలెత్తకుండా చూడాలి. ●

# రిజర్వేషన్లలో బిసిల వెనుకబాటు

దుంద్ర కుమారస్వామి

భారతదేశ జనాభాలో సింహభాగం ఉన్న వెనుకబడిన తరగతులు కేంద్ర విధానాలతో ఇంకావెనుకబాటుతనం నుంచి విముక్తులు కాలేకపోతున్నారు. కేంద్రంలో ఎన్ని ప్రభుత్వాలు మరినా ప్రజల తలరాతలలో మార్పు రాకపోవడం ఇది భారతదేశ ప్రజల కర్మ. వెనుకబడిన తరగతుల ప్రజలు కోరుకున్నంత శాతం రిజర్వేషన్స్ ఇంకా ఇవ్వలేదు. ఆ డిమాండ్లను నెరవేర్చుకోవడం కోసం ఎన్నో సంఘాలు ముందుకు వచ్చాయి. ఎన్నో సంఘాలు ఉద్యమబాటలో నడుస్తూ ఉండడం కూడా మంచి పరిణామం. సమాజంలో వ్యాపార, ఉపాధి రంగాల్లో బిసిల శక్తిని తక్కువ చేసి చూడకూడదు. దేశ భవిష్యత్తుకు బీసీలే మూలకారణమని కూడా కేంద్ర ప్రభుత్వాలు గమనించాలి. ఏరంగంలో అయినా బిసిలు రాణిస్తూ ఉన్నారు. కానీ చాలా వరకు ప్రజలు ఇంకా వెనుకబడే ఉన్నారు. గుంపులో గోవిందయ్యల్లా నిస్తేజంగా బీసీలు ఉండటానికి కేంద్రవిధానాలేమూలం. బీసీల అభివృద్ధికి తెలంగాణ లాంటి రాష్ట్రాలు ముందుకు వచ్చినా కేంద్ర ప్రభుత్వం దెబ్బకు వెనక్కు వెళ్లకతప్పడం లేదు. బీసీలకు రాజ్యాధికారం లక్ష్యందిశగా పయనం సాగుతున్నా ఆలక్ష్యం దూరం పెరుగుతూనే వస్తోంది. సమాజ ప్రగతి రథపగ్గాలు పట్టే సత్తా బీసీలకు ఉన్నా వారికి తెలియకుండానే ఆ పగ్గాలను కొన్ని శక్తులు లాక్కుంటూవస్తున్నాయి. రాజ్యాధికారం వారు అనుభవిస్తూ బీసీలను పల్లకీ మోయడానికి ఉపయోగిస్తూ వస్తున్నారు. ఒక పథకం ప్రకారం అగ్రకులాల పెద్దలు బీసీలను తొక్కేస్తూ వస్తున్నారు. బీసీలందరూ కలిస్తేనే అనుకున్నది సాధిస్తాం. రాజ్యాధికారాన్ని సొంతం చేసుకోగలుగుతామనే సత్యాన్ని ఎప్పుడూ తెలుసుకుంటారో ఎప్పుడు ఐక్యంగా ముందుకు వస్తారో. బీసీలు తమ హక్కుల సాధన, రాజ్యాధికారం కోసం ఉద్యమిస్తున్నారు. అయితే కొంతవరకే ముందుకువచ్చి ఆగిపోతూ ఉన్నారు. కొన్ని వృత్తుల వారు లేదా కొన్ని రంగాలకు చెందిన వారికే బీసీ హక్కుల సాధన అవసరమా? అలా అనుకోకూడదు తెగించి ముందుకు రావాలి. అందరూ కలిసి ఓ గొడుగు కిందకు వస్తే ఎలాంటి శక్తినైనా ఎదిరించగలిగే సత్తా ఉన్నట్లే. ఇక పొలిటికల్ పార్టీలు ఓట్ల కోసం మాత్రమే బీసీలతో ఆడుకోకూడదు. వాడుకోకూడదు. బీసీల కోసం ఒక ఐక్యకార్యాచరణ సమితిని రూపొందించడానికి అన్నిసంఘాలు కలిసి ముందుకు రావాలి. బీసీల హక్కుల గురించిన అవగాహన క్షేత్రస్థాయికి వెళ్లాలి. క్షేత్రస్థాయిలో ప్రతి బిసి కుటుంబానికి బిసిరిజర్వేషన్లు హక్కుల గురించి అవగాహన కల్పించడమే ఒక ఉద్యమంగా ముందుకు సాగాలి. పట్టణాల్లోనే కాదు గ్రామాలలో కూడా బిసి ప్రజలలో రాజ్యాధికార ఆకాంక్షను రగల్చాలి. అందుకు తగ్గట్టుగా వాళ్లను ఉద్యమానికి సిద్ధం చేయాలి. ఈ ఉద్యమంలో బీసీలలో ప్రతి కులం, ప్రతి రంగానికి చెందిన వారు సారథులుగా ఉన్నప్పుడు బీసీల హక్కుల సాధన, ఆశయాలు సాకారమయి తీరుతుంది. స్థానిక పంచాయతీ ఎన్నికలలో రిజర్వేషన్లు కల్పించాలి. కేంద్ర ప్రభుత్వం వెంటనే కులగణన చేయాలి. బిసి కుల జనగణన జరిగి జనాభాపరంగా రిజర్వేషన్లు పెరిగితే బీసీలకు న్యాయం జరుగుతుంది. బీసీ కులగణన, రిజర్వేషన్ పరిధి పెంపుపైకేంద్ర ప్రభుత్వాలు ఆలోచించాలి. బీసీల్లో చైతన్యం వచ్చింది. మెజార్టీ ఓటర్లయిన బీసీలు కలిస్తే ఏపార్టీ అయినా గెలుస్తుంది. ఏ పార్టీనైనా గద్దె దించేసత్తా ఉంటుంది. బిసి జనాభా ప్రకారం అవకాశాల కోసం పోరాటం సాగుతూనేఉండాలి. కులాల వారి లెక్కలు తీయాలని కేంద్రప్రభుత్వాన్ని అన్ని పార్టీలు మొత్తుకుంటున్నాయి. కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేయకుండా బిసి వ్యతిరేక వైఖరి అవలంభించడం మానుకోవాలి. కేంద్రప్రభుత్వం దిగిరాకపోతే బిసినేతలు పార్లమెంటు సమావేశాలను బహిష్కరించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగం కల్పించిన సదుపాయాలకోసం కులగణన అవసరముంది. కులగణనతో ఒక్కోకులం జనాభా, సాంఘిక ఆర్థిక రాజకీయ వివరాలు సేకరించివారి కులాలకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించేఅవకాశం ఉంటుంది. అలా చేస్తే బీసీల అభివృద్ధికి బాటలు వేసినవారవుతారు. ●

# ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్‌పరం చేయొద్దు!

దండంరాజు రాంచందర్‌రావు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రభుత్వరంగాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్ సంస్థలకు దారులు తెరుస్తూ తద్వారా సంక్షేమ రాజ్యం స్థాపించవచ్చునని ఆలోచనలో ఉన్నది. ఆత్మనిర్భర్ భారత్ ద్వారా ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించడం, కొత్త కొత్త విధానాలను అనుసరించడం ద్వారా ప్రైవేట్ రంగాలకు దారులు వేస్తున్నది. రాజకీయాలు, ఆర్థికాంశాలు ఎప్పటికీ విడదీయలేవు. ఇది ఏ దేశమైనా స్వభావం, స్వభావాన్ని నిర్ణయించి బహిర్గతం చేసే రాజకీయ ఆర్థిక వ్యవస్థ. బ్యాంకుల ప్రైవేటీకరణ ప్రణాళిక అమలు కోసం ప్రభుత్వం భారతీయ రిజర్వుబ్యాంకుతో కలిసి పనిచేస్తుందని ఆర్థిక మంత్రి ప్రకటన ప్రభుత్వరంగ బ్యాంకులను ప్రైవేట్ చేతులకు అప్పగించాలనే ప్రభుత్వం మరోసంకల్పం. ఇది భారతదేశాన్ని బ్యాంకు జాతీయీకరణకు కాలానికి ముందు తీసుకెళ్తుంది. అసమానత, పేదరికం, సంపద, ఉత్పత్తి సాధనాల కేంద్రీకరణను కొంత మంది చేతుల్లోకి తీసుకువెళుతుంది. 2014 నుండి ఆర్థికవ్యవస్థ బాగా క్షీణించడం, దాని మూలాలు దారుణంగా బలహీనపడడం, ఆర్థిక వ్యవస్థను ప్రైవేటీకరించే ఆత్మహత్యా విధానం, స్వావలంబన భారతదేశ ఆవిర్భావానికి అపారమైన దోహదపడిన ఘనత కలిగిన వ్యూహాత్మక, ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేయడం ద్వారా ఈ ప్రక్రియ మరింత వేగవంతంగా జరుగుతుంది. ప్రభుత్వరంగాన్ని పణంగా పెట్టి ప్రైవేట్, కార్పొరేట్ రంగాలను బలోపేతం చేసేందుకు ఇటువంటి చర్యలవల్ల ప్రజలకు ఎలాంటి ఉపయోగం ఉండవు. ఆర్థికవ్యవస్థ, సమాజంపై ఇటువంటి విధానాల ప్రతికూల పరిణామాలు ఇప్పటికే తీవ్రంగా ఉన్నాయి. మార్కెట్ శక్తులు, ప్రైవేట్ రంగం, కార్పొరేట్లకు మరింత స్థలాన్ని అందించడం ద్వారా భారత పౌరులకు సామాజిక, ఆర్థిక న్యాయం ప్రమాదంలో పడింది. రైల్వేలు, బ్యాంకులు, నవరత్న కంపెనీలతో కూడిన ప్రభుత్వరంగ సంస్థలను ప్రభావితం చేస్తున్న మోడీ పాలన దూకుడు ప్రైవేటీకరణ ప్రక్రియ రాజ్యాంగం కల్పించిన సామాజిక, ఆర్థిక న్యాయాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నది. మనదేశం విషయంలో ముఖ్యంగా ఆందోళన కలిగించే విషయమేమిటంటే కులం, మతం, ప్రాంతం, లింగం వంటి వాటితో ఇప్పటికే చీలిపోయిన సమాజానికి ఆర్థిక అసమానతలు మరింత జోడించబడుతున్నాయని కొందరు విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు. ప్రైవేటీకరణ అనేది రిజర్వేషన్ విధానంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. ఇది ఎస్సీ, ఎస్టీలు, ఒబిసిలు, వికలాంగులకు ప్రభుత్వరంగంలో ఉపాధి, విద్యను పొందకుండా చేస్తుంది. ప్రైవేట్



రంగంలో రిజర్వేషన్లు కల్పించే చట్టం లేదు. ఇది రాజ్యాంగం నిర్ణయించిన చర్యలకు స్వస్తి పలికి సామాజిక న్యాయానికి ముగింపు పలికే ప్రయత్నం. ప్రైవేటీకరణపై ఆధారపడిన ఆర్థిక ప్రక్రియ ప్రస్తుత లోపాలను, కులం, పితృస్వామ్యం, లింగం వంటి అసమానతల నిర్మాణాత్మక రూపాలను తీవ్రతరం చేసే సంక్షోభాలను సృష్టిస్తుంది. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, 2008 ఆర్థిక సంక్షోభం నుండి రక్షింపబడటానికి కారణం అది పూర్తిగా ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్‌పరం కావడంవల్లనే. ప్రభుత్వరంగసంస్థలు, బ్యాంకులను ప్రైవేటీకరించడం ద్వారా మోడీ పాలన భారతదేశాన్ని జాతీయ, ప్రపంచ పరిణామాల బహుళ సంక్షోభాలకు మరింత హానిచేస్తున్నది. ఇది ఆర్థికవ్యవస్థ, సమాజం, రాజకీయాల విస్తృత స్థాయిలలో సంక్షోభాలను తీవ్రతరంచేస్తుంది. భారతదేశాన్నిప్రపంచ శక్తుల నియంత్రణకు సులభమైన లక్ష్యంగా చేస్తుంది. భారతదేశం తన ఆర్థిక పరపతిని కోల్పోతుంది. విస్తారమైన ప్రజలు మరింత పేదరికం, తీవ్రమైన కష్టనష్టాలను ప్రజలు ఎదుర్కోవలసి వస్తుంది. అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన ఆర్థికవేత్త జోసెఫ్ స్టిగ్లిట్జ్ భారతదేశంలోని ప్రభుత్వరంగ బ్యాంకులను నియంత్రించే నియంత్రణ యంత్రాంగాలు కొన్ని అభివృద్ధి చెందినదేశాలను ముంచెత్తిన అనేక సంక్షోభాల నుండి దేశాన్ని స్వేచ్ఛగా ఉంచడంలో ప్రయోజనకరమైన ప్రభావాలను కలిగి ఉన్నాయని చెప్పారు. కేంద్రం పాలన ఉద్దేశపూర్వకంగా ఇటువంటి వివేకవంతమైన పరిశీలనలను విస్మరించి, విధానపరమైన చర్యలతో ముందుకు సాగుతోంది. ఇది భారత ఆర్థికవ్యవస్థను కుంగదీసింది. ప్రజలకు మొత్తం సమాజానికి కీడు చేసే పరిణామాలకు దారితీస్తుంది. ప్రపంచవ్యాప్తంగా కోవిడ్ మహమ్మారి సమయంలో ప్రభుత్వరంగ ఆస్పత్రులు, ఆరోగ్య రంగంతోసహా ప్రభుత్వరంగంలోని సంస్థలు అత్యంత తక్కువ ఖర్చుతో ప్రజలను రక్షించడానికి ముందుకు వస్తాయని విధాన రూపకర్తలు ఆలోచన చేశారు. ప్రభుత్వరంగం దేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషించింది. ప్రభుత్వరంగాన్ని బలోపేతం చేయడానికి బదులు, దానిని నిర్వీర్యం చేసే ఘోరమైన తప్పిదానికి కేంద్రం పాల్పడుతోంది. ఇది మొత్తం దేశానికి ప్రాణాంతకం. గ్రామీణ, పట్టణ ప్రాంత శ్రామిక ప్రజలు కేంద్రపాలన కొనసాగింపునకు బలమైన ప్రతిఘటనను ఏర్పాటు చేయాలి. ఆర్థిక, సామాజిక న్యాయానికి భరోసా ఇచ్చే సంక్షేమ రాష్ట్రంగా కొనసాగడానికి భారతదేశాన్ని రక్షించాలి. రాజ్యాంగాన్ని, దేశాన్ని కాపాడేందుకు సైద్ధాంతిక రాజకీయ నిబద్ధత కలిగిన రాజకీయ పార్టీలు ఏకతాటి పైకి వచ్చి దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలను నిర్మించాలి. దేశాన్ని పెట్టుబడి ప్రైవేట్‌దారుల నుండి రక్షించుటకు స్వచ్ఛంద సంస్థలు, సామాజికవేత్తలు ఆర్థికరంగ నిపుణులు రాజకీయ నాయకులు ఏకమై ప్రభుత్వరంగం ప్రైవేట్‌పరం కాకుండా అడ్డుకోవాలి. ●

# ప్రజావాక్కు

## రైతులను ఆదుకోవాలి

రాష్ట్రవ్యాప్తంగా గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలు, వడగళ్ల వాన వల్ల అన్ని గ్రామాలలో వడగళ్లవానతో కోట్లాది రూపాయల నష్టం జరిగింది. కోతకి వచ్చిన మామిడి, మిర్చి, పత్తి, అరటి పండ్లతోటలు పూర్తిగాదెబ్బతిన్నాయి. అకాల వర్షాల వల్ల అపార నష్టాన్ని కలిగించింది. మిరప, వరి, మొక్కజొన్న, మామిడి, టమాటో, వరి, కూరగాయలు వంటి పంటలతోపాటు కొన్ని చోట్ల ఇండ్లు దెబ్బతిన్నాయి. పిడుగుపాటుకు సుమారు 13 దుక్కిటెద్దులు మరణించాయి. నష్టపోయిన రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. అధికారులు పంట నష్టాల అంచనా వేయాలి. వ్యవసాయ, రెవెన్యూ వంటి శాఖల అధికారులు సర్వే నిర్వహించి, పంటనష్టాలు అంచనాలు తేలిన తర్వాత పరిహారం అందించే విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి.

-కె. సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## ఇసుక అక్రమాలు!

రాష్ట్రంలో ఇసుకసరఫరాపై అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పాలకుల ఆర్భాటప్రచారం శృతి మించిపోయింది. అంతా పాదర్శకం, అవకతవకల్లేవు. అందరికీ అందుబాటులో ఇసుక అంటూ వారం వారం చిట్‌ఫండ్ కంపెనీ లెక్కన ప్రకటనలు గుప్పిస్తున్నారు. అయితే గత తొమ్మిది నెలలుగా ఇసుక డబ్బు ప్రభుత్వ ఖజానాకు చేరని వైనం పత్రికల్లో వచ్చింది. దీనిపై పాలకుల్లో ఉలుకూ లపలుకూ లేదు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా నదీగర్భాల నుంచి అర్ధరాత్రి అక్రమ తవ్వకాలు యధేచ్ఛగా కొనసాగుతున్నాయి. పాలకపార్టీలోనే ఈ అక్రమ దందాల్లో కొట్లాటలు నిత్యంపత్రికల్లో చూస్తున్నాం. ఇసుక అక్రమ లావాదేవీల్లోచిక్కుకొని ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్న వార్తలు వెలుగుచూస్తున్నాయి. గత ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేసిన పెద్దలు ప్రస్తుత దుస్థితిపై పెదవి విప్పాలి.

-ఉప్పలపాటిరాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

## కలుషితం అవుతున్న జలాలు

దేశంలో చాలా ప్రాంతాల్లో మానవ వ్యర్థాలను మురుగు కాలువల్లోకి వదులుతున్నారు. దానివల్ల అనేక ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతున్నాయి. ఇప్పుడు అందుబాటులోకి వస్తున్న ఆధునికసాంకేతికతతో వ్యర్థాల తొలగింపునకు మెరుగైన యంత్రాలను వాడేలా ప్రణాళికలను సిద్ధం చేయాలి. మురుగునీరు, ఇతర వ్యర్థాలు ఉత్పత్తి అయ్యే ప్రదేశంలోనే వాటిని సురక్షితంగా భూమిలోకి పంపించే పద్ధతులను ప్రోత్సహించాలి. అందుకోసం ప్రత్యేక గుంతలు, మురుగునీటి శుద్ధి వ్యవస్థలను ఏర్పాటు చేసుకునేలా చూడాలి.

-జి.నవీన్‌కుమార్, హైదరాబాద్

## జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి

రాష్ట్ర హైకోర్టులోనే కాకుండా లోకాయుక్త వద్దకు వేల కొలది ఫిర్యాదులు పరిష్కారం కోసం వస్తున్నాయి. పరిస్థితి తీవ్రతను గుర్తించి ప్రజల సౌలభ్యం కోసం రాష్ట్ర లోకాయుక్త కర్నూల్‌తో పాటు విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో లోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అయితే 15 నెలలుగడిచినా ప్రభుత్వం జోనల్ కార్యాలయాల ఏర్పాటు చేయలేదు. ఆదిశగా ప్రయత్నాలు కూడా లేవు. పాలనా వికేంద్రీకరణ ద్వారా అభివృద్ధి సాధ్యమని చెబుతున్న పాలకులులోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఎందుకు ఏర్పాటు చేయడం లేదు. అలాగే లోకాయుక్త కార్యాలయంలో దాదాపు 70పోస్టులు భర్తీచేయాల్సి ఉన్నా గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. రాష్ట్ర రాజధాని విషయం వివాదాస్పదం చేసినప్రభుత్వం కార్యాలయం నిర్వహణ గాలికి వదిలేయడం పాలకుల చిత్తశుద్ధికి అద్దంపడుతున్నది.

-కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

## ప్రభుత్వ విద్యపై నిర్లక్ష్యమెందుకు?

ప్రాథమిక విద్యారంగాన్ని సముద్ధరించాలన్న సంకల్పం రెండు తెలుగు రాష్ట్రప్రభుత్వాల నుంచి గట్టిగా వినవస్తున్నా, ప్రభుత్వ పాఠశాలలో దశాబ్దాలతరబడి తిష్ట వేసిన మౌలిక సమస్యలు ఈ యేడాది వెంటాడుతున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా 28 లక్షలమంది, ఆంధ్రప్రదేశ్‌లో 37లక్షలమంది విద్యనభ్యసిస్తున్నారు. ఎప్పటిలాగే ఈ చదువులు వానాకాలం చదువులుగా సాగుతున్నాయనడంలో సందేహంలేదు. ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయ శిక్షణను మెరుగు పర్చడం, పిల్లల్ని కేంద్రీకృత బోధనవైపు మళ్లించడంలో సంస్థా గత లోపాలు అనేకం. ప్రైవేట్ పాఠశాలల్లో నాల్గవ వంతు సీట్లను పేద పిల్లల కోసం కేటాయించాలనే నిబంధన అమలు కావడం లేదు. ఆఖరుకు పేదపిల్లల కోసం ప్రవేశపెట్టిన మధ్యాహ్నభోజన పథకం కూడా లోపభూయిష్టంగా అమలవుతోంది.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

## మరమ్మతులు చేపట్టాలి

శ్రీకాకుళంజిల్లా మత్స్యలేశంలో బ్రిటిష్ హయాంలో నిర్మించిన ఆర్‌అండ్‌బి బంగ్లా శిథిలావస్థకుచేరింది. గతంలో ఇక్కడ బీచ్‌ను సందర్శించేందుకు వచ్చేపర్యాటకులు, అధికారులు, ప్రజాప్రతినిధులుఈబంగ్లాలో కొద్దిసేపు విశ్రాంతి తీసుకొనేవారు. తర్వాత కాలంలో పర్యాటకాభివృద్ధిలో భాగంగా బీచ్‌లో ప్రభుత్వం గెస్ట్ హౌస్ నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ రహదారి బంగ్లాను వదిలేయడంతో శిథిలావస్థకు చేరుకుంది.

-ఎన్.రమణ, శ్రీకాకుళం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## మీడియా సంస్థల తీరు మారాలి - మేయర్ గంగాడ సుజాత

**ఒంగోలు కార్పొరేషన్, మే 7, ప్రభాతవార్త**



కొన్ని మీడియా సంస్థలు తీరు మార్చుకోవాలని మేయర్ గంగాడ సుజాత హితవు పలికారు. కార్పొరేషన్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వేసవిలో నగర ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు కార్పొరేషన్ తరుపున నగరంలో నాలుగు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొత్తకాంట్రాక్టర్ పొరపాటు వల్ల ప్లెక్సీలో ముఖ్యమంత్రి ఫొటో మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ఫొటో లేకపోవడంతో అవి చూసుకోకుండా ప్లెక్సీలను ఏర్పాటు చేయడంతో కార్పొరేషన్ అధికారులు గమణించి ముఖ్యమంత్రి ఫొటో మంత్రి ఫొటో ఉండాలని కాంట్రాక్టర్‌కు వెంటనే ఆదేశించడంతో గంట వ్యవధిలోనే ప్లెక్సీలను మార్చడం జరిగిందని, ఈ లోపల ఏదో జరిగిపోయిందని కొన్ని మీడియా సంస్థలు బాలినేని మీద నిందలు వేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ప్లెక్సీల విషయంలో నేను కమీషనర్ వివరణ కూడా ఇవ్వడం జరిగిందని, వాళ్ల ఛానల్ రేటింగ్ కోసం పదే పదే ప్రసారం చేయడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. టీవీ ఛానల్స్ చెడును వందసార్లు చూపిస్తామని మంచిని కనీసం నాలుగు సార్లు అయినా చూపించండి కోరారు. ప్రతి విషయం బాలినేనికి ముడి పెట్టడం చాలా బాధకరమన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రాల ఏర్పాటు ఇది కార్పొరేషన్‌కు సంబంధించిన అంశమని బాలినేని శ్రీనివాసరెడ్డికి ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ఎం.వెంకటేశ్వరరావు, యనమల నాగరాజు, ఆదిపూడి గిరిజశంకర్, శాండిల్య పాల్గొన్నారు.

## హజ్ యాత్రికులపై భారాలు మోపడమా

**ఒంగోలు టౌన్, మే7, ప్రభాతవార్త**



హజ్ యాత్రికులపై భారాలు మోపడం సరికాదని ముస్లిం నేత షేక్ జానీబాషా అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్ నందు ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హజ్ యాత్రికుల కోసం విజయ వాడ ఎంబర్కేషన్ పాయింట్ ఏర్పాటు చేసి ఎయిర్ ఫెయిర్ రూ.136780గా నిర్ధారించడం భారంగా మారిందని, హైదరాబాద్ నుండి కేవలం రూ.53373 మాత్రమేనని అర్థం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలోని 2 వేల మంది హజ్ యాత్రికుల నుండి రూ.16 కోట్లు అదనంగా వసూలు చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని, విజయవాడ పాయింట్‌ను రద్దు చేస్తే హైదరాబాద్ నుండి యాత్ర కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాలలో వివిఆర్ విద్యార్థుల విజయభేరి

**ఒంగోలు టౌన్, మే 7, ప్రభాతవార్త**



ఎఎన్‌యు డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాలలో వివిఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు విజయభేరి మ్రోగించారు. బికాంలో ఎం గాయత్రి 279,బి సుష్మ 272,కె దివ్యవాణి 265,బిఎస్‌సిలో ఎస్ భవాని 367,ఎన్ అంజని 334,టి ప్రియాంక 333,బిసిఎలో ఎస్ భారతి 397,బి దివ్య 394 మార్కులు సాధించగా బికాం, బిసిఎలో 95శాతం మంది, బిఎస్‌సిలో 92శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ వడ్లమూడి వెంకట రావు,డైరెక్టర్ పద్మశ్రీ అభినందించారు.

## ఘనంగా మాతృ దినోత్సవ వేడుకలు


**ఒంగోలు టౌన్, మే 7, ప్రభాతవార్త**



కరవది గ్రామంలోని రాధాకృష్ణ నర్సింగ్‌హోమ్ నందు డాక్టర్ విజయలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాతృ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కోటేశ్వర రావు మాట్లాడుతూ ఆదర్శ వైద్యురాలుగా, సేవా మూర్తిగా డాక్టర్ విజయలక్ష్మి ప్రజల హృదయాలలో నిలిచిపోయారన్నారు. అనంతరం డాక్టర్ మల్లి కార్జునరావు చేతులమీదుగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి శ్రీనివాస్, మాజీ సొసైటీ అధ్యక్షులు పోలవరపు వెంకటరామయ్య,వివేకానంద విద్యావిహార్ రఘు ప్రదీప్,డిహెచ్‌పిఎస్ సుబ్బారావు,మాస్ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి వర్ధంతి వేడుకలు

**ఒంగోలు టౌన్, మే7, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు సేవాసమితి ఆధ్వర్యంలో మన్నెం వీరుని వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు వాసు మాట్లాడుతూ ఎ1 ఫంక్షన్ హాలు ఎదురుగా అల్లూరి సీతారామరాజు విగ్రహ ఏర్పాటుకు సహకరించిన శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని,జులై మాసంలో జయంతి నాటికి విగ్రహ ప్రారంభోత్సవం చేసి స్వాతంత్ర్య ఉద్యమ వీరుని స్ఫూర్తిని చాటుతామన్నారు. కార్యక్రమంలో రావూరి బుజ్జి,నాగరాజు, సుబ్బు,సాయి, సురేష్, షణ్ముఖ,జానీ,గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దామోదరం సంజీవయ్య వర్ధంతి వేడుకలు

**ఒంగోలు టౌన్, మే 7, ప్రభాతవార్త**



దళిత,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దివంగత ముఖ్య మంత్రి దామోదరం సంజీవయ్య వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ ఎదురుగా ఉన్న సంజీవయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్ర మాట్లాడుతూ- కర్నూలు జిల్లాలో పేద దళిత కుటుంబంలో జన్మించిన సంజీవయ్య ఉన్నత చదువులు, ఉద్యోగాలతో నిలదొక్కుకొని ప్రజాసేవకు అంకితం అయ్యారని,ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో మంత్రిగా, ఆంధ్రప్రదేశ్ రెండవ ముఖ్యమంత్రిగా,కేంద్ర మంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారన్నారు. కులవివక్షను ఎదుర్కొన్న ధీశాలి సంజీవయ్యను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో దారా అంజయ్య,చప్పిడి వెంగళరావు,కన్నా,కొమ్ము సుజన్,ఏలూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి ఆశయాలు అందరూ ఆదర్శంగా తీసుకోవాలి

**ఒంగోలు కార్పొరేషన్, మే7,ప్రభాతవార్త**



విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజుకి పౌర స్వచ్ఛంద సంస్థ ప్రకాశం జిల్లా కోఆర్డినేటర్ నిమ్మరాజు శ్రీనివాసమూర్తి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం ఒంగోలు ఇందిరమ్మ కాలనీలో మానవ హక్కుల సంఘం సమావేశం జరిగింది. ఇంకా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర చరిత్రలో ఒక మహోజ్వల శక్తి, ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం, సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం వస్తుందని నమ్మి దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు కేవలం 27 ఏళ్ల వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరులతో, చాలా పరిమితి వనరులతో బ్రిటీష్, సామ్రాజ్యమనే మహాశక్తిని ఢీకొన్నాడు. కావున ఆయన చేసిన త్యాగం ఎప్పుడు మరచిపోరాదని అలాగే ఆయన ఆశయాలు సాధన కోసం కృషి చేయాలని ముఖ్యంగా గిరిజన, వెనుకబడ్డ వర్గాల, మహిళల హక్కుల కోసం కృషి చేయాలని తెలిపారు.

## రైలు ఢీకొని వ్యక్తి దుర్మరణం

**చీరాల టౌన్, మే 7, ప్రభాతవార్త**

రైలు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి దుర్మరణం చెందాడు. ఈ ఘటన బాపట్ల, స్టూవర్టుపురం మధ్యన ఆదివారం చోటు చేసుకుంది. జీఆర్పీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సుమారు 40 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి పట్టాలు దాటుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుందన్నారు. ఇతని వద్ద ఎటువంటి ఆధారాలు లభించలేదన్నారు. మృతదేహాన్ని శవపరీక్ష కోసం చీరాల ఏరియా ఆసుపత్రికి తరలించామని చెప్పారు. ఘటనపై జీఆర్పీ పోలీసులు కేసు నమోదు చేశారు.

# ప్రకాశం



వార్త
తెలుగు జాతీయ దినపత్రిక

## లక్ష్మీనరసింహాస్వామికి వెండి ధూపదీప హారతి వస్తువుల బహుకరణ

**- చిన్ని శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో 68వేల వస్తువుల వెండి బహుకరణ**

**అద్దంకి, మే 7, ప్రభాతవార్త**



సింగరకొండలోని శ్రీ లక్ష్మీనరసింహాస్వామి దేవస్థానానికి శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థాన పాలక మండలి మాజీ ఛైర్మన్ చిన్ని శ్రీమన్నారాయణ 800 గ్రాముల వెండితో కూడిన దీపపు, హారతి, దూపపు చిమ్మి వస్తువులను ఆదివారం దేవస్థానంలో బహుకరరించారు. వీటి విలువ సుమారు 68వేల రూపాయాల వరకు ఉంటుంది. దేవస్థాన పాలకమండలి ఛైర్మన్ నర్రావుల ఏడుకొండలు, ఇ.ఒ. కోటిరెడ్డి, పాలకమండలి సభ్యుల సమక్షంలో ఆలయంలో స్వామి వారి ఎదుట ఈ వస్తువులను శ్రీమన్నారాయణ దంపతులు, కుమారుడు కుటుంబ సభ్యులు సంయుక్తంగా అందజేసారు. శ్రీమన్నారాయణ కుటుంబసభ్యులకు ఆలయంలో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేసారు.

# జిల్లాలో రెచ్చిపోతున్న ఇసుకాసురులు..

- *టిప్పర్ ఇసుక ధర రూ.25వేల పైమాటే*
- *ట్రాక్టర్ ఇసుక ధర రూ.10వేల నుంచి ప్రాంతాన్ని బట్టి విక్రయం*
- *అక్రమ ఇసుక త్రవ్వకాలతో నష్టపోతాం అంటున్న రైతులు, మత్స్యకారులు*
- *గుల్లయిపోతున్న రహదారులు.. గ్రామస్తుల ఆందోళన*





**ఒంగోలు క్రైమ్, ప్రభాతవార్త**

జిల్లాలో ఇసుక అక్రమార్కులు గుత్తేదారులు రెచ్చిపోతున్నారు. వీరి అక్రమాలు ఆగడాలు నానాటికి పెరిగిపోతున్నాయి. ఇసుక అక్రమ తవ్వకాలు సరఫరాను నియంత్రించాల్సిన సిబ్బంది నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తూ ఉండటంతో ఇసుక దోపిడి యథేచ్ఛగా కొనసాగుతుంది. జరుగుమల్లి మండలంలో దాదాపు 40 కిలోమీటర్ల మేర పాలేరు వాగు విస్తరించి ఉంది. జరుగుమల్లి, కే.బిట్రగుంట, చిరుకూరపాడు, చింతలపాలెం గ్రామాల పరిధిలోని ఈ వాగులో ఇష్టారీతిన ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. రోజుకు 100కు పైగా టిప్పర్లు మరో 200కు పైగా ట్రాక్టర్లలో ఒంగోలు, సింగరాయకొండ, కందుకూరు, కొండపి, టంగుటూరు తదితర ప్రాంతాలకు తరలించి విక్రయిస్తున్నారు. ఒక టిప్పర్ ఇసుక ధర పరిసర ప్రాంతాలలో రూ.25వేలకు విక్రయిస్తున్నారు. అలాగే ట్రాక్టర్ ఇసుకను దూరాన్ని బట్టి ధర నిర్ణయించి సొమ్ము చేసుకుంటున్నారు. అదే విధంగా తాళ్లూరు, ముండ్లమూరు మండలాల పరిధిలోని చిలకలేరు నుంచి నిత్యం 100 టిప్పర్ల వరకు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ఏకంగా ఈ ప్రాంతంలో ఎస్సీల స్మశానంలో యంత్రాలతో తవ్వకాలు చేపడుతూ ఇసుక అక్రమాలు బరితెగించి వ్యవహారిస్తున్నారు. అలాగే గుండ్లకమ్మ జలాశయంలో డోజర్ సాయంతో కొన్ని మాసాలుగా ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. దీని వల్ల భవిష్యత్తులో జలాశయానికి ప్రమాదమని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఇసుక అక్రమ తవ్వకాల కారణంగా తమ జీవనోపాధి దెబ్బతింటుందని మత్స్యకారులు, సాగునీరు లేకుండా పోతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇసుక విషయంలో పారదర్శక విధానం కొనసాగాలని సరఫరాలో అవినీతి అక్రమాలకు తావు లేకుండా ఇసుక ధర ప్రజలకు అందుబాటులో ఉండాలన్నది ప్రభుత్వ విధానంగా చెబుతున్నప్పటికీ ఇసుక అక్రమార్కులు కారణంగా నూతన ఇసుక విధానం అమలుకు తూట్లు పొడుస్తున్నారు. ధర సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండాలని అక్రమార్కులకు తావివ్వరాదంటూ అలా కాక చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని గనుల శాఖ అధికారులు పలుమార్లు ప్రకటన చేశారు. అయితే ఇసుక రవాణా సరఫరాలోనూ ఇసుక విధానం అమలులోనూ వినియోదారులు తీవ్ర దోపిడికి గురవుతున్నారు. లబ్దిదారుల నుంచి పూర్తి స్థాయి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పాదర్శకత కేవలం అధికారుల ప్రకటనలకే పరిమితం అయ్యాయని వాపోతున్నారు. ఇసుక అక్రమార్కులు మాత్రం వినియోగదారులను, అధికారుల నియమ నిబంధనలను పట్టించుకోకుండా ఇసుక అక్రమంగా తరలించేస్తూ జేబులు నింపుకుంటున్నారు. జిల్లాలోని ఇసుక ర్యాంపులపై పలు ఫిర్యాదులు చేస్తున్నా చర్యలు తీసుకుంటున్నట్లు ఎక్కడా కనపడటం లేదు. జిల్లాలో ఇసుక అక్రమార్కులు, గుత్తేదారులు ఇష్టారీతిన రెచ్చిపోతున్నారు. వాహనాలలో అధిక లోడ్‌తో తరలిస్తూ రహదారులను గుల్లచేస్తున్నారు. పగలు రాత్రి తేడా లేకుండా ఇసుక తవ్వి తరలిస్తున్న అడిగే వారు ఉండటం లేదు. రోడ్లు ధ్వంసం అవుతున్నాయని కొన్ని గ్రామాల వాసులు తరచూ ఫిర్యాదులు చేస్తున్నా ప్రయోజనం కనిపించడంలేదు. ఇంకొన్ని గ్రామాల్లోని ప్రజలు రహదారులను నిర్బంధించి ఆందోళన చేసినా అక్రమ రవాణా కొనసాగుతూనే ఉంది. ఇదిలా ఉండగా ప్రకృతి సంపదను కాపాడేందుకు విస్తృత అధికారులు చేతిలో ఉన్నప్పటికి జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ఉన్న సంబంధిత శాఖల ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు వచ్చినా ఫిర్యాదులపై స్పందించి చర్యలు తీసుకునే సాహసం చేయడం లేదు. పైగా సమాచారం ఇచ్చిన వారు వివరాలు అక్రమార్కులకు అండగా నిలుస్తున్న అధికార పార్టీ నాయకులకు అందిస్తున్నారంటూ గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఉనికి కోసం అడపాదడపా దాడులు చేసూన నామమాత్రంగా కేసులు నమోదుతో సరిపుచ్చుతున్నారని విమర్శలు ఉన్నాయి. జిల్లాలో గతేడాది డిసెంబర్లో ఇసుక రీచ్‌ల గడువు ముగిసింది. తవ్వకాలకు అనువైన 17 ప్రాంతాలను గుర్తించినప్పటికి ఇంకా అనుమతులు ఇవ్వలేదు. చిలకలేరు, పాలేరు తదితర ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ తవ్వకాలపై పరిశీలిస్తామని అధికారులు అంటున్నారు. గుండ్లకమ్మలు, ఇసుక త్రవ్వకానికి అనుమతులు ఉన్నా అవి నిబంధన మేర చేపట్టాల్సి ఉంది. కరోనా తరువాత జిల్లాలో నిర్మాణాల స్థాయి పూర్తిగా ఊపందుకున్న తరుణంలో ఇసుక అవసరాలను గ్రహించిన కొందరు దళారులు లబ్దిదారులను యధేచ్ఛగా దోచుకుంటున్నారు. ఇకనైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించి చర్యలు తీసుకోకుంటే అక్రమార్కులు పెట్రేగిపోవడంతో పాటు ప్రజలు ఆందోళన బాట పట్టే ప్రమాదం పొంచి ఉంది.

# సొరంగం పనులు పునరుద్ధరించండి

**- సొరంగాల వద్ద నిలిచిన వర్షపు నీటిని మరికొన్ని మోటార్లు పెట్టి తోడివేయండి**
**- వెలిగొండ ప్రాజెక్టు అధికారులను ఆదేశించిన మంత్రి ఆదిమూలపు సురేష్**







**పెద్దదోర్నాల, మే 7, ప్రభాతవార్త**

శ్రీశైలం ప్రాజెక్టు డ్యాం ఎగువ భాగంలో ఉన్న కొల్లం వాగు వద్ద ఎగువ అటవీ ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వెలిగొండ ప్రాజెక్టు సొరంగాల ద్వారా వచ్చి చేరిన వర్షపు నీటిని యంత్రాలతో తోడువేసి కరెంటు మరమ్మత్తులు చేసి నిలిచిపోయిన వెలిగొండ ప్రాజెక్టు సొరంగాలు పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అధికారులను ఆదేశించారు. పెద్దదోర్నాల మండలం కొత్తూరు వద్ద వెలిగొండ ప్రాజెక్టు మొదటి, రెండు టన్నెల్‌ను శనివారం సందర్శించి వరద నీటిని పరిశీలించారు. వర్షపు నీరు ఇలా రావడం ఆనందం కలిగించినప్పటికి ఒక వైపున ఈ కారణాలతో నిలిచిపోయిన పనులతో ఆందోళన కలిగిస్తుందని, కేవలం వర్షపు నీరు మాత్రమే ఎక్కడో కొల్లం వాగు నుంచి సొరంగాల ద్వారా రావడం ఆనందం కలిగిస్తుంది అన్నారు. అదే శ్రీశైలం డ్యాం కు చేరుకున్న వరద నీటితో హెడ్ రెగ్యులేటర్ ద్వారా వరద నీరు వస్తే ఎంతో సంతోషం కలిగిస్తుందని ఆయన తన్మయం వ్యక్తపరిచారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కొల్లం వాగు వద్ద నుంచి హెడ్‌రెగ్యులేటర్ ద్వారా వరద నీటి ప్రవహం 18 కిలోమీటర మేర ప్రయాణించి టన్నల్ 1, టన్నల్ 2 ఎగ్జిట్ పాయింట్ల వద్దకు చేరుకుని 15 అడుగుల ఎత్తు ఐదుమీటర్ల మేర ఒక లక్ష 73 వేల క్యూబిక్ మీటర్ల వర్షపు నీరు నిలిచిపోయిందని దీంతో సొరంగాల లోపల వేసిన విద్యుత్ సరఫరా సైతంఅంతరాయం కలగడంతో సొరంగం పనులు నిలిచిపోయాయని అధికారులు యుద్ధప్రాతిపదికన మరమ్మత్తు పనులు పూర్తిచేసి వెలిగొండ ప్రాజెక్టు సొరంగం పనులు పునరుద్ధరించాలని మంత్రి సురేష్ అధికారులను ఆదేశించారు. 15 అడుగుల ఎత్తు ఐదు మీటర్ల వరకు వ్యాపించి నిలిచిన వరద నీటిని 485 హార్స్ పవర్ గల 9 మోటార్ల ద్వారా వెలుపలికి పంపుతున్నట్లు అధికారులు గుత్తేదారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ నీటిని తోడేందుకు మరో వారం రోజులు పడుతున్నప్పటికి అధికారులు యుద్ధప్రాతిపదికన ఈ 9 మోటార్లతో పాటు మరో 9 మోటార్లు ఏర్పాటు చేసి రేపు లేదా ఒకటి, రెండు రోజుల్లో నిల్వ నీటిని పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. వచ్చిన వరద నీటితో సొరంగాల్లో నీరు ఉండటం వలన రైలు పట్టాలు, యంత్రాలు నీటిలో మునిగిపోయాయని, దీంతో తాత్కాలికంగా పనులు నిలిచిపోయాయని మంత్రిసురేష్ తెలిపారు. ఏది ఏమైనప్పటికి మరమ్మత్తు పనులు రేపటిలోగా చేసి సొరంగాల పనులు యధావిధిగా జరుగులాగున గుత్తేదారులు అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఇక్కడి పరిస్థితులను జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పర్యవేక్షిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకే అనుకున్న సమయానికి వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి నీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. మంత్రి సురేష్‌తో పాటు ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు షేక్ అబుతాలిం, మెఘా ఇంజనీరింగ్ ప్రతినిధి కృష్ణారెడ్డి, పెద్దదోర్నాల వైకాపా మండల కన్వీనర్ ఘంటావెంకటరమణారెడ్డి, వైకాపా నాయకులు మాజీ జడ్పీటీసీ సభ్యులు అమిరెడ్డి రామిరెడ్డి, ఘంటా గురవారెడ్డి, షేక్ అబ్దుల్ మజీద్, కొత్తూరు ఎక్కంటి వెంకటేశ్వరరెడ్డి, అల్లు రాంభూపాల్‌రెడ్డి, పులి వేముల గాలయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# అంకమ్మ దేవాలయ పునర్‌నిర్మాణ భూమి పూజలో భద్రారెడ్డి





**కొరిశపాడు, మే 7, ప్రభాతవార్త**

మండలంలోని అనమనమూరు గ్రామంలో అంకమ్మ దేవాలయ పునర్ నిర్మాణ భూమి పూజ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ దేవాలయ పునర్ నిర్మాణాన్ని 24లక్షలతో నిర్వహించనున్నారు. అందుకు గాను తిరుమల తిరుపతి దేవస్థానం నిధుల నుండి సుమారు 18లక్షల రూపాయాలను టిటిడి ఛైర్మన్ గ్రామ సర్పంచ్ జంపు హరిబాబు అభ్యర్ధన మేరకు మంజూరు చేసారు. ప్రజల వాటాగా 6లక్షల రూపాయాల నిధులను టిటిడికి జమ చేయగా మొత్తం 24లక్షలతో ఆలయ పునర్‌నిర్మాణ కార్యక్రమం కొరకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి సోదరుడు వైవి భద్రారెడ్డి పాల్గొన్ని భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమం వేదపండితుల ఆధ్వర్యంలో నిర్వహించగా గ్రామ సర్పంచ్ జంపు హరిబాబు దంపతులు పూజలలో పాల్గొని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భద్రారెడ్డిని వేదపండితులు ఆశీర్వచనాలతోకూడిన తీర్థ ప్రసాదాలను అందజేసారు. ఈ పూజలలో భద్రారెడ్డి వెంట ఈదా శ్రీనివాసరెడ్డి, జంపు ఆదిశేషు, సోమా శ్రీనివాసరెడ్డి, యర్రిబోయిన ప్రసాదు, రామిరెడ్డి, సింగరకొండపాలెం సర్పంచ్ తిరుపతయ్య, అద్దంకి నియోజకవర్గంలోని వైసిపి నాయుకులు గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## దామోదర సంజీవయ్యకు నివాళ్లు

**ఒంగోలు కార్పొరేషన్, మే 7, ప్రభాతవార్త**



ఆదివారం దామోదర సంజీవయ్య వర్ధంతి సందర్భంగా ఒంగోలులోని కలెక్టర్ భవనం ఎదురుగా ఉన్న దామోదర సంజీవయ్య విగ్రహానికి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, నగర మేయర్ గంగాడ సుజాత పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు యాదాల అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తీరంలో యువకుడిని కాపాడిన మెరైన్ పోలీసులు

**- పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్**

**చీరాల టౌన్, మే 7, ప్రభాతవార్త**



సముద్ర స్నానానికి వచ్చి అలల తాకిడికి తట్టుకోలేక సముద్రంలోకి కొట్టుకుపోయిన యువకుడిని మెరైన్ పోలీసులు కాపాడారు. వివరాల్లోకి వెళ్తే.. గుంటూరు జిల్లా కోసూఊరు మండలం నాగవరం గ్రామానికి చెందిన షేక్ రాజావలి మరికొంత మంది కలిసి ఆదివారం వాడరేవు సముద్రతీరానికి వచ్చారు. వీరందరూ స్నానం చేస్తుండగా రాజావలి అలల తాకిడికి కొట్టుకుపోతుండటంతో స్థానికులు పెద్దగా కేకలు వేశారు. దీంతో గమణించిన మెరైన్ పోలీసులు సముద్రంలోకి వెళ్లి యువకుడిని అలల నుంచి ఒడ్డుకు తీసుకొచ్చారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌తో పాటు మెరైన్ సీఐ శ్రీనివాసరావు, ఎస్సై సుబ్బా రావు అభినందించారు.



# బ్రాహ్మణ అన్నదాన సత్ర కమిటీ ఎన్నిక

అద్దంకి , మే 7 , ప్రభాతవార్త



సింగరకొండలోని శ్రీ ప్రసన్నాంజనేయ బ్రాహ్మణ నిత్య అన్నదాన సత్ర నూతన కమిటీని ఆదివారం ఎన్నుకొన్నారు. అధ్యక్షులుగా ఆదిపూడి మోహనరావు, కార్యదర్శిగా పమిడిఘంటం చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా పుట్టంరాజు సాయి, ముక్తినూతలపాడు వెంకటేశ్వరరావు, కోశాధికారిగా దేనువకొండ సుబ్బారావు, కార్యవర్గసభ్యులుగా దామరాజు వేణుగోపాలరావు, పోలంరాజు రమణరావు, ధర్మవరపు సీతారామయ్య, మన్నెకంటి శ్రీరామమూర్తి, డి. సుబ్రమణ్యం, కె.సుబ్బయ్య, పి.సత్యనారాయణ, వంగల హరిశంకర అవధానిలతో కూడిన పాలక వర్గం ప్రమాణ స్వీకారం చేసింది.

## నిశ్చయ తాంబూలాల, లగ్నపత్రిక వేడుకలలో భద్రారెడ్డి

అద్దంకి , మే 7 , ప్రభాతవార్త



అద్దంకి పట్టణానికి చెందిన ఎం. ప్రభాకరరెడ్డి భాగ్యలక్ష్మి దంపతుల కుమారుడు ప్రభాత్ చంద్రారెడ్డి, కొరిశపాడుకు చెందిన కలికి నరసారెడ్డి నారాయణమ్మ దంపతుల కుమార్తె తులసిరెడ్డిల వివాహ నిశ్చయ తాంబూల, లగ్నపత్రిక కార్యక్రమం ఆదివారం అద్దంకిలోని ప్రభాకరరెడ్డి నివాసగృహంలో జరిగింది. ఈ



కార్య క్రమంలో వైసిపి నాయకులు యర్రం వీర భద్రారెడ్డి, కామిరెడ్డి రామాంజనేయ రెడ్డి, చిన్ని శ్రీమన్నారాయణ, రామిరెడ్డి ఆదిరెడ్డి, జంపు హరిబాబు, సోమా శ్రీనివాసరెడ్డి, పాదయాత్ర రోశయ్యతోపాటుఅటు ప్రభాకరరెడ్డి, నరసారెడ్డి, కుటుంబీకులు, బంధువులు పాల్గొన్నారు.

## వేసవి తరగతులలో సృజన పాలకమండలి హాజరు

### - విద్యార్థులకు దిశ నిర్ధేశం

అద్దంకి , మే 7 , ప్రభాతవార్త




జెవివి ఆధ్వర్యంలో ఎన్టిఆర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వేసవి తరగతులు రెండు రోజులుగా నిర్వహిస్తున్నారు. రెండవ రోజున నిర్వహించిన తరగతులకు సృజన సాహితీ సంస్థ వారు హాజరై ఆ సంస్థ అధ్యక్షులు గాడేపల్లి దివాకర్ దత్తు మాట్లాడుతూ పండరంగుని పద్యశాసనం మన గడ్డమీద పుట్టిందని, కవిత్రయంలో యర్రన కవి మన నేల మీద నడిచారని తెలుగు బాష, ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు ఇటువంటి చారిత్రక విషయాలను గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సృజన కార్యదర్శి అనిల్ కుమార్ సూరి, ఉపాధ్యక్షులు సాయి, ప్రచార కార్యదర్శి ఎ. లేవి ప్రసాద్, మహ్మద్ రఫీ, సమ్మర్ క్యాంపు నిర్వహకులు జెవివి అద్దంకి డివిజన్ అధ్యక్షులు తంగా శ్రీనివాసరావు, హోమియో డాక్టర్ కావూరి రఘుచంద్, అద్దంకి పోస్టుమాస్టర్ ఆర్వి రాఘవరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం టాన్ గ్రామ్ ఫజిల్‌పై తంగా శ్రీనివాసరావు విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు.

## గ్రంధాలయంలో చదవడం మాకిష్టం

### - వేసవిలో విద్యార్థుల నుండి విశేష స్పందన - నేటి నుండి ప్రత్యేక క్యాంపు

అద్దంకి , మే 7 , ప్రభాతవార్త




గ్రంధాలయంలో చదవడం మాకిష్టం అనే కార్య క్రమాలు ఆదివారం గ్రంధ పాలకులు చుండూరి సుగుణరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేసవి శెలవులు కావడంతో విద్యార్థినీ, విద్యార్థులు నుండి విశేషస్పందన లభించింది. అధిక సంఖ్యలో పాల్గొన్న పిల్లలుకు ఆయా విభాగాలలో పరీక్షలు నిర్వహించి సర్టిఫికేటులను బహుకరించారు. 8వ తేది నుండి 11వ తేది వరకు



వేసవి విజ్ఞాన శిబిరాన్ని నిర్వహిస్తునట్లు కూడ గ్రంధపాలకుడు సుగుణరావు వెల్లడించారు. ఈ శిబిరం ప్రతి రోజు ఉదయం 8గంటల నుండి 12గంటల వరకు నిర్వహించనున్నట్లు విద్యార్థులకు ఈ శిబిరంలో కధలు, కధనాలు, సృజనాత్మకమైన అంశాలను నేర్పించనున్నట్లు ఆయన వెల్లడించారు. అయితే తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ ప్రత్యేక శిబిరానికి పంపించాలని సుగుణరావు కోరారు.

## రోటరీ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్

### - రాధ సహకారంతో నిర్వహణ - 300 మంది హాజరు

### - 170 మందికి కంటి శుక్లాల నిర్ధారణ - 11న ఆపరేషన్లకు తరలింపు





అద్దంకి , మే 7 , ప్రభాతవార్త



అద్దంకిలోని బాలకల ఉన్నత పాఠశాలలో ఆదివారం రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి వారి ఆధ్వర్యంలో శాకాని రాధకృష్ణమూర్తి ఆర్థిక సహకారంతో మెగా కంటి వైద్యశిబిరం జరిగింది. పెదకాకానిలోని శంకర్ నేత్రాలయం, అంధత్వ నివారణ సంస్థలు ఈ కంటి వైద్యశిబిరాన్ని సంయుక్తంగా నిర్వహించారు. ఉచితంగా నిర్వహించిన ఈ వైద్యశిబిరానికి 300మంది హాజరు అయ్యారు. వీరిలో 170 మందికి కంటి శుక్లాల ఆపరేషన్ చేయాలని డాక్టర్లు నిర్ధారించారు. వీరిని ఈనెల 11వ తేదీన ఆపరేషన్ల నిమిత్తం శంకర్ నేత్ర వైద్యశాలకు తరలించనున్నారు. ఈ వైద్య శిబిరాన్ని అద్దంకి పట్టణ సి.ఐ. ఎం. రోశయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు నందిరెడ్డి శ్రీనివాసరావు, అద్దంకి పట్టణ వైసిపి అధ్యక్షులు, రోటరీ మెడికల్ క్యాంపు ఛైర్మన్ శాకాని రాధకృష్ణమూర్తి, వీరవల్లి సుబ్బారావు, పుట్టా దేవపాలన, జ్యోతి చంద్రమౌళి, ఎం.ఇ.ఒ. ఆర్వి రాఘవరావు, చప్పిడి వీరయ్య, పివిఎల్ నరసింహారావు, షేక్ మహ్మద్ రఫీ, అద్దంకి లేవి ప్రసాద్, మలాది శ్రీనివాసరావు, తాళ్ళూరి బాబురావు, చామర్తి గుణశేఖర్, జాగర్లమూడి శివకుమార్, నర్రా శ్రీలక్ష్మి, కొల్లా భువనేశ్వరి, వందలూరి కిష్ణ, అంజాద్ బాషా, శేషారెడ్డి, దివాకర్ దత్తు, కూకట్ల సుబ్బారావు, ఏజిపి వై. రమేష్, మాజీ సర్పంచ్ చెన్నుపల్లి వెంకటేశ్వర్లు, యు.వి. శ్రీనివాసరావు,లు పాల్గొన్నారు. శిబిర నిర్వహణలో సహకారాన్ని అందించారు. శంకర నేత్రాలయం సిబ్బంది డాక్టర్ మంజూద్ కౌర్, డాక్టర్ సస్మిత, డాక్టర్ రవికుమార్‌లు రోగులను పరీక్షించారు.

## అనమనమూరులో అంకమ్మ దేవాలయ పునర్నిర్మాణ పూజలో చైతన్య

కొరిశపాడు , మే 7 , ప్రభాతవార్త



మండలంలోని అనమనమూరు గ్రామంలో అంకమ్మ దేవాలయ పునర్ నిర్మాణ భూమి పూజ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో వేదపండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు గ్రామ సర్పంచ్ జంపు హరిబాబు దంపతులు పూజలలో పాల్గొని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైతన్యను దుశాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అశీర్వచనాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ముఖ్యమైన వైసిపి నేతలు సర్పంచ్‌లు, వైసిపి అభిమానులు గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

### - ఆర్థికంగా అభివృద్ధి పొందండి

### - జార్లపాలెం గడప గడపలో చైతన్య సూచన





అద్దంకి , మే 7 , ప్రభాతవార్త

మండలంలోని జార్లపాలెం గ్రామంలోని ఎస్.సి కాలనీలో ఆదివారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య ముఖ్య అతిధిగా హాజరై గడప గడపకు వెళ్లి ప్రభుత్వం నుండి వారికి లభించిన సంక్షేమాన్ని వివరిస్తూ కరపత్రాలను అందజేసారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి పొందాలని చైతన్య సూచించారు. అర్హులైన ప్రతి గడపకు నవరత్నాల ద్వారా సంక్షేమాన్ని ప్రతి ఒక్కరికీ అందేలా చేసిన ఘనత మన జగనన్నకే దక్కిందని రాబోయే ఎన్నికలలో మరో మారు జగనన్నను ఆశ్వీరదించాలని చైతన్య సూచించారు. ఆయన వెంట ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ సుశీల, ఎంపిపి అవిశన జ్యోతి, మండల పార్టీ కార్యదర్శి, జ్యోతి హనుమంతరావు, సందిరెడ్డి రమేష్ , వైసిపి నాయకులు కొయి శ్రీనివాసరావు, చల్లా అంజిరెడ్డి, చల్లా బ్రహ్మారెడ్డి సచివాలయ సిబ్బంది వాలంటీర్లు బికెసి యూత్ సభ్యులు పాల్గొన్నారు.





## గృహ ప్రవేశ వేడుకలలో చైతన్య

జె.పంగులూరు , మే 7 , ప్రభాతవార్త



మండలంలోని ఆరికట్ల వారిపాలెం గ్రామంలో తానికొండ చిన్ను గృహ ప్రవేశ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## నిశ్చయ తాంబూలాల వేడుకలలో చైతన్య

అద్దంకి , మే 7 , ప్రభాతవార్త



అద్దంకి పట్టణంలోని 16వ వార్డులో ఉపాధ్యయులు కంచరగుంట సాంబశివరావు కుమార్తె నిశ్చయతాంబూల వేడుకలు ఆదివారం జరిగాయి. ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య పాల్గొని నూతన వధువరులు కాబోతున్న ప్రసన్న, శశికుమార్‌లను ఆశ్వీరదించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వధువు, వరుడు కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్ని వారి ఆశ్వీరదించారు. వీరితో పాటు బికెసి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు సడక్ యోజన రోడ్డు ప్రారంభం

జె.పంగులూరు , మే 7 , ప్రభాతవార్త

మండలంలోని రేణింగవరం గ్రామం నుండి పంగులూరు వరకు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద 7.21 కోట్లతో 10 కిలోమీటర్ల రోడ్డును నిర్మించారు. ఈ గ్రామీణ లింక్ తారురోడ్డును సోమవారం ఉదయం 10గంటలకు అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య ప్రారంభించనున్నారు.

## మేదరమెట్లలో రోడ్డు ఆక్రమదారులకు నోటీలు

### - 7 రోజులలోపు తొలగించుకోవాలని పంచాయతీ ఆదేశాలు

కొరిశపాడు , మే 7 , ప్రభాతవార్త



మేదరమెట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని ఆర్ అండ్ బి మెయిన్ రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలను రెవిన్యూ అధికారులు గుర్తించారు. వీటిని తొలగించేందుకు ఆర్అండ్‌బి అధికారులు తమ ప్రయత్నాలను ప్రారంభించారు. అందు



లో భాగంగా గ్రామ పంచాయతీ రెవిన్యూ అధికారులు గుర్తించిన ఆక్రమణలకు సంబంధించి బాధ్యులైన ఆక్రమణదారులకు ఆదివారం నోటీసులను జారీ చేసారు. రెవిన్యూ వారు గుర్తించి హద్దుల మేరకు ఆక్రమణలను 7 రోజుల లోపు తొలగించాలని ఆ విధంగా తొలగించక పోతే గ్రామ పంచాయతీచే ఆక్రమణలను తొలగించి అందుకు అయ్యే ఖర్చులను కూడ పంచాయతీ రాజ్ చట్టం 1994మేరకు ఆక్రమణల దారులనుండి వసూలు చేయనున్నట్లు ఆ నోటీసులలో పెర్కొన్నారు. మేదరమెట్ల గ్రామపంచాయతీ సెక్రటరీ లక్ష్మీ కాంత్ ఈ నోటీసులను జారీ చేసారు.

## భావి తరానికి సంజీవయ్య ఆదర్శం

అద్దంకి , మే 7 , ప్రభాతవార్త



స్థానిక అంబేద్కర్ భవనంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి సంజీవయ్య 51వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అద్దంకి నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షుడు అంకం కిరణ్‌కుమార్ అధ్యక్షత వహించి మాట్లాడారు. దామోదరం సంజీవయ్య అనగారిన వర్గాల కొరకు ఉద్భవించిన ధృవనక్షత్రం లాంటి మహోన్నత వ్యక్తి కొనియాడారు. ఈ కార్యక్రమంలో రమేష్, అంకమ్మరావు, రాజశేఖర్, శ్రీను, బాబు, వీరు, అనంద్, హనుమంతరావు, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కువ మార్కులతో ఉత్తీర్ణత సాధించిన సహజానంద

కొండపి, మే 7, ప్రభాతవార్త

మండలంలో అత్యధిక మార్కులు, అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించి తమ ఉనికిని చాటుకున్న పెట్లూరు శ్రీ సహజానంద హైస్కూల్ పదో తరగతి పరీక్షల ఫలితాల్లో అత్యధిక మార్కులతో పాటు ఎక్కువ ఉత్తీర్ణత సాధించి మండలంలోనే పాఠశాల సంచలనం సృష్టించింది. 591 మార్కులతో ఓ విద్యార్థి మండల స్థాయి ర్యాంకు సాధించగా 581 మార్కులతో కిలారి హారిక రెండో స్థానం సాధించారు. 580 మార్కులతో మూలే ఉపేంద్ర, 550మార్కులతో 15మంది ఉత్తీర్ణత సాధించగా 500లు మార్కులతో 30 మంది ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలలో 98 శాతం ఉత్తీర్ణత శాతాన్ని సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ అద్దాల శ్రీనివాసరావు తెలియజేశారు. అత్యధిక మార్కులు సాదించిన విద్యార్థులను ఆయన అబినందించారు.

## చర్చి వార్షికోత్సవ వేడుకలు



కొండపి, మే 7, ప్రభాతవార్త

కొండపిలోని ఎరుషలేము ప్రార్ధన మందిరంలో చర్చి వార్షికోత్సవ వేడుకలు బోధకులు మిట్టా సాంబశివరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని చర్చిల నుంచి పాస్టర్లతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి కూడా పాస్టర్లు హాజరై వేడుకల్లో పాల్గొన్నారు.



చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి వారు భక్తులకు క్రీస్తు సందేశాన్ని బోధనలను వివరించారు. అనంతరం హాజరైన వారికి బోజన ఏర్పాట్లతో పాటు పాస్టర్లకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# శ్రీచెంచులక్ష్మి దేవాలయం ప్రతిష్టలో పాల్గొన్న ఆమంచి

మార్టూరు, మే 7, ప్రభాతవార్త





మార్టూరు పట్టణంలోని గొట్టిపాటి కిషోర్ కాలనీలోనూతనంగా నిర్మించిన శ్రీ చెంచులక్ష్మి దేవస్థానం ప్రతిష్టమహోత్సవంలో చీరాల మాజీ ఎమ్మెల్యే, పర్చూరు వైకాపా ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కాలనీకి వచ్చిన ఆమంచికి కాలనీ వాసులు ఘనస్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో ఆమంచి కృష్ణమోహన్ వెంట చెంచు సంఘం పెద్దలుమల్లాచిన్నఓబుల్,ఆవులశ్రీను,మల్లా కోటయ్య, మల్లా వెంకటేశ్వర్లు, ఆవుల పార్వతమ్మ, వార్డు సభ్యులు మల్లా వెంకటేశ్వర్లు, ప్రకాశం జెడ్పీ వైస్‌ఛైర్మన్ చుండి సుజ్ఞానమ్మ, గర్నెపూడి రవిచందు, మండల వైకాపా సమన్వయకర్త పఠాన్ కాలేషావలి, బాణావత్ బాబునాయక్, ఉపసర్పంచ్ కాకోలు రామారావు, కాకోలు వెంకటేశ్వర్లు, గడ్డం మస్తాన్‌వలి, ఎస్సీ సెల్ నాయకులు అట్లూరి సుకుందరావు, 2వ వార్డు సభ్యులు ఐమాల రమేష్, బొబ్బేపల్లి సొసైటీ అధ్యక్షులు ఉప్పలపాటి అనిల్‌చౌదరి, సోషల్ మీడియా కన్వీనర్ రామ్ బూరగ,జెట్టి ప్రేమకుమార్, షేక్ రఫీ, పోపూరి చందు, నూకతోటి రాజేష్‌ఖన్నా, వైకాపా నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## కాల్వ పనులను పరిశీలించిన ఆమంచి

మార్టూరు, మే 7, ప్రభాతవార్త



మార్టూరు పట్టణంలోని జాతీయ రహదారికి తూర్పువైపులో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్టూరుశాఖ వద్ద వర్షపు నీరు నిలిచి ఆధ్వాన్నంగా ఉన ్న మురుగునీటి పారుదలకు సంబంధించి చేపట్టిన కాల్వలను పనులను చీరాల మాజీ ఎమ్మెల్యే, పర్చూరు వైకాపా ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ ఆదివారంపరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో జెడ్పీ వైస్‌ఛైర్మన్ చుండి సుజ్ఞానమ్మ, గర్నెపూడి రవిచందు,పఠాన్ కాలేషావలి, ఉప్పలపాటి అనిల్‌చౌదరి అట్లూరి సుకుందరావు, కాకోలు వెంకటేశ్వర్లు, గడ్డం మస్తాన్‌వలి, జువ్వా శివరామ్, రామ్ బూరగ,వైకాపా నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు వర్ధంతి

మార్టూరు, మే 7, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని రాజుగారిపాలెంలో రోటరీక్లబ్ ఆఫ్ మార్టూరువారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు కొర్రపాటి రాజారావు, ట్రెజరర్ గరిమిడి శ్రీనివాసరావు, ఎలెక్ట్ ప్రెసిడెంట్ తాళ్లూరి సాంబశివరావు, ఎలెక్ట్ సెక్రటరీ మద్దుమాల కోటేశ్వరరావు, మాజీ అధ్యక్షులు జాష్టి సాంబశివరావు, చెరుకూరి అంజిబాబు, చెరుకూరి నాగేశ్వరరావు,కందిమళ్ల రవిబాబు, చింతల సుబ్బారావు, బి.సత్యనారాయణ, మాజీ సర్పంచ్ తిరుపతి రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు,

## ఘనంగా ప్రభంజన వెంకటరెడ్డి పెళ్లి రోజు వేడుకలు

సీఎస్‌పురం, మే 7, ప్రభాతవార్త



వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి దంపతుల పెళ్లి రోజు వేడుకలు బెంగుళూరులోని బెళ్ళందురర్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభంజన వెంకటరెడ్డి వివాహం జరిగి 23 సంవత్సరాలు పూర్తి చేసుకుని 24వ సంవత్సరంలోకి అడుగిడిన సందర్భంగా సీఎస్‌పురం మండలానికి చెంది వ్యాపార రీత్యా బెంగుళూరులో ఉంటున్న పలువురు మిత్రులు ఈ వేడుకలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభంజన వెంకటరెడ్డి దంపతులు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ప్రభంజన వెంకటరెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాలుగుళ్ల వెంకటరెడ్డి, సమ్మన రమణయ్య, ముత్యాల రవిచంద్ర, ఇర్రి కృష్ణారెడ్డి, అక్కి శ్రీనివాసరెడ్డి, చిరుబోయిన దుగ్గయ్య, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డిలు పాల్గొన్నారు.



## దొనకొండలో భారీ దొంగతనం

దొనకొండ, మే 7, ప్రభాతవార్త

దొనకొండ పట్టణంలోని ఒబ్బాపురం వీధిలో యగ్గోని కోటయ్య ఇంట్లో దొంగతనం జరిగింది. కోటయ్య తన పనులు నిమిత్తం కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ వెళ్ళాడు. వాళ్ల తిరిగి ఇంటికి శనివారం రాత్రికివచ్చే సరికి ఇంటి తాళం పగలగొట్టి ఉండటంతో ఆశ్చర్యానికిలోనై ఇంటి లోపలికి వెళ్లి చూడగా ఇంట్లో వస్తువులన్నీ చెల్లాచెదురుగా ఉండటంతో పాటు బీరువా తాళం పగలగొట్టి ఉండటాన్ని గమణించాడు. బీరువాని పగలగొట్టి దాదాపు రెండు లక్షల రూపాయల వరకు దొంగతనం జరిగినట్లు గుర్తించి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వెంటనే ఆ సంఘటన స్థలాన్ని పరిశీలించి ఎస్సై సైదుబాబు కేసు నమోదు చేశారు.

## కొండపి మండలంలో పదో తరగతిలో 86 శాతం పాస్



కొండపి, మే 7, ప్రభాతవార్త



కొండపి మండలంలోని 12 హైస్కూళ్ల నుండి పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు 86శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ సుజాత తెలియజేవారు. కొండపి మండలంలో 12 పాఠశాలల నుంచి 586మంది విద్యార్థులు పరీక్షలుగా రాయగా 504 మంది పాసయ్యారని, కేవలం 82మంది మాత్రమే ఫెయిల్ అయినట్లు ఆమె తెలిపారు. శాంతినికేతన్ పాఠశాల విద్యార్థి 594 మార్కులు సాధించి మండలంలోనే ప్రధమంగా నిలిచాడు. కే.ఉప్పలపాడు పాఠశాల విద్యార్థి సృజన 592 మార్కులతో రెండో స్థానం సాధించగా, పెట్లూరులోని సహజానంద హైస్కూల్ విద్యార్థి ఈశ్వర్ 591 మార్కులు సాధించి మూడో స్థానంలో నిలిచారు.



## 8న వేసవి విజ్ఞాన శిబిరం ప్రారంభం


సంతమాగులూరు, మే 7, ప్రభాతవార్త

సంతమాగులూరు శాఖ గ్రంథాలయంలో ఈనెల 8వ తేది నుండి 11 తేది వరకు వేసవి విజ్ఞాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథపాలకుడు బాదం విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. ప్రతి రోజు ఉదయం 8గంట నుండి 8.30గంటల వరకు కథలు చదివి వినిపించడం, 8.30గంటల నుండి 10గంటల వరకు పుస్తకాలు చదవటం, విరామం తరువాత 10.30 గంటల నుండి 11 గంటల వరకు కథలు, 12గంటల నుండి స్పోకెన్ ఇంగ్లీషు, డ్రాయింగ్, పెయింటింగ్, పేపర్ క్రాఫ్ట్, డ్యాన్స్, డ్రామా, బొమ్మలు తయారు చేయడం వంటి వాటిపై తర్ఫీదు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇతా ్యది అంశాలపై ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు అర్హులైన పా ్యకల్టీలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈశిక్షణకు 6 నుండి10 తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులన్నారు. పూర్తి వివరాల కోసం 9948162040 సెల్ నెంబర్‌ను సం ప్రదించాలని ఆయన కోరారు.

## సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం ముందంజ

### - ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి

కొనకనమిట్ల, మే 7, ప్రభాతవార్త



సంక్షేమ పథకాలు అమలుచేయడంలో దేశంలోనే మన రాష్ట్రం ముందంజలో ఉందని మార్కాపురం ఎమ్మెల్యేకుందురు నాగార్జునరెడ్డి అన్నారు. ఆదివారం సిద్ధవరం సచివాలయంలోని చెర్లోపల్లి, చేరెడ్డివారిపాల్లిలో రెండో రోజు జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అర్హులకు సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని అన్నారు. ప్రతిపక్షాలు విమర్శలు చేయడం వారి విజ్ఞతతకే వదిలేస్తున్నామని అన్నారు. సంక్షేమబావుట కరదీపికను అందించి ప్రభుత్వం నుంచి అందిన సంక్షేమ పథక నిధుల గురించి ఆరా తీశారు. పథకాలన్ని అందుతున్నాయా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి అందిన వినతులపై అధికారులు నమోదు చేసుకుని వాటిని విడతల వారీగా పరిష్కరించాలని సూచించారు. తొలుత ఎమ్మెల్యేకు మహిళలు పూలు చల్లుతూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ, జడ్పీటీసీ అక్కిదాసరి ఏసుదాసు, వైకాపా మండల కన్వీనర్ ఎం.శంకర్‌రెడ్డి, నాయకులు కామసాని వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ ఎస్కే మీరావలి, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి చిరుగురి కోటేశ్వరరావు, ఇమ్మానియేలు, నాయకులు వెంకటరెడ్డి, టి.నాగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ బాలఅంకయ్య, నాయకులు థామస్, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సచివాలయ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

# గ్రంధాలయంలో వేసవి శిక్షణా తరగతులు

**కొండపి, మే 7, ప్రభాతవార్త**
కొండపిలోని శాఖా గ్రంధాలయంలో ఈనెల 8వ తేదీ నుంచి జూన్ 11వ తేదీ వరకు విద్యార్థులకు వేసవి శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని గ్రంథపాలకుడు బత్తుల కోటేశ్వరరావు తెలియజేశారు. ఈ శిక్షణా శిబిరాల్లో విద్యార్థులకు గ్రంధాలయం పట్ల ఆకర్షితులు కావడానికి పలు కార్యక్రమాలు అనగా విద్యార్థులకు ఆటల పోటీలు, పాటల పోటీలు, చిత్రలేఖనం, కోతి కొమ్మచ్చి, కోలన లాంటి సాంస్కృతిక కార్యక్రమాలునేర్పించి వారి చేత నిర్వహించడం జరుగుతుందని, ప్రతి రోజు పుస్తక ప్రదర్శన, అందులో ముఖ్యమైన ప్రాముఖ్యం ఉన్న గ్రంధాలను వారికి చూపించి, పలు అంశాలను వారికి వివరించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## సిద్దవరంలో ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ

### – పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షులు శివారెడ్డి

**కొనకనమిట్ల, మే 7, ప్రభాతవార్త**

మండలంలోని సిద్దవరంలో శ్రీ ఆంజనేయ స్వామి నూతన ఆలయ నిర్మాణానికి ఆదివారం జిల్లా బీజేపీ అధ్యక్షులు శివారెడ్డి, మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి కృష్ణారావు, బీజేపీ మండల అధ్యక్షులు కే.శ్రీనివాసరావు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమరసింహంతో కలిసి ఆదివారం భూమి పూజ చేశారు. మండల బీజేపీ అధ్యక్షులు కిలారి శ్రీనివాసరావు సొంత నిధులతో ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమని, గ్రామస్తులు కూడా నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఆరు నెలల్లో ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు పనులు చేపడుతున్నట్లు మండల బీజేపీ అధ్యక్షులు శ్రీనివాసరావు చెప్పారు. తొలుత అర్చకులు ఆలయ నిర్మాణాన్ని చేపట్టేందుకు మంత్రోచ్ఛరణతో పూజలు చేశారు. గ్రామస్తులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యవర్గ సభ్యులు రాజశేఖర్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కల్లాం సుబ్బారెడ్డి, నాయకులు ప్రసన్నాంజనేయులు, కేవీఆర్, చెరుకూరి శ్రీనివాసులు, దేవిరెడ్డి అమర్నాథ్‌రెడ్డి, మందలపు రాజశేఖర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పదో తరగతి ఫలితాల్లో రాష్ట్ర ప్రధమ ర్యాంకు సాధించిన విద్యార్థికి బూచేపల్లి శుభాకాంక్షలు

**దర్శి, మే 7, ప్రభాతవార్త**

దర్శిలో 10వ తరగతి ఫలితాలలో కిజిజి స్కూల్‌కు చెందిన విద్యార్థి స్టేట్ ఫస్ట్ సాధించిన ఊరిబిండి అజయ్‌ని ఆదివారం జిల్లాపరిషత్ చైర్‌పర్సన్‌బూచేపల్లి వెంకాయమ్మ,దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డిలు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిజిజి స్కూల్ ప్రిన్సిపాల్ కేతు రమణారెడ్డి,ఊరిబిండి మధు,చింత శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నియోజకవర్గంలో 62,100 గడపలను సందర్శించిన ఎమ్మెల్యే టీజేఆర్

**సంతనూతలపాడు, మే 7, ప్రభాతవార్త**

సంతనూతలపాడు నియోజకవర్గంలో నేటి వరకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 62,100 గడపలను సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు సందర్శించారు. నియోజకవర్గంలో 84 సచివాలయాలకు గాను 91వేల గడపలకు గాను 65 సచివాలయాలు 125 రోజుల్లో 62100గడపలను ఎమ్మెల్యే సుధాకర్‌బాబు సందర్శించారు. గతేడాది మే నెల 13వ తేదీన నాగులుప్పలపాడు మండలం తిమ్మసముద్రం గ్రామంలో ఎమ్మెల్యే సుధాకర్‌బాబు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఆశీస్సులతో జడ్పీచైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి సహాయ సహకారాలతో గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైసీపీ అధ్యక్షులు, వైసీపీ నాయకులు తదితరులు తోడ్పాటుతో దిగ్విజయంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సంతనూతలపాడు నియోజకవర్గంలో సంతనూతలపాడు, మద్దిపాడు, నాగులుప్పలపాడు, చీమకుర్తి మండలాల్లో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే సుధాకర్‌బాబు తెలిపారు. ఈనెల 12నాటికి సంవత్సర కాలం పూర్తి కానున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో నేటి వరకు 62,100 గడపలను ఎమ్మెల్యే సుధాకర్‌బాబు దిగ్విజయంగా సందర్శించినందుకు వైసీపీ మండలాల కన్వీనర్లు దుంపా చెంచిరెడ్డి, వెంకటేశ్వర్లు, మండవ అప్పారావు, శివన్నారాయణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు ఎమ్మెల్యే సుధాకర్‌బాబును ప్రత్యేకంగా అభినందించారు.

## అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయ బృందం

**సంతనూతలపాడు, మే 7, ప్రభాతవార్త**

పదోతరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించినట్లు విద్యార్థులను గంగవరం హనుమంతరావు హైస్కూల్ కరస్పాండెంట్ బొడ్డు హనుమంతరావు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. మండలంలోని గంగవరంలో గల హనుమంతరావు హైస్కూల్‌లో ఆదివారం జరిగిన పదో తరగతి విద్యార్థుల అభినందన కార్యక్రమానికి హనుమంతరావు అధ్యక్షత వహించి అనంతరం మాట్లాడారు. పాఠశాలలో 28మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా నూరుశాతం ఉత్తీర్ణత సాధించినట్లు హనుమంతరావు తెలిపారు. భవిష్యత్తులో మంచి చదువులు చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలని హనుమంతరావు ఆకాంక్షించారు. పాఠశాలలో నల్లూరి కీర్తిశ్రీ 571/600, ఎం.ధనలక్ష్మి 570, ఎం.హన్సికా 566మార్కులు సాధించారు. 550కి పైగా నలుగురు విద్యార్థులు, 500లకు పైగా 16 మంది విద్యార్థులు సాధించినట్లు హనుమంతరావు ఈ సందర్భంగా తెలిపారు. ఈ విజయానికి కారకులైన విద్యార్థులను, ఉపాధ్యాయులను పాఠశాల కరస్పాండెంట్ హనుమంతరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వై.నరేంద్ర, ఉపాధ్యాయులు ఎల్.బ్రహ్మయ్య, పి.ఆంజనేయులు, కే.నాగేంద్ర, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## దామోదరం సంజీవయ్యకు నివాళ్లులర్పించిన మంత్రి సురేష్

**మార్కాపురం టౌన్, మే 7, ప్రభాతవార్త**

తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్యకు రాష్ట్ర పురపాలక, పట్టణాబివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ నివాళ్లులర్పించారు. ఆయన వర్ధంతిని పురష్కరించుకుని మార్కాపురంలోని జార్జి గెస్ట్ హౌస్‌లో సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. 38 సంవత్సరాల చిన్న వయసులోనే ముఖ్యమంత్రి అయిన ఘనత ఆయనకే దక్కిందని మంత్రి సురేష్ కొనియాడారు. తొలిసారి ముఖ్యమంత్రిగా పదవిని చేపట్టిన దళిత వ్యక్తి అని ప్రశంసంచారు. ఆయనతో పాటు పెద్దారవీడు కన్వీనర్ కృష్ణారెడ్డి, గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుశీల పిచ్చయ్య, త్రిపురాంతకం ఎంపీపీ సుబ్బారెడ్డి, చీమకుర్తి జడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, మార్కాపురం ఎస్సీ సెల్ పట్టణఅధ్యక్షులు దారివేముల బాబి, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## టైక్వాండో పోటీలలో బెల్ట్ సాధించిన విద్యార్థులకు అభినందన

**ఒంగోలు – ప్రభాతవార్త**

స్థానిక సిబిఎన్ రీడింగ్‌రూమ్ ఆవరణలో ఆదివారం జరిగిన టైక్వాండో బెల్ట్ ఎగ్జామ్‌కు అనూహ్య స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో 50 మంది విద్యార్థులు పాల్గొనగా ఎస్ఎంఎల్ శ్రీనివాస్ ,యు.శ్రీధర్,ఎం.నికితరెడ్డి, జి.కార్తీక్ ,వి.కార్తీక్ , రెడ్ బెల్ట్ సాధించారు. మరియు పి.విఘ్నేష్ ,కె.సంధ్య ,పి.దేవారిశిత సాయి కృష్ణ విద్యార్థులు బ్లూ ,గ్రీన్ బెల్ట్ సాధించినట్లు నేషనల్ టైక్వాండో ఛాంపియన్ కోచ్ ఎస్.కె.కరిముల్లా తెలిపారు. అనంతరం బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులకు అక్కిరెడ్డి ఎస్.ఎం.భాష,బి.మురళి,దర్గా చందుభాష ,సహాయ కోచ్ ఎస్‌కె.అరీఫ్ , సెకండ్ డాన్,ఎం ప్రశాంత విద్యార్థులకు సర్టిఫికెట్లు మరియు బెల్టులను అందజేసి అభినందించారు.

# వైభవంగా పోలేరమ్మ దేవత ఉత్సవం

**కొనకనమిట్ల, మే 7, ప్రభాతవార్త**

మండలంలోని ఎదురాళ్ళపాడులో పోలేరమ్మ దేవత ఉత్సవం ఆదివారం వైభవోపేతంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకుని ఆలయ ప్రాంగణం చుట్టు ప్రదక్షిణలు చేశారు. పొంగళ్లు పెట్టుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళిన వారు ఈ ఉత్సవానికి రావడంతో సందడి నెలకొంది. కుంకుమబండ్లతో పెద్దఎత్తున ఊరేగింపు నిర్వహించారు. తప్పెట్లు, బాణసంచా కాలుస్తూ యువకులు ఉత్సాహంగా అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్నారు.

## శ్రీరాముల వారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి




**ముండ్లమూరు, మే 7, ప్రభాతవార్త**
ముండ్లమూరు మండలంలోని ఉమామహేశ్వరపురం అగ్రహారం గ్రామంలో ఆదివారం శ్రీరాముల వారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాల్లో జడ్పీచైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డిలు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎపీపీ బంక రమణమ్మ నాగిరెడ్డి, నాయకులు చింతా శ్రీనివాసులురెడ్డి, మేకల వెంకటేశ్వరరెడ్డి, గొంది వెంకటప్పయ్య, ఇరుగుల కొండారకెడ్డి, గూడాల సుబ్బారెడ్డి, అబ్బాని అంజిరెడ్డి, బిజ్జం కృష్ణారెడ్డి, బిజ్జం సుబ్బారెడ్డి, ఎర్రబోలు శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముల వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మద్దిశెట్టి రవీంద్ర

**ముండ్లమూరు, మే 7, ప్రభాతవార్త**

ముండ్లమూరు మండలంలోని ఉమామహేశ్వరపురం అగ్రహారం గ్రామంలో శ్రీరాములవారి విగ్రష్ట ప్రతిష్ట కార్యక్రమంలో దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరుడు మద్దిశెట్టి రవీంద్ర పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌ఛార్జి చెన్నంశెట్టి రాంబాబు,ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి, వైస్ ఎంపీపీ వేముల పద్మ జానకి రామయ్య, సచివాలయాల మండల కన్వీనర్ మేడికొండ జయంతి, సర్పంచ్ వేముల శ్రీనివాసరావు, చింతల అంజిరెడ్డి, జిల్లెలమూడి శివయ్య, మిల్లర్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఉగ్ర

**వెలిగండ్ల, మే 7, ప్రభాతవార్త**

మండలంలోని రామలింగాపురం గ్రామంలో నిర్వహిస్తున్న సీతా లక్ష్మణ హనుమత్ సమేతా శ్రీ రాముల వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే డాక్టర్‌ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలునిర్వహించారు. గ్రామస్తులు ఉగ్ర నరసింహారెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గజ్జల రామలక్ష్మణరెడ్డి, గజ్జల రమణారెడ్డి, గజ్జల భాస్కర్‌రెడ్డి, బొర్రా కోటిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌ఛార్జి దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్‌రెడ్డి, హెచ్‌ఎం పాడు మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి, పీసీపల్లి మండల టీడీపీ నాయకులు ఉండేలా పిచ్చిరెడ్డి, మండల నాయకులు మోటాటి సుబ్బారెడ్డి, రావి శ్రీనివాసులు, ముక్కు వెంకటేశ్వర్లురెడ్డి, రావి గురుస్వామి, గన్నవరం గ్రామ పార్టీ అధ్యక్షులు చందా కాశిరెడ్డి, ఐటీడీపీ నల్లబోతుల నాగరాజు, కేలం చంద్రశేఖర్‌రెడ్డి, రత్తయ్య యాదవ్, మన్నేపలి మనోహర్, మల్లెల అంకయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజుకు ఘననివాళి

**సంతనూతలపాడు, మే 7, ప్రభాతవార్త**

విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 99వ వర్ధంతిలో భాగంగా సంతనూతలపాడు గ్రంధాలయం లోఆదివారం జరిగిన ఒక కార్యక్రమంలో సీతారామ రాజు చిత్రపటానికి స్థానికగ్రంధపాలకుడు కే.నిత్య కళ్యాణ్‌రావు తదితరులు ఘననివాళ్లులర్పించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజుకు జోహార్లు అర్పించి సీతారామరాజు అమర్ రహే అంటూ గ్రంధపాలకుడు నిత్యకళ్యాణ్‌రావు తదితరులు నివాళ్లులర్పించారు. ఈ కార్యక్రమంలో పస్ట్ ఎయిడ్ కమ్యూనిటీ పారా మెడికల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కే.నరసింహారావు, గ్రామీణ వైద్యులు వై.నరసింహారావు, స్థానిక నాయకులు దుంపా సాగర్, ఎన్.వెంకటరావు, కే.వెంకటేశ్వర్లు, కే.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి విజ్ఞాన శిబిర కరపత్ర ఆవిష్కరణ

**సంతనూతలపాడు, మే 7, ప్రభాతవార్త**

సంతనూతలపాడు గ్రంధాలయంలో ఈనెల 8వ తేదీ నుంచి ప్రారంభ మయ్యే వేసవి విజ్ఞాన శిబిర కార్యక్రమాన్ని పురష్కరించు కుని ఆదివారం స్థానిక గ్రంధపాలకుడు కే.నిత్య కళ్యాణ్‌రావు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈనెల 8వ తేదీ నుంచి జూన్ 11వ తేదీ వరకు సంతనూతల పాడు గ్రంధాలయం నందు పిల్లలకు, విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రందపాలకు డు నిత్యకళ్యాణ్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, పేపర్ క్రాఫ్ట్, పుతిన్‌క్రాఫ్ట్ ఉచితంగా విద్యార్థులకు నేర్పించనున్నట్లు నిత్యకళ్యాణ్‌రావు తెలిపారు. విద్యార్థులు, చిన్నారులు వేసవి విజ్ఞాన శిబిరంలో పాల్గొనాల్సిందిగా ఆయన కోరారు.

# సర్పంచ్ బాధం ధనలక్ష్మి మృతి

**దర్శి, మే 7, ప్రభాతవార్త**
దర్శి మండలంలని రామచంద్రాపురం గ్రామ సర్పంచ్ బాధం ధనలక్ష్మి(45) ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

## ప్రతిష్ఠ కార్యక్రమానికి విరాళం అందజేసిన పమిడి, మందలపు

**ముండ్లమూరు, మే 7, ప్రభాతవార్త**

ముండ్లమూరు మండలంలోని ఉమా మహేశ్వరపురం గ్రామంలో శ్రీ సీతా రామాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ ప్రతిష్ఠ కార్యక్రమానికి దర్శి నియోజకవర్గ టీడీపీ మాజీ ఇన్‌ఛార్జి పమిడి రమేష్ రూ.1.60 లక్షలు, ఎంపీ ఎంపీపీ మందలపు వెంకట రావు రూ.50వేలు విరాళంను దేవస్థాన కమిటీకి మండల టీడీపీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, శంకరాపురం సర్పంచ్ కూరపాటి నారాయణ స్వామి అందజేశారు.

# శేషవాహనముపై వేణుగోపాలుడు

**య ర్రగొండపాలెం,మే 7,ప్రభాతవార్త**

య ర్రగొండపాలెం మండంలోని మిల్లంపల్లి లోని శ్రీరుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సా ్వమివారిని ,శేషవాహనముపై ఆదివారం ఊరేగించారు .ఈ సందర్భంగా స్వామివారికి ప్రజలు మంగళ హారతులు పట్టారు.ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వాహించారు .ఆలయ కమిటి చైర్మన్ యక్కలి భాగ్యరావు,అర్చకులు చక్కిలం కేశవరావు,భక్తులకు తీర్థప్రసాధములు పంపిణీ చేశారు.

## సీఐ ప్రభాకర్‌ను మద్యాదపూర్వకంగా కలసిన కారసాని వెంకటకోటిరెడ్డి

**అద్దంకిరూరల్ ,మే 7, ప్రభాతవార్త,**


సంతమాగులూరు సీఐ ఇటీవల భాద్యతలు స్వీకిరంచిన బలగాని ప్రభాకర్ ను సంతమాగులూరు మండల నాయకులు నరసరావుపేట మహత్మగాంధీ సూపర్ స్పెషాలిటీ వైద్యశాల అధినేత డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి సోదరుడు కారసాని వెంకట కోటిరెడ్డి ఆదివారం సాయంత్రం సంతమాగులూరు సీఐ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ ప్రభాకర్‌ను వెంకటకోటిరెడ్డి దుశ్శాలువాతో సత్కరించారు. మండలం,లోని శాంతి భద్రతలు పలు అంశాలపై ఇరువురు చర్చించుకున్నారు.

## లహరి ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవంలో వై.పాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి

**పెద్దదోర్నాల, మే 7, ప్రభాతవార్త**


పెద్దదోర్నాల పట్టణంలో ఆదివారం జరిగిన పలు కార్యక్రమాల్లో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు పాల్గొన్నారు. స్థానిక శ్రీశైలం రోడ్డులో మాజీ సర్పంచ్ వెచ్చ హరగోపాల్, ఊటూకూరి మహేష్, చీదెళ్ళ శ్రీనివాసరావు, ఇమ్మడిశెట్టి సాంబశివరావు, దోగిపర్తి శివనాగచైతన్య అత్యంత ఆధునిక సౌకర్యాలతో నూతనంగా నిర్మించిన లహరి ఫంక్షన్ హాల్ ఏసీ అండ్ లాడ్జి అండ్ అభిరుచి హోల్ అండ్ ఫ్యామిలీ రెస్టారెంట ప్రారంభోత్సవం, అలాగే దివంగత సీనియర్ టీడీపీ నాయకులు గూటూరి పరమేశ్వరరావు తనయుడు పెద్దదోర్నాలలో నూతనంగా నిర్మించిన గూటూరి వారి గృహప్రవేశ కార్యక్రమం, టీడీపీ నాయకులు కడిమెట్ల శ్రీనివాసయాదవ్ మాతృమూర్తి కర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. గూడూరి ఎరిక్షన్‌బాబు వెంట టీడీపీ నాయకులు అంబటి వీరారెడ్డి, రావిక్రింది సుబ్బరత్నం, బట్టు సుధాకర్‌రెడ్డి, జడి లక్ష్మయ్య, షేక్ మాబు, దేసు నాగేంద్రబాబు, దొడ్డ శేషాద్రి, పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



# ముండ్లమూరులో భూకంపం

## – భయంతో పరుగులు తీసిన జనం

**ముండ్లమూరు, మే 7, ప్రభాతవార్త**
ముండ్లమూరులో ఆదివారం ఉదయం భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. రెండు సెకన్ల పాటు భూమి కంపించింది. భూకంపం కారణంగా ప్రజలు భయంత ఇళ్లలో నుంచి పరుగులు తీశారు.

## ఏఐవైఎఫ్ జిల్లా నిర్మాణ మహాసభకు బయలుదేరిన కార్యకర్తలు

**దర్శి, మే 7, ప్రభాతవార్త**


అఖిల భారతీయ యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా నిర్మాణ మహాసభ జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కరుణానిధి ఆధ్వర్యంలో దర్శి నుంచి యువకులు బయలుదేరి వెళ్ళారు. ముందుగా వాహనానికి సీపీఐ దర్శి నియోజకవర్గ సహాయ కార్యదర్శి కోటంశెట్టి హనుమంతరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మాజీ దర్శి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జూపల్లి కోటేశ్వరరావు మాట్లాడారు. ఒంగోలు తరలివెళ్లిన వారిలో తిమోతి, మోసే, సలోమాన్, శంకర్, నరసింహ, అభిషేక్, త్రిలోకలు ఉన్నారు.

## ద్విచక్ర వాహనాలు ఢీకొని నలుగురికి గాయాలు

**ముండ్లమూరు, మే 7, ప్రభాతవార్త**

ముండ్లమూరు మండలంలోని శంకరాపురం గ్రామం దగ్గర ద్విచక్ర వాహనాలు ఢీకొని నలుగురికి తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. అద్దంకిలోని పీరికపాలెంకు చెందిన బి.చిన్న బ్రహ్మయ్య, కే.అనిల్‌కుమార్ అను వారు ముండ్లమూరులోని ఫంక్షన్ చూసుకుని అద్దంకికి వెళ్తుండగా శంకరాపురం దగ్గర ఎదురుగా వస్తున్న వాహనం ఢీకొని నలుగురికి గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. వీరిద్దరిని దర్శిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మన్యంవీరులు అల్లూరి సీతారామరాజు 99వ వర్ధంతి

**ఒంగోలు – ప్రభాతవార్త**


ప్రకాశంజిల్లా అల్లూరి సీతారామరాజు సేవా సమితి అధ్యక్షులు వి.వాసు ఆధ్వర్యంలో ఒంగోలు పట్టణంలోని ఎ1 ఫంక్షన్ హాలు ఎదురు ఏర్పాటు చేయబోతున్న అల్లూరి సీతారామరాజు విగ్రహ స్థలంలో ఆయనకు నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపి నాయకులు రావూరి బుజ్జి, ప్రభాస్, ఫ్యాన్స్ టౌన్ అధ్యక్షులు సిహెచ్.నాగరాజు, సుబ్బు,సాయి కాపుయువసేన జిల్లా అధ్యక్షులు బండారు సురేష్,షణ్ముఖ,జానీ ,రాజీవ్‌గాంధీ, సాయిచందు,సతీష్ శ్రీకాంత్‌లు పాల్గొన్నారు. అనంతరం అల్లూరి సీతారామరాజు సేవా సమితి అధ్యక్షులు వాసు మాట్లాడుతూ మాకు అల్లూరి సీతారామారాజు విగ్రహ ఏర్పాటుకు సహకరించిన ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డికి మాసేవా సమితి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని జూలై 4 తారీఖున సీతారామరాజు జయంతి సందర్భంగా విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమం భారీగా ఏర్పాటు చేయదల్చామని దానికి సంబంధించిన అతిధులను రాష్ట్ర వ్యాప్తంగా ఆహ్వానిస్తున్నామని అన్నారు. అనంతరం రావు బుజ్జి మాట్లాడుతూ ఒంగోలు నగరంలో చాలా విగ్రహాలు ఉన్నాయని కానీ స్వాతంత్ర్య సమరయోధులు మన్యం వీరులు అల్లూరి సీతారామరాజు విగ్రహం ఒంగోలు పట్టణంలో ఏర్పాటు చేయడం చాలా గర్వకారణం అని దీనికి పూర్తిగా సహకరించిన మా వాసన్నకు అలాగే ప్రణీత్‌రెడ్డికి మేము ఎల్లవేళలా వారికి అండగా నిలబడతామని ఎందుకంటే జిల్లాలో ఎక్కడా లేదు.సీతారామరాజు విగ్రహం అలాంటిది ఏ రోజు ఒంగోలు నగరంలో ఏర్పాటు చేయడానికి ప్రయత్నించిన సేవాసమితి అధ్యక్షులు వాసుకి నా ధన్యవాదాలు తెలియజేస్తూ భవిష్యత్తులో ఎవరైతే ఫ్రీడమ్‌ఫైటర్స్ ఉన్నారు.అలాంటి వారి విగ్రహాల కోసం ఒంగోలు నగరంలో ఏర్పాటు చేయడానికి బాలినేని శ్రీనివాసరెడ్డి సహకారంతో మేము ప్రయత్నం చేస్తామని తెలియజేస్తూ ప్రత్యేకంగా మా వాసన్నకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని బుజ్జి అన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న వైసీపీ నాయకులు

**కనిగిరి, మే 7, ప్రభాతవార్త**



కనిగిరిలోని పవిత్ర ఫంక్షన్ హాల్‌లో ముసాని వారి వివాహ వేడుకల్లో కనిగిరి జడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి, వైసీపీ నాయకులు వీరం రెడ్డి బ్రహ్మారెడ్డి, శ్రీహరిరెడ్డి, రమేష్‌రెడ్డి, ఫణీంద్రరెడ్డి తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## వీరాంజనేయస్వామి దేవస్థానంలో మాజీ మంత్రి పూజలు

**కనిగిరి, మే 7, ప్రభాతవార్త**



కనిగిరి పట్టణంలోని రామాలయం వీధిలో గల శ్రీవీరాంజనేయ స్వామి దేవస్థానంలో మాజీమంత్రి వర్యులు ముక్కు కాశిరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా శ్రీ వీరాంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు గోసుగుంట్ల పవన్ కుమార్, సెక్రటరీ శ్రీరామ్ హజరత్ కృష్ణ, కోశాధికారి ఒడేటి సుబ్బారావు ముక్కు కాశిరెడ్డినివాసంలో శేష వస్త్రంతో దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు జి.రామ స్వామి, ఉప్పాల నరసింహారావు, సేగు బాలాజీ, దావపూడి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి కనిగిరి నారాయణ ప్రభంజనం

**కనిగిరి, మే 7,ప్రభాతవార్త**



శనివారం విడుదలైన ఏపీ పదో తరగతి ఫలితాల్లో కనిగిరి ఎంఐ నారాయణ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. నారాయణ పాఠశాలకు చెందిన గ్రీ భవ్యాంజని 596/600 మార్కులు సాధించి ఏపీలో ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈసందర్భంగా పాఠశాల ఆర్‌ఐ విజయలక్ష్మీ మాట్లాడుతూ నారాయణ మేనేజ్‌మెంట్ వారు అందించే అద్భుతమైన అకాడమిక్ కరిక్యులమ్ తోటి ఉపాధ్యాయుల సమిష్టి కృషితో ఈ విషయ సొంతమైందన్నారు. కనిగిరిలో స్థాపించిన మొదటి బ్యాచ్‌తోనే రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల ఆనందంగా ఉందన్నారు. తమ పాఠశాలకు చెందిన 19 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా అందులో 14 మందికి 500పైగా మార్కులు వచ్చాయన్నారు. నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ విజయం ఇంతటితో ఆగదని, విజయపరంపర కొనసాగుతుందని తెలిపారు. అనంతరం పురవీధుల్లో టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. ఉత్తమ మార్కులు సాధించిన భవ్యాంజనికి కేక్ తినిపించి తల్లిదండ్రులు శ్రీనివాసరావు, శిరీషలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు, అకాడమిక్ డీన్ అన్వేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అద్భుత ఫలితాలు సాధించిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

**కనిగిరి, మే 7, ప్రభాతవార్త**

కనిగిరి ఆదర్శ పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అద్భుత ఫలితాలు సాధించి ఇతర పాఠశాలలకు ఆదర్శంగా నిలిచారు. 96మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 85 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 88.54శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ వివి రమణయ్య తెలిపారు. ఏ.మణికంఠ 582, ఎస్.పవన్‌కుమార్‌రెడ్డి 579, బి.మనోహర్‌రెడ్డి 576, ఎన్.వెంకట దివ్యలక్ష్మీ 576, టి.సిద్దార్థ 565 మార్కులు సాధించి ప్రతిభను చాటినట్లు తెలిపారు. ప్రథమ శ్రేణిలో 72మంది, ద్వితీయ శ్రేణిలో 13 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు. గణితంలో నూటికి నూరు మార్కులు సాధించిన వారు ఒకరు, సైన్స్‌లో నూటికి నూరు మార్కులు సాధించిన వారు ఒకరు ఉన్నారు. నూటికి 99 మార్కులనుమ్యాథ్స్‌లో ముగ్గురు, సైన్స్‌లో ఒకరు, సోషల్‌లో నలుగురు, ఇంగ్లీష్‌లో ఒకరు, హిందీలో ఒకరు, తెలుగులో ఒకరు సాధించడం జరిగిందన్నారు. 600మార్కులకు 550 మార్కులు పైన ఏడుగురు, 500 నుంచి 549 వరకు 15 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేసిన అధ్యాపక బృందానికి, ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ వివి రమణయ్య, ఎస్ఎంసీ చైర్మన్ గోపిశెట్టి బాలచెన్నారావు, వైస్ చైర్మన్ మహాలక్ష్మీ, కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు. కనిగిరి ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఆదర్శంతమైన ఫలితాలను సాధించి నందుకు సంతోషకరంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

## కొండపి ఇన్‌ఛార్జి వరికూటి చొరువతో దివ్యాంగుడికి ట్రైసైకిల్ అందజేత

**టంగుటూరు, మే 7, ప్రభాతవార్త**



సింగరాయకొండ మండలం శానంపూడి గ్రామంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక వైసీపీ గ్రామ నాయకులు వికలాంగుడైన రావినూతల ఏడుకొండలు అనే వ్యక్తికి ట్రై సైకిల్ కావాలని కొండపి నియోజకవర్గ ప్రజల మనిషి, వైసీపీ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు దృష్టికి తీసుకురాగా వెంటనే ఆయన స్పందించి ఆయన దివ్యాంగులకు సహాయం చేయడంలో ఎప్పుడు ముందుండే మన్నం వెంకయ్యకి చెప్పి దివ్యాంగుడికి ట్రై సైకిల్ ఇప్పించమని చెప్పడం జరిగింది. నేడు టంగుటూరులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సదరు వికలాంగుడికి జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు చింతపల్లి హరిబాబు, వైసీపీ సీనియర్ నాయకులు బీనీడి ఉదయ్‌కుమార్ మన్నం వెంకయ్య చేతుల మీదుగా ట్రై సైకిల్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికలాంగుల యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజేష్, పసుమర్తి వెంకట స్వామి, సింగరాయకొండ జేసీఎస్ కన్వీనం తన్నీరు సుబ్బారావు, శానంపూడి గ్రామ సర్పంచ్ బల్లికూర బ్రహ్మయ్య, గ్రామ పార్టీ కన్వీనర్ నారాయణ, సచివాలయ కన్వీనర్లు ఆదిపోగు రాములు(చిన్న), అడకా శ్రీరాములు, ఉపసర్పంచ్ రాంబాబు, సీనియర్ నాయకులు ఉప్పలపాటి సత్యనారాయణరాజు, యువనాయకులు కసుకుర్తి నవీన్, వార్డు సభ్యులు పంతగాని నరసింగరావు, ఏడుకొండలు, ప్రభాకర్ పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి తిరునాళ్ల, కంపకల్లి

**కనిగిరి, మే 7, ప్రభాతవార్త**



హనుమంతునిపాడు మండలంలోని చిన్నగొల్లపల్లిలో శ్రీ లక్ష్మీ చెన్నకేవవస్వామి తిరునాళ్ల ఎంతో వైభవంగా నిర్వహించారు. ఆదివారం తిరునాళ్లలో భాగంగా స్వామివారికి కంపకల్లి కార్యక్రమం నిర్వహించారు. తిరునాళ్లను పురస్కరించుకుని చుట్టు పక్కల అన్ని మండలాల నుంచి బక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారిని ప్రత్యేక పల్లకిపై గుడి చుట్టు ఊరేగింపుగా తీసుకొని వచ్చి కంపకల్లి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కనిగిరి సర్కిల్ పోలీసువారు సీఐ శివరామకృష్ణారెడ్డి కనిగిరి, వెలిగండ్ల, హెచ్‌ఎం పాడు ఎస్సైలు, సిబ్బంది ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు పర్యవేక్షించారు. పై కార్యక్రమాలు ఆలయ ధర్మకర్త రాఘవరెడ్డి పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. దేవస్థానములకు విచ్చేసిన భక్తులందరికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు.

# యూపిఐ మోసాల పట్ల జరభద్రం - జిల్లా ఎస్పీ మలికాగర్గ్

**ఒంగోలు క్రైమ్, మే 7, ప్రభాతవార్త**

మీ బ్యాంకు ఖాతాల సమాచారం క్రెడిట్/ డెబిట్ కార్డు నెంబరు, యూపీఐ పిన్; ఓటీపీ, సీవీవీ వంటి వివరాలు, డిజిటల్ చెల్లింపుల సమయాల్లో జరిగే మోసాలు పట్లప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో డిజిటల్ పేమెంట్లు చేయుటకు యూపీఐ యూజర్ల సంఖ్య భారీగా పెరిగిందని, దాంతో సైబర్ మోసగాళ్లు వివిధ మార్గాల ద్వారా మీ డబ్బులు దోచుకుంటారన్నారు. నేరగాళ్లు పేటీఎం, గూగుల్ పే ఫోన్ పే, ఇతర యూపీఐల ద్వారా డబ్బుల కోసం అభ్యర్ధన పంపడం, కేవైసీ లేదా మీ ఖాతా అప్‌డేషన్ పేరుతో మీ యూపీఐ పిన్‌ను చెప్పమని అడుగుతారని, తద్వారా మీ బ్యాంకు అకౌంట్, ఆధార్, పాన్ నెంబరులతో సహా మొత్తం డేటాతో యూజర్ బ్యాంకు ఖాతా నుంచి నేరుగా నగదును కాజేస్తారని తెలిపారు. మీ ఖాతాలో ఎలాంటి అనాధరైజ్డ్ చర్యలు జరగకుండా మీ ఈమెయిల్ ఐడీతో రిజిస్టర్ చేసుకోండి, అలాగే రెగ్యులర్‌గా మీ అకౌంట్‌ను చెక్ చేసుకోండి, యూపీఐ యాప్స్‌కు శక్తివంతమైన స్క్రీన్ లాక్‌ను ఏర్పాటు చేయడం మంచిది. మొబైల్ నెంబర్లను పాస్వర్డుగా ఉపయోగించకండి, ఎందుకంటే వాటిని సులభంగా హ్యాక్ చేసే అవకాశం ఉంది.



మీరు ఎవరైనా వ్యాపారికి పేమెంట్ చేస్తున్నట్లయితే యూపీఐ ఐడీని స్కాన్ చేసే సమయంలో వ్యాపారిని ఒకటికి రెండు సార్లు నిర్ధారణ చేసుకోవడం చాలా ఉత్తమం. మీకు తెలిసిన వ్యక్తి నుంచి రిక్వెస్ట్ మనీ ఆప్షన్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయాలనే విజ్ఞప్తి వస్తే వ్యక్తిగతంగా వారికి ఒకసారి ఫోన్ చేసి నిర్ధారించుకోండి, తెలియని వారి నుంచి మనీ రిక్వెస్ట్ వస్తే స్పందించకండి, ప్రతి నెలకి ఒకసారి మీ పిన్ నెంబరులను మార్చుకోవడం మంచిది. ఒక వేళ మీ పిన్ బహిర్గతమైందని మీకు అనుమానం వస్తే, వెంటనే దాన్ని మార్చుకోవడం మంచిది. ఆధార్ బయోమెట్రిక్‌ను యుఐడీ ఏఐ లేదా ఎం ఆధార్ మొబైల్ అప్లికేషన్ ద్వారాలాగ్ చేసుకోవడం మంచిది. ఆయా యూపీఐ పేమెంట్స్ యాప్స్ భారీగా ఆఫర్లను ఇస్తున్నాయని చెప్పిఒకటి,రెండు కంటేఎక్కువ యూపిఐ యాప్స్ వాడటం మంచిది కాదు.యూపీఐ యాప్స్‌ను ఎప్పటికప్పుడు తాజా వెర్షన్‌కి అప్‌గ్రేడ్ చేయడంతో మీ యూపీఐ ఖాతాలను సురక్షితంగా ఉండొచ్చు.ప్రజలు యూపీఐ మోసానికి గురయినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లేదా సైబర్ హెల్ప్‌లైన్ నెంబరు 1930కు కాల్ చేయాలని,లేదా నేషనల్ సైబర్‌క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ డబ్ల్యూడబ్ల్యూడ బ్ల్యూ. సైబర్‌క్రైమ్.జీఓవీ.ఇన్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ మలికాగర్గ్ తెలిపారు.

# పార్టీలో కష్టించి పనిచేసే వారికి తగిన గుర్తింపు లభిస్తుంది

**- మండల సచివాలయ కన్వీనర్ ఖాదర్‌భాషా జన్మదిన వేడుకల్లో గంగసాని**

**పామూరు టౌన్, మే 7, ప్రభాతవార్త**

నాయకులు అయినా, కార్యకర్తలైనా నమ్ముకన్న పార్టీకి కష్టించి పనిచేసే వారికి సరైన సమయంలో తగిన గుర్తింపు, ప్రాధాన్యత లభిస్తుందని వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుస్సేన్‌రెడ్డి తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మండల సచివాలయాలు, గృహసారధుల కన్వీనర్ షేక్ ఖాదర్‌భాషా 42వ జన్మదిన వేడుకలను మండలంలోని 25 పంచాయతీలకు చెందిన కార్యకర్తలు, వైసీపీ అభిమానుల నడుమ ఉత్సాహభరితంగా నిర్వహించారు. భారీ కేక్‌ను కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. పార్టీ సీనియర్ నాయకులు, ఒమేగా విద్యాసంస్థల అధినేత కల్లూరి రామిరెడ్డి అధ్యక్షత జరిగిన జన్మదిన కార్యక్రమాన్ని పురస్కరించుకుని పలువురు వక్తలు మాట్లాడుతూ పార్టీకి ఖాదర్‌భాషా చేసిన సేవలను కొనియాడారు. తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సాధించుకునేందుకు నిజాయితీ, నిబద్ధతతో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ వద్ద మండలంలో కష్టించి పనిచేసే కార్యకర్తగా తగిన ప్రాధాన్యతను సంతరించుకున్న వ్యక్తిగా ఆయనను కొనియాడారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత ఖాదర్‌భాషా మాట్లాడుతూ తన తండ్రి నుంచి వారసత్వాన్ని అందిపుచ్చుకున్నామని, ఆది నుంచి కాంగ్రెస్‌లో కొనసాగి, దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి మరణానంతరం ఆయన ఆశయాలకు అనుగుణంగా పయనిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన వైసీపీలో చేరి ఎన్నో ఒడిదుడుకులు ఎదరైనప్పటికి నమ్మిన సిద్ధాంతాల కొరకు నాటినుంచి నేటి వరకు కృషిచేస్తున్నామని, అందుకు గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి నాయకులు కల్లూరి రామిరెడ్డి, హుస్సేన్‌రెడ్డి, జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, ఉపసర్పంచ్ యాదాల సాయికిరణ్‌ల ప్రోత్సాహం ఉందన్నారు. 2024లో కనిగిరి దుర్గంపై తిరిగివైసీపీ జెండాను ఎగురవేయడం లక్ష్యంగా కార్యకర్తలను సమాయత్తం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బూత్ కమిటీ అధ్యక్షులు గట్ల విజయభాస్కర్‌రెడ్డి, మండల వైస్ ఎంపీపీ షేక్ రషీద్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, ఒమేగా విద్యాసంస్థల అధినేత కల్లూరి రామిరెడ్డి, మాజీ



సింగిల్ విండో చైర్మన్ చల్లా సుబ్బారావు, బొట్లగూడూరి ఎంపీటీసీ పోలినేని శ్రీనివాసులు, వాయినేని రాఘవ, పిడుగు శ్రీనివాసులు, నారాయణస్వామి మాజీ ట్రస్టు బోర్డు చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, మంచికంటి మధు, షేక్ బారా షరీఫ్, వార్డుమెంబర్లు జిలాని భాషా, నారాయణ రెడ్డి, ఇనిమెర్ల సర్పంచ్ సిద్దమూర్తి లక్ష్మీనారాయణరెడ్డి, షేక్ హాజిమల్లాన్ పాల్గొన్నారు.

## గోల్డ్ మర్చంట్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**- ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి**

**ఒంగోలు కార్పొరేషన్, మే 7, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ బులియన్, గోల్డ్, సిల్వర్ డైమండ్, అసోసియేసన్ వారి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఒంగోలు ఏఐ ఫంక్షన్ హాల్ నందు, ఒంగోలు గోల్డ్, సిల్వర్, డైమండ్, అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ ఆర్యవైశ్యులందరూ నా ఆత్మీయులని ఎవరికి ఏ సహాయం కావాలన్నా అందుబాటులో ఉంటానని తెలిపారు. గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ సమస్యలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఒంగోలు గోల్డ్ మర్చంట్ అసోసియేషన్, సభ్యులు సేవా కార్యక్రమాలలో ముందుంటారని తెలిపారు. నూతన కార్యవర్గం సేవా కార్యక్రమాలు చేయాలని అన్నారు. నూతనంగా ఏర్పడిన కార్యవర్గాన్ని బాలినేని అభినందించి శాలువాతో సన్మానించారు. అనంతరం నూతన కార్యవర్గం బాలినేని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, రాష్ట్ర అధ్యక్షులు కపిల్ వాయ్, విజయ్‌కుమార్, చీఫ్ ఆర్గనైజర్ శాంతిలాల్, ప్రధాన కార్యదర్శి బొమ్మిరెడ్డి శంకర్, ఒంగోలు సంఘం అధ్యక్షులు తాతా ప్రసాద్, కార్యదర్శి ఫేర్ రమేష్‌కుమార్, చైర్మన్ దాసర నారాయణరావు, స్పీకర్ గ్రందిచెంచురామారావు, రాష్ట్రం నలుమూలల నుంచి అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీవేణుగోపాల స్వామి వార్షిక బ్రహ్మోత్సవ కళ్యాణోత్సవం

**నాగులుప్పలపాడు, మే 7, ప్రభాతవార్త**



ఉప్పుగుండూరులోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణు గోపాలస్వామి వార్షిక బ్రహ్మోత్సవ కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఈ కళ్యాణంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పెంటాల జ్యోతి శ్రీనివాసరావు, ఈవో మీనిశెట్టి శ్రీనివాస్, పూజారి దీవి శ్రీధర్, మాదాసు రాంబాబు, యు.వాసు, కొంజేటి సురేష్, పి.చెన్నకేశవులు, మాగులూరి శ్రీను,బెల్లం హరిబాబు, బియ్యపు రవి, సిబ్బంది వేణు, సుబ్బారావు, భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మెడికల్ షాపును ప్రారంభించిన బాలినేని

**ఒంగోలు కార్పొరేషన్, మే 7, ప్రభాతవార్త**

ఒంగోలులోని 60 అడుగుల రోడ్డులో మెడికల్ షాపును ఆదివారం ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ మూర్తి, వేమూరి మాల్యాద్రి, డాక్టర్ జీవీ కృష్ణయ్య, కార్పొరేటర్ అంగిరేకుల గురవయ్య, కొత్త శ్రీనివాసరెడ్డి, వడ్డేబోయిన అమర్నాథ్‌రెడ్డి, వెంకట్, దినేష్, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టెన్నీస్ బాల్ టోర్నీకి హాజరైన మేయర్

**ఒంగోలు కార్పొరేషన్, మే 7, ప్రభాతవార్త**



ఒంగోలులోని సంఘమిత్ర హాస్పిటల్ బైపాస్ దగ్గర ఉన్న క్లబ్ స్క్వేర్‌లో ఒంగోలు ప్రీమియర్ లీగ్ సమ్మర్ క్రికెట్ స్పెషల్ 2023 టెన్నీస్ బాల్ ఇండోర్ టోర్నీకి ముఖ్య అతిథిగా నగర మేయర్ గంగాడ సుజాత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులకు ప్రోత్సాహం అందించి టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బేతంశెట్టి హరిబాబు, శైలజ, 24వ డివిజన్ కార్పొరేటర్ క్లబ్ స్క్వేర్ ఓనర్ బేతంశెట్టి సిద్ధు, మానస హాస్పిటల్ డాక్టర్, కార్యనిర్వాహకులు జంగా భాస్కర్, చిక్కాల కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో వైసీపీదే విజయం

**- రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్**

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు**




ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాల పథకాలతో ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు విరాజిల్లు తున్నాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభి వృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. మండలంలోని తోకపల్లి సచివాలయం పరిధిలోని సోమేపల్లి గ్రామంలో ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పంచాయతీలోని బోరు బటన్ నొక్కి ప్రారంభించారు. స్థానికులు రోడ్లు, కాలువలు, విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాట్లు తదితర సమస్యలను మంత్రికి విన్నవించుకున్నారు. తక్షణమే సమస్యలు పరిష్కరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి సురేష్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతోనే తాము ఆర్థికంగా నిలదొక్కుకున్నామని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారని అన్నారు. గత ప్రభుత్వంలో ఈ స్థాయిలో సంక్షేమ పథకాలు అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. ఒక కుటుంబానికి లక్ష రూపాయలకు పైగా లబ్ది చేకూరిందని ఆర్థికంగా ఎంతో వెసులుబాటు లబ్ది చెందిందని అన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, గ్రామసర్పంచ్ జిల్లెల మల్లీశ్వరి, ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య, పంచాయతీ రాజ్ డీఈ సుబ్బారెడ్డి, ఆర్‌డబ్ల్యూసీ ప్రతాప్‌రెడ్డి, పెద్దారవీడు ఎంపీడీఓ నాసర్‌రెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ రమేష్, అగ్రికల్చర్ ఏవో బుజ్జిబాయ్, ఈవోఆర్డీ ఇన్‌ఛార్జి బాలకోటయ్య, వైసీపీ గుండారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్‌లు ఆదినారాయణ, మూల రమణారెడ్డి, నాగ రాజు, ఎంపీటీసీ భాగ్యలక్ష్మీ, పకీరయ్య, నాయకులు రమణారెడ్డి, ఈశ్వర రెడ్డి, కేశవయ్య, సొంటి నాగార్జునరెడ్డి,వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చారిత్రక మంచినీటి దొరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి:గఫూర్

**కనిగిరి, మే 7, ప్రభాతవార్త**

కనిగిరి పట్టణంలోని చారిత్రక మంచినీటి దొరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడంలో భాగంగా 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.25లక్షలతో నూతనంగా దొరువు వద్ద నుంచి శ్రీ విజయ మార్తండేశ్వర స్వామి ఆలయం వరకు నిర్మిస్తున్న సీసీ రోడ్డును కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్ ఆదివారం పరిశీలించారు. సీసీ రోడ్డు నిర్మాణం విషయంలో నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేయాలని కాంట్రాక్టర్‌ను మున్సిపల్ చైర్మన్ ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్ మాట్లాడుతూ దొరువు వద్ద నుంచి విజయ మార్తండేశ్వర స్వామి ఆలయం వరకు శరవేగంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు సాగుతున్నాయని, నిర్మాణ పనులు పూర్తయితే విజయ మార్తండేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అదే విధంగా రోడ్డు నిర్మాణం పూర్తి కాగానే విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి రాత్రి వేళల్లో కూడా స్వామిని దర్శించుకునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రహదారికి ఇరువైపులా మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంపొందించి ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కాశీం కరీమున్, సాయిబాబా దేవస్థానం అధ్యక్షులుదేవకి సుబ్రహ్మణ్యం, విజయ మార్తండేశ్వర స్వామి దేవస్థానం అధ్యక్షులు దొడ్ల మల్లిఖార్జున, సచివాలయం శానిటరీ సెక్రటరీ మాల కొండయ్య, కాంట్రాక్టర్ భాస్కర్, వైసీపీ నాయకులు అరుణోదర్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## విజయవంతంగా ముగిసిన నీట్(యుజీ) పరీక్షలు

**చీరాల, మే 7,ప్రభాతవార్త**



సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, చీరాలలో నీట్(యుజీ)-2023 పరీక్షలు కళాశాలలో విజయవంతంగా ముగిసినట్లు కళాశాల ప్రధాన అధ్యాపకులు డాక్టర్ మొయిద వేణు గోపాలరావు తెలిపారు. ఆదివారం స్టేషనల్ టెస్టింట్ ఏజన్సీ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న నీట్ నేషనల్ ఎలిజిబిలిటి కమ్ ఎంట్రన్స్ టెస్ట్‌కు హాజరైన అభ్యర్థులకు నిబందనల మేరకు అవసరమైన సౌకర్యాలతో పాటు కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేసి పరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు. నీట్ పరీక్షల్లో 576 మందికి గాను 565 మంది అభ్యర్థులు హాజయ్యారు. ఈ పరీక్షలకు ఎస్కే అలీ సాహెబ్, సిటి కోఆర్డినేటర్ యు.రాధా కుమారి, డాక్టర్ బీవీ రాఘవయ్య అబ్జర్వర్లుగా విచ్చేశాఉ. డాక్టర్ ఎస్‌విడి అనిల్‌కుమార్ డిప్యూటీ సూపరింటెండెంట్‌గా వ్యవహారించారు.

## అన్నదాన వృద్ధాశ్రమానికి నిత్యవసర సరుకులు పంపిణీ

**చీరాల, మే 7, ప్రభాతవార్త**



చీరాల ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలలో భాగంగా వాకింగ్ సభ్యుడు శ్రీరాం చెంగల రాయుడు పెండ్లీ రోజు సందర్భంగా ఆదివారం స్థానిక కోటయ్య అనాథ వృద్ధాశ్రమానికి బియ్యం, కందిపప్పు, నూనె మొదలగు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. నిత్యం ప్రజా సేవ కార్యక్రమాలు చేస్తున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులను పలువురు అభినందించారు. కార్యక్రమంలో అమరా వీరాంజనేయులు, పోలుదాసు రామకృష్ణ, శ్రీరాం రమేష్, డీవీ సురేష్, ఎంఎస్ చారుగుళ్ళ ప్రసాద్, చింతా రమేష్, పూర్ణచంద్రరరావు, సుధాకర రావు, చలపతి,దండ నారాయణరావు, ఉమామహేశ్వరరావు, వాకర్స్ పాల్గొన్నారు.

## సత్యసాయి సేవాదళ్ ఆధ్వర్యంలో చెస్ పోటీలు

**చీరాల, మే 7, ప్రభాతవార్త**



చీరాల కొట్ల బజారులోని శ్రీ సత్య సాయి భజన మండలి నందు ఆదివారం చిన్నారులకు చెస్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. చెస్ అకాడమి వారు చిన్నారులకు ఈ చెస్ టోర్నమెంట్ నిర్వహించగా ఎంతో ఉత్సాహంగా 65మంది చిన్నారులు పోటీల్లో పాల్గొన్నారు. 32 బోర్డులలో మొత్తం 5దశలలో పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ కోఆర్డినేటర్ రాంబాబు, జిల్లా యూత్ కోఆర్డినేటర్ సాయిచందు, కన్వీనర్ రవీంద్రబాబు, చెస్ మాస్టర్ ఆంజనేయులు, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చీరాలలో టీడీపీ బలోపేతానికి కృషి చేస్తా

**- కాండ్రు శ్రీనివాసరావు**

**చీరాల టౌన్, మే 7, ప్రభాతవార్త**



చీరాలలో టీడీపీ బలోపేతానికి కృషి చేస్తానని టీడీపీ బీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంగళగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ కాండ్రు శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక రామాపురంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానం వర్గం ఆదేశం మేరకు బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసేందుకు తనవంతు కృషి చేస్తానని చీరాలలో పార్టీ పరిస్థితిని అధ్యయనం చేసిన అధిష్టాన వర్గం తనకు కూడా బాధ్యతలు అప్పగించిందని, ఆ నేపథ్యంలోనే తాను చీరాల రావడం జరిగిందన్నారు. చీరాల నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి కొండయ్య తనను కలుపుకొని వెళ్తే ఆయనతో కలిసి తాము పనిచేస్తానని రానున్న ఎన్నికల్లో చీరాల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసేందుకు పూర్తిగా కృషి చేస్తానని ఆయన అన్నారు. చీరాల నియోజక వర్గంలో వెనుకబడిన తరగతులకు ప్రత్యేకించి చేనేతలకు జగన్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని చీరాల నియోజకవర్గంలో ప్రచార జాత నిర్వహిస్తూ వివరిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## పేద ఇంటిలో ఆణిముత్యం

**- 585 మార్కులు సాధించిన విద్యార్దిని వంటరి ప్రవళిక**


**చీరాల టౌన్, మే 7, ప్రభాతవార్త**



కృషి పట్టుదలే ఉన్నతికి సోపానం అని నిరూపించింది ఆ విద్యార్థిని. తల్లిదండ్రులు ఇద్దరు కూలి పనులు చేసుకునే వారే. పేదరికం వెంటాడుతున్నప్పటికి ఆ విద్యార్థిని ఏకాగ్రతను కోల్పోకుండా విద్యను అభ్యసించింది. అధ్యాపకులను అనుసరిస్తూ చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదివింది. స్థానిక పేరాల పెరిరాస్ హైస్కూల్లో 10వ తరగతి చదువుతున్న విజయనగర్ కాలనీకి చెందిన వంటరి ప్రవళిక అనే విద్యార్థికి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి ఫలితాల్లో 600గాను 585 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా పెరిరాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ సుప్రసన్న మాట్లాడుతూ తమ స్కూల్ విద్యార్థిని ప్రవళికను 585 మార్కులు రావడం గర్వకారణం అన్నారు. ప్రవళిక విద్యని చూసి స్కూల్ ఫీజు కూడా మాజీ ప్రిన్సిపాల్ మెగోమి సహకారంతో స్పాన్సర్ ఫీజు కట్టి చదివించారని వారు చూపించిన ప్రోత్సాహానికి ప్రవళిక చదువులో రాణించిందని అన్నారు. అదే విధంగా స్కూల్లో మరో నలుగురు విద్యార్థులకు 500లకు పైగా మార్కులు వచ్చాయన్నారు. విద్యార్థినీ, ఉత్తమ ప్రతిబ పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులు, బంధువులు విద్యార్థిని ప్రవళికకు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఏసీబీ టోల్ ఫ్రీ గోడ పత్రాలు

**నాగులుప్పలపాడు, మే 7, ప్రభాతవార్త**



ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అరికట్టేందుకు ప్రభుత్వం 14400 టోల్ ఫ్రీ నంబరు తీసుకువచ్చిన నేపథ్యంలో ఏసీబీ అధికారులు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రజలకు అవగాహన కల్పించేలా నెంబరుతో కూడిన గోడపత్రాలను మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు వద్ద ఆదివారం ఏసీబీ అధికారులు అంటించారు. ఎంపీడీ ,తహశీల్దార్, హౌసింగ్, వ్యవసాయశాఖ, పోలీసు స్టేషన్ ఉపాధి హామీ కార్యాలయం, వెలుగు కార్యాలయాల వద్ద ఏసీబీ టోల్‌ఫ్రీ నెంబరు కరపత్రాలు అంటించారు.

# ఛత్తీస్‌గఢ్ మద్యం సిండికేట్‌లో రూ.2వేల కోట్ల అవినీతి!




**రాయ్‌పూర్, మే 7:** రాష్ట్రంలో కొనసాగిన అక్రమ మద్యం సిండికేట్‌లో కీలకపాత్రపోషించింది ఐఎఎస్ అధికారి అనిల్ తుటేజా అని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గుర్తించారు. ఛత్తీస్‌ఘడ్‌లో ఉన్న ఈ లిక్కర్ సిండికేట్ మద్యం వ్యాపారి అన్వర్ ఢేబర్ ఆధ్వర్యంలో నడిచిందని, అవినీతి సొమ్ముకూడా ఎన్నికల కోసం వినియోగించారని ఆరోపించింది. 2019 నుంచి 2022 వరకూ లెక్కలురాని అక్రమ మద్యం అమ్మకాలు రాష్ట్రంలో సుమారు 30నుంచి 40శాతం వరకూ ఉందని వెల్లడించింది. రాయ్‌పూర్‌లో ముందురోజు ప్రత్యేకకోర్టులో దాఖలుచేసిన దరఖాస్తులు లిక్కర్ బిజినెస్‌మెన్ అన్వర్ దేబర్‌కు రిమాండ్ ఇవ్వాలని కోరింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఆయన్ను అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరచగా నాలుగురోజుల ఇడి కస్టడీకి ఆదేశించింది. అక్రమ మద్యం కేసుకు సంబంధించి ఛత్తీస్‌ఘడ్‌లో ఇడి అధికారులు, ఆదాయపు పన్నుశాఖ ప్రాసిక్యూషన్ ఫిర్యాదు ఆధారంగా కేసుల నమోదుచేసింది. అనిల్ టుటేజా మరికొందరు అధికారులపైనా ఈ చర్యలు చేపట్టింది ఛత్తీస్‌ఘడ్‌లో ఒక క్రిమినల్ సిండికేట్ పనిచేస్తోందని, కీలకమైన రాష్ట్రశాఖల ప్రత్యేకించి ఎక్సైజ్‌శాఖ, రాష్ట్రప్రభుత్వరంగ సంస్థల ఉన్నతస్థాయి నిర్వహణను నియంత్రించడం ద్వారా అక్రమంగా సొమ్ములు వసూలు చేస్తోందని ఇడి ఆరోపించింది. సిండికేట్‌లో ప్రభుత్వ ఉన్నతస్థాయి అధికారులు, ప్రైవేటువ్యక్తులు, రాష్ట్రప్రభుత్వ రాజకీయ అధికారులున్నారు. టుటేజా వ్యవహారాలను నిర్వహించేవారని అన్వర్‌తోపాటు ఈ అక్రమ సిండికేట్‌కు ఆయన కింగ్‌పిన్‌గా ఉన్నట్లు వెల్లడించింది. మద్యం వ్యాపారి అన్వర్ ద్వారా టుటేజాకు 14.41 కోట్లు డెలివరీచేసినట్లు నిర్దిష్టమైన డిజిటల్ ఆధారాలు న్యాయని వెల్లడించింది. మూడు రకాలుగా అక్రమ మద్యం సొమ్ము వసూలు చేసింది.

రాష్ట్రంలో మద్యం సేల్ చేసినందుకు సరఫరాదారుల నుంచి అక్రమంగా కమీషన్ వసూలు చేయడం, ప్రభుత్వ దుకాణాలనుంచి అధిక రికార్డ్ అకౌంటెడ్ కంట్రీ లిక్కర్ అమ్మకం రాష్ట్రంలో డిస్టిల్లర్లను నిర్వహించేందుకు అనుమతించేందుకు చెల్లించే వార్షిక కమీషన్ వీటిలో ఉన్నాయి. రాష్ట్రంలోని ఎక్సైజ్‌పాలసీని 2017లో సవరించారు. ఛత్తీస్‌ఘర్ రాష్ట్ర మార్కెటింగ్ కార్పొరేషన్ దుకాణాలద్వారా రాష్ట్రంలో మద్యం రిటైల్‌చేసే బాధ్యతతో సృష్టించారు. 2019లో అన్వర్‌ఢేబర్ మేరకే అరుణ్‌పతి త్రిపాఠిని సిఎస్‌ఎంసిఎల్ మేనేజింగ్‌డైరెక్టర్‌గా నియమించినట్లు ఇడి అభియోగాలు నమోదుచేసింది. సిఎస్‌ఎంసిఎల్ ద్వారా సేకరించిన మద్యంపై వసూలుచేసిన లంచం కమిషన్‌ను పెంచడానికి కార్పొరేషన్ నిర్వహించే దుకాణాల్లో ఎన్‌ఏపి మద్యం అమ్మకానికి అవసరమైన ఏర్పాట్లుచేసేందుకు త్రిపాఠికి బాధ్యతలు అప్పగించారని, ఈ ఆపరేషన్‌లో త్రిపాఠికి అన్వర్ సీనియర్ ఐఎఎస్ అధికారులు మద్దతిచ్చారని వెల్లడించింది. 2019లో డిస్టిల్లర్లు ఒక్కోకేసు కమిషన్‌కింద 75 చెల్లించాలని డిస్టిలర్లను డిమాండ్‌చేసినట్లు ఇడి దర్యాప్తులో తేలింది. అయితే అన్వర్ ల్యాండెం గోల్డెన్ దామాషా ప్రకారం పెంచుతామని హామీ ఇచ్చారని ఇడి వివరించింది. సిండికేట్‌మద్యం కేసుల విక్రయాలపై భారీ మొత్తం కమిషన్‌వసూలుచేయడం ప్రారంభించింది. సేకరించిన మొత్తంలోఎక్కువభాగం అన్వర్‌కు ఇచ్చారు. అతను దానిలో ఎక్కువభాగాన్ని రాజకీయ పార్టీలకే పంపుతున్నాడు. 2019నుంచి 2022వరకూ రాష్ట్రంలోని మొత్తం మద్యం విక్రయాల్లోసుమారు 30నుంచి 40శాతం ఈతరహా విక్రయాలే జరిగినట్లు ఇడి వివరాలలో తేలింది. డిస్టిల్లర్లు, స్థానిక ఎక్సైజ్ అధికారులకు చెల్లించిన తర్వాత అన్వర్ గరిష్టంగా మిగిలినమొత్తాన్ని తీసు కున్నారు. తనకు మరియు టుటేజాకు ఉద్దేశించిన 15శాతం వాటాను తీసివేసిన తర్వాత అతను రాష్ట్రం లోని అత్యున్నతరాజకీయ అధికారుల ఆదేశాల మేరకు రాజకీయ నాయకులకు సరఫరా చేసేవాడని ఇడి ఆరోపించింది. 2019నుంచి జరిగిన ఈ అవినీతిలో సుమారు రెండువేల కోట్లకుపైగా అవినీతి జరిగిందని ఇడి దర్యాప్తులో వెల్లడించింది. అన్వర్ తన పేరు బయటకి రాకూడదని తన అసోసియేట్ వికాస్ అగర్వాల్‌ను ఏర్పాటు చేసాడని ఇడి వెల్లడించింది. ఆయన దుబాయ్‌లో ఉన్నాడని, అక్రమంగా సం పాదించిన సొమ్ములన్నీ పెట్టుబడులు పెట్టామని చెప్పారు. తన క్లయింట్‌తరఫు కేవలం రాజకీయ ప్రేరేపితమని అన్వర్‌తరఫు న్యాయవాది రాహుల్ త్యాగి శనివారం వాదనలు చేసారు.



## అందరూ మహిళలతోనే వచ్చే యేడాది రిపబ్లిక్‌డే కవాతు!

**న్యూఢిల్లీ, మే 7:** వచ్చే ఏడాది నిర్వహించే గణతంత్ర దినోత్సవ పేరేడ్‌ను పూర్తిగా మహిళలతోనే పేరేడ్ నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదన చేస్తోంది. ఇందుకు సంబంధించి కంటింజెట్లు, మార్చింగ్, బ్యాండ్లు, శకటాలు ప్రదర్శనలు అన్నింటినీ కూడా పూర్తిగా మహిళలతోనే నిర్వహించాలని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఆదివారం ప్రకటించారు. మిలిటరీ, ఇతర అన్ని ప్రభుత్వ, ప్రైవేటురంగాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని ప్రోత్సహిస్తూ మహిళాసాధికారతను పెంపొందించేందుకుగాను రిపబ్లిక్‌డే పేరేడ్‌ను వేదికగా చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. రక్షణరంగంలోని అన్ని విభాగాలకు ఈమేరకు నోట్‌ను సర్క్యులేట్‌చేసారు. ప్రభుత్వశాఖలకు సైతం ఇదే సమాచారం అందించారు.

ఇప్పటినుంచే ఆ దుకు సంబంధించిన ప్రణాళికలు రూపొందించు కోవాలని తెలిపింది. కర్తవ్యపథ్‌లో ఈ పేరేడ్‌ను నిర్వహిస్తారు. గత మార్చినెలలోనే అన్నిశాఖలకు, మిలిటరీలోని అన్ని విభాగాలకు లేఖలు పంపిం చారు. 2024 రిపబ్లిక్‌డే కవాతును కేవలం మహిళలతోనే నిర్వహించాలని నిర్ణయం చామని సీనియర్ ప్రభుత్వ అధికారి ఒకరు తెలిపారు. హోంశాఖ, సాంస్కృతికశాఖ, పట్టణాభివృద్ధిశాఖలు ఈమేరకు ప్రణాళికలను వివరించారు. ఆర్మీ అధికారులు తమకు ఈలేఖ అందిందని, ఎలా అమలుచేయాలన్న అంశంపై పరిశీలన జరుపుతున్నట్లు తెలిపారు. ఫ్లైపాస్ట్ అంటే భారత సాయుధ సంపత్తికి నిదర్శనంగా నిలుస్తుంది. ఆదేరోజు దేశ స్వాతంత్ర్య సమరయోధులను కూడా సత్కరిస్తుంది. రక్షణ రంగాలకు, పారామిలిటరీ యూనిట్లు ఇప్పటికే కంటింజెంట్‌కమాండర్లు, డిప్యూటీ కమాండర్లుగా మహిళలనే నియమిస్తున్నాయి. 2015లో మొట్ట మొదటిసారి అందరు మహిళలే ఉన్న కంటిం జెంట్ త్రివిధ దళాల్లో రూపొందింది కవాతు చేయించారు.

2019లో కెప్టెన్ శిఖా సుర్భి మొట్టమొదటి మహిళా అధికారిగా ఆర్మీ స్టంట్ నిర్వహించారు. ఆర్మీకి చెందిన డేర్‌డెవిల్స్ టీమ్‌లో ఆమె సభ్యురాలు. వచ్చే ఏడాది కెప్టెన్ తానియా షెర్గిల్ అందరు పురుషులే ఉన్న కంటింజెంట్‌ను పర్య వేక్షిస్తారు. 2021లో ఫ్లైట్ లెఫ్టినెంట్ భావనా కాంత్ మొట్ట మొదటి మహిళా యుద్ధవిమాన పైలట్‌గా పెరేడ్‌లో పాల్గొన్నారు.



## మేఘాలయ అధికారపార్టీలో పిడిఎఫ్ విలీనం!

### సిఎం కోన్రాడ్ సంగ్మా సమక్షంలో విలీనపత్రాల అందచేత

**షిల్లాంగ్, మే 7:** పీపుల్స్ డెమొక్రటిక్‌ఫ్రంట్ ప్రస్తుతం మేఘాలయలోని అధికారంలో ఉన్న నేషనల్‌పీపుల్స్ పార్టీలో విలీనం అవుతున్నట్లుప్రకటించింది. ముఖ్యమంత్రి ఎన్‌పిపి చీఫ్ కోన్రాడ్ సంగ్మా సమక్షంలోనే ఈ విలీనం జరిగింది. పిడిఎఫ్ విలీనానికి సంబంధించిన పత్రాలపై సంతకాలు చేసింది. అలాగే పార్టీ ఎమ్మెల్యేలు బంటీదార్ లింగ్డో, గావిన్ మైలియమ్‌లు ఇపుడు ఎన్‌పిపిలో అధికారికంగా చేరినట్లయింది. ఈ విలీనం సమిష్టికృషిఫలితంగా జరిగిందని, రాష్ట్ర ప్రజలకోసం ఈ విలీనంచేసినట్లు ప్రకటించారు. ఎమ్మెల్యేలు బంటీదార్ లింగ్డో, గావిన్ ఎం మైల్లియమ్ ఇతర మద్దతుదారు పిడిపినుంచి ఎన్‌పిపి కుటుంబంలోకి వచ్చారని, ఎన్‌పిపి పట్ల ఉన్న విశ్వాసం నమ్మకంతోనే విలీనానికి సిద్ధం అయినట్లు తెలిపారు. ఈ విలీనంతో ఎన్‌పిపి ఎమ్మెల్యేలు 60 మందిసభ్యులున్న శాసనసభలో 28కిపెరిగింది. పార్టీ నిక్కచ్చి మెజార్టీ సాధించేందుకు కేవలం మూడుసీట్లు మాత్రమే తక్కువగా ఉంది. 2023లో మేఘాలయ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. గావని మైలిమ్ పిడిఎఫ్ అధ్యక్షుడుగా ఉన్నారు. అలాగే సోహ్రా అసెంబ్లీనియోజకవర్గంనుంచి నెగ్గారు. బంటీడార్ లింగ్డో కూడా మాక్రైన్రూ నియోజకవర్గం నుంచి గెలిచారు.

# ఒక్క ఆరోపణ రుజువు చేసినా ఉరేసుకుంటా : బ్రిజ్ భూషణ్





**న్యూఢిల్లీ, మే 7:** తనపై క్రీడాకారులు చేస్తున్న ఆరోపణల్లో ఏ ఒక్కటి రుజువు చేసినా తాను ఉరేసుకుంటానని రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు, బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ సవాల్ చేశారు. దేశానికి చెందిన టాప్ రెజ్లర్లు భజరంగ్ పునియా, వినేష్ ఫొగాట్, సాక్షి మాలిక్, తదితరులు బ్రిజ్‌భూషణ్‌ను అరెస్ట్ చేయాలని జంతర్‌మంతర్ వద్ద కొన్నిరోజులుగా ధర్నా చేస్తున్నారు. దీనిపై భూషణ్ స్పందించారు. ఒక్క ఆరోపణ నిరూపించినా ఉరేసుకుంటాను. ఈ విషయం ఇప్పుడు ఢిల్లీ పోలీసుల వద్ద ఉంది. అందువల్ల దీన్ని గురించి ఎక్కువ మాట్లాడను. వారి వద్ద వీడియో ఆధారం ఏమైనా ఉందా అని నేను తొలిరోజు నుంచి అడుగుతున్నాను. బ్రిజ్‌భూషణ్ రావణుడివంటివాడా అని మీరు రెజ్లింగ్‌కు సంబంధించినవారిని ఎవరినైనా అడగండి. రెజ్లింగ్ కోసం, దేశం కోసం నాజీవితంలో 11 యేళ్లు వెచ్చించాన్ను అని వ్యాఖ్యానించిన వీడియోను బ్రిజ్‌భూషణ్ విడుదల చేశారు.

సుప్రీంకోర్టు జోక్యంతో ఫిబ్రవరి 28న బ్రిజ్‌భూషణ్‌పై ఎఫ్‌ఐఆర్ నమోదైంది. ఇది తమ తొలి విజయమని రెజ్లర్లు ఆ సందర్భంగా వ్యాఖ్యానించారు. గతంలో బ్రిజ్‌భూషణ్ మాట్లాడుతూ తాను అమాయకుడినని అన్నారు. దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తానన్నారు. న్యాయవ్యవస్థపై నమ్మకముందన్నారు. మీకు జంతర్‌మంతర్‌లో న్యాయం జరగదు. మీకు న్యాయం కావాలంటే పోలీస్ స్టేషన్‌కు వెళ్లండి. కోర్టులను ఆశ్రయించండి. కానీ, వారు ఈ విషయాన్ని ఇప్పటి వరకూ చేయలేదు. దూషణలు కొనసాగిస్తున్నారు. న్యాయస్థానం ఏది నిర్ణయించినా మేం అంగీకరిస్తాం అని బ్రిజ్ భూషణ్ తెలిపారు.

**రెజ్లర్ల ఆందోళనకు రైతు సంఘం మద్దతు:** బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్‌ను పదవి నుంచి తొలగించాలని కోరుతూ రెజ్లర్లు చేపట్టిన ఆందోళనకు రైతు సంఘం, సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కెఎం) మద్దతు ప్రకటించింది. రెజ్లర్ల ఆందోళనకు సంఘీభావం తెలియజేయడానికి సంఘం నేతలు ఆదివారం ఢిల్లీకి బయలుదేరారు. ఢిల్లీ సరిహద్దు రాష్ట్రాల నుంచి ఖాప్ పంచాయతీ నేతలు కూడా రెజ్లర్లు ఆందోళన చేస్తున్న జంతర్‌మంతర్‌కు చేరుకునేందుకు బయలుదేరడంతో ఢిల్లీ సరిహద్దుల్లో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు.

బ్రిజ్‌భూషణ్‌ను పదవి నుంచి తొలగించాలంటూ జంతర్‌మంతర్ వద్ద గత 11 రోజులుగా రెజ్లర్లు ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే. ఆదివారం వారికి సంఘీభావం తెలిపేందుకు పంజాబ్,హర్యానా,ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన రైతు నేతలు ఢిల్లీకి బయలుదేరారు. ఈ క్రమంలో టిక్రీ సరిహద్దు వద్ద రైతులను పోలీసులు అడ్డుకున్నారు. ప్రైవేట్ వాహనాలను మాత్రమే అనుమతిస్తామని, ట్రాక్టర్లకు అనుమతి లేదని తిప్పి పంపుతున్నారు. ఒకరోజు సంఘీభావం తెలిపేందుకు తాము ఢిల్లీ వెళుతున్నామని, ఒవేళ ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోకపోతే తమ తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని రైతు నేతలు ఈ సందర్భంగా తెలిపారు.

రెజ్లర్లకు మద్దతుగా దేశవ్యాప్తంగా నిరసనలు చేపడ్తామని ఎస్‌కెఎం తెలిపింది. ఈ నెల 11 నుంచి 18 వరకు అన్ని రాష్ట్ర రాజధానులు, జిల్లా, తాలూకా కేంద్రాల్లో సభలు, నిరసన ర్యాలీలను చేపడ్తామని పేర్కొంది. గతంలో కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీసరిహద్దుల్లో ఈ సంఘం సుదీర్ఘకాలం పాటు ఆందోళనలు నిర్వహించిన విషయం తెలిసిందే.

# రష్యా కోరితే బఖుమట్ ప్రాంతం చెచెన్యా బలగాలకు అప్పగిస్తాం

### సుదీర్ఘకాలంగా రష్యానుంచి మాకు ఆయుధ కొరత ఉంది: రష్యా ప్రైవేటుసైన్యం వాగ్నార్-చీఫ్ ప్రిగోఝిన్



**బాకుమట్(ఉక్రెయిన్), మే 7:** ఉక్రెయిన్‌పై గడచిన 14 నెలలుగా దండయాత్రచేస్తున్న రష్యాసేనలకు మద్దతుగా వచ్చిన ప్రైవేటు సైన్యం వాగ్నార్ తాము స్వాధీనం చేసుకున్న ప్రాంతాలు,యుద్ధ తంత్రం మొత్తం అప్పగించేస్తామని రష్యాకు అల్టిమేటమ్‌జారీ చేయడంతో ఇపుడు చెచెన్యాకు చెందిన తిరుగుబాటు సేనలను రంగంలోకి దించాలని రష్యా అధ్యక్షుడు పుతిన్ భావిస్తున్నారు. ఇప్పటికే చెచెన్యాకు చెందిన అఖ్మట్ తిరుగుబాటుసేనల ఆధ్వర్యంలో పోరాటం చేస్తే తాము అప్పగిస్తామని వాగ్నార్ చీఫ్ ప్రిగోఝిన్ స్పష్టంచేసారు. రష్యా రక్షణమంత్రిత్వశాఖ తమకు అవసరమైన ఆయుధసామగ్రిలో కేవలం 32శాతం మాత్రమే అందచేస్తోందని, గత ఏడాది అక్టోబరు నుంచి ఇదేపరిస్థితి ఉందని కేవలం ఆయుధ కొరత కారణంగానే తాము ఈ ప్రాంతాలను వీడనున్నట్లు తెలిపారు. బఖుమట్‌ను స్వాధీనంచేసుకున్న వాగ్నార్ యోధులకు రష్యా అధికారసేనలకు మధ్య వాగ్వాదాలు కూడా పెరుగుతుండటం ఇందుకు నిదర్శనం అని చెప్పారు. ముందురోజే వాగ్నార్‌నేత ప్రిగోఝిన్ తీవ్రస్థాయి విమర్శలతో షోయిగు, చీఫ్‌ఆఫ్ జనరల్‌స్టాఫ్ వలేరి గెరాసిన‌మోవ్‌లపై విరుచుకుపడ్డారు. చెచెన్యాకు చెందిన కదిరోవ్ రమదాన్ ఆధ్వర్యంలోని ప్రైవేటుసైన్యం వస్తే తాము ఈప్రాంతాలను స్వచ్ఛందంగా అప్పగించేస్తామని కూడా ప్రిగోఝిన్ వెల్లడించారు. గతంలో పోపాస్నా, సివియరోడోనెట్స్క్ ప్రాంతాలుతోపాటు లిసిచాన్స్క్ ప్రాంతాల్లో పోరాటంతో తమ చెచెన్యా బృందాలతోపాటు వాగ్నార్ సైన్యం కూడా కలిసి పోరాటంచేసాయని కదిరోవ్ ఈ సందర్భంగా చెపుతూ వాగ్నార్ సైన్యం తీరును ప్రశంసించారు. గడచిన కొంతకాలంగా తమకు ఆయుధాలను సరిపడా అందించడంలేదని, దీనివల్ల యుద్ధం కొనసాగించడం, కీలకప్రాంతాలను స్వాధీనం చేసుకున్నా తమ అధీనంలో కొనసాగించడం కూడా కష్టం అవుతున్నదని, ఇందుకు కేవలం రష్యా రక్షణ మంత్రిత్వశాఖదే బాధ్యత అని వాగ్నార్‌చీఫ్ వెల్లడించారు. ఇందుకు సంబంధించి రక్షణమంత్రి షెర్గెయి షోయిగుకు లేఖలు కూడా రాసారు. తాము స్వాధీనంచేసుకున్న ప్రాంతాలను రష్యా కోరితే చెచెన్ నేత రమజాన్ కదిరోవ్‌కు అప్పగిస్తామని కూడా వాగ్నార్‌చీఫ్ ప్రకటించారు.

ఈనెల పదవ తేదీలోపు ఉత్తర్వులు ఇస్తే తాము సిద్ధంగా ఉన్నామన్నారు. బఖుమట్‌తోపాటు అఖ్మట్ బెటాలియన్‌ను కూడా అప్పగిస్తామని చెప్పారు. అఖ్మట్ బెటాలియన్ చెచెన్యా శక్తివంతమైన నేత కదిరోవ్ చేతిలో ఉన్నాయి. రష్యాకు చెందిన ముస్లిం మెజార్టీ రిపబ్లిక్ ఆఫ్‌చెచెన్యాను కదిరోవ్ 15 ఏళ్లపాటు నిరాఘాటంగా పరిపాలించాడు. సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న ఆయుధాల కొరతకారణంగానే తమ కమాండర్లు, ఫైటర్లు వెనక్కిపోతామంటున్నారని చెప్పాడు.



## ఎంబిబిఎస్‌లో చేరిన 63యేళ్ల మహిళ..

**చెన్నై, మే 7:** ప్రజా సేవ చేయాలన్న ఉద్దేశంతో 63 యేళ్ల మహిళ పుదుచ్చేరిలోని కారైకాల్‌లోని ఓ వైద్య కళాశాలలో చేరి పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు. మధ్యప్రదేశ్‌లోని అమ్లప్రాంతానికి చెందిన సుజాత సైన్యంలో 8 యేళ్లు పనిచేసి ఉద్యోగ విరమణ పొందారు. తర్వాత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అధికారి హోదాలో కొన్నాళ్లు పని చేశారు. ఉద్యోగ విరమణ కాలంలో ప్రజలకు సేవ చేయాలని నిర్ణయించారు. అందుకు వైద్య రంగమే తనకు సరైందని భావించారు. రెండుసార్లు నీట్ రాసి గతేడాది ఉత్తీర్ణత సాధించారు. పుదుచ్చేరి కారైకాల్‌లోని వినాయక మిషన్ వైద్య కళాశాలలో ఈ యేడాది జనవరిలో ఎంబిబిఎస్‌లో చేరారు. ఆమె తొలిరోజు తరగతి గదిలోకి అడుగు పెట్టగానే కొత్త ప్రొఫెసర్ వచ్చినట్లు భావించిన విద్యార్థులు లేచి నిలుచున్నారు. తానూ విద్యార్థినేనని ఆమె చెప్పినా వారు నమ్మలేదు. గుర్తింపు కార్డు చూపించడంతో ఆశ్చర్యపోయారు. ఆస్పత్రిలేని తన గ్రామంలో వైద్య సేవలు అందించాలన్నదే తన లక్ష్యమని ఆమె వెల్లడించారు. సుజాత భర్త వినోద్‌యాదవ్(66) ప్రముఖ పారిశ్రామికవేత్త. ఆమె కుమారుడు కూడా వైద్యుడు కావడం గమనార్హం.



# మణిపూర్‌లో డ్రోన్లతో నిఘా

**ఇంఫాల్, మే 7:** మణిపూర్‌లో ఎస్‌టి రిజర్వేషన్ల అంశంలో జరుగుతున్న ఘర్షణలపై నిఘా కోసం డ్రోన్లను వినియోగిస్తున్నారు. ఘర్షణలు తీవ్రంగా జరిగిన కేంద్రాల్లో ఒకటైన చురాచాంద్‌పూర్‌లో విధించిన కర్ఫ్యూను ఆదివారం మూడుగంటలపాటు సడలించారు. మణిపూర్‌లో తాజా పరిస్థితిపై రక్షణశాఖ ప్రతినిధి మాట్లాడుతూ సైన్యం గగనతల నిఘా వ్యవస్థను పెంచింది. అందుకోసం ఇంఫాల్ లోయలో డ్రోన్లను, హెలికాప్టర్లను మోహరించాం అని వెల్లడించారు.

ఉదయం 7 గంటల నుంచి కర్ఫ్యూను ఎత్తేయడంతో ప్రజలు పెద్ద సంఖ్యలో నిత్యావసరాల కొనుగోలుకు వీధుల్లోకి వచ్చారు. తిరిగి ఉదయం 10 గంటల నుంచి కర్ఫ్యూను అమలు చేశారు. ఈ సందర్భంగా సైన్యం, అస్సాం రైఫిల్స్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి. ఇప్పటికే దాదాపు 10 వేలమంది సైనికులు, పారామిలిటరీ సిబ్బంది, కేంద్ర పోలీస్ బలగాలను మణిపూర్‌లో మోహరించారు. శనివారం సాయంత్రం కూడా 3 గంటల నుంచి 5 గంటల వరకు కర్ఫ్యూను సడలించారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ వర్గాలతో చర్చలు జరిపిన తర్వాత చురాచాంద్‌పూర్ జిల్లాలో పరిస్థితి కొంత మెరుగైందని మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్‌సింగ్ తెలిపారు. మే 3 నుంచి రాష్ట్రంలో కర్ఫ్యూను అమలులోకి తెచ్చారు. ఘర్షణల వల్ల 13,000మంది ఊర్లు విడిచి సురక్షిత ప్రాంతాలకు, ప్రభుత్వ శిబిరాలకు తరలివెళ్లగా, 54మంది మరణించారు.

**హింసపై స్పందించిన మణిపూర్ ఉక్కు మహిళ జోక్యం చేసుకోవాలని ప్రధానికి విజ్ఞప్తి:** తన సొంత రాష్ట్రంలో జరుగుతున్న హింసాత్మక ఘర్షణలపై మణిపూర్ ఉక్కుమహిళగా పేరున్న ఇరోమ్ షర్మిల స్పందించారు. ప్రస్తుత సమస్యకు మూల కారణాలను అర్థం చేసుకొని పరిష్కరించడానికి మణిపూర్‌ను సందర్శించాలని ప్రధాని మోదీతోపాటు కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు షర్మిల విజ్ఞప్తి చేశారు.' మణిపూర్ తగులబడుతోంది. మా ప్రజల బాధలు చూసి నేను విషాదంలో మునిగాను. మైతీలు, గిరిజనులు అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా..ఐక్యత ప్రదర్శించి హింసకు



స్వస్తి పలకండి. మహిళలు తల్లి మనసుతో ఆలోచించి శాంతి నెలకొలిపేందుకు తమ శక్తిని వినియోగించాలి అని షర్మిల విజ్ఞప్తి చేశారు. మణిపూర్‌లో తన కళ్ల ఎదుట జరిగిన ఓ హింసాత్మక ఘటనతో చలించిపోయిన షర్మిల 16 యేళ్లపాటు నిరాహార దీక్ష చేపట్టి రికార్డు సృష్టించారు. ఉక్కు మహిళగా ప్రసిద్ధి చెందారు. మణిపూర్‌లో సైనిక దళాల ప్రత్యేక చట్టం(ఎఎఫ్‌ఎస్‌పిఎ) రద్దును ఆమె డిమాండ్ చేస్తూ నిరసనకు దిగారు. ఆహారం తీసుకునేం దుకు ఆమె నిరాకరించడంతో ఇంఫాల్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఆమెను ఓ ప్రత్యేక గదిలో ఉంచి నాసోగాస్ట్రిక్ ఇన్‌ట్యూబేషన్ పద్ధతిలో ఆమెకు ముక్కు ద్వారా సెలైన్, ఇతర ఔషధాలను అందించారు. ఇరోమ్ షర్మిల 2000 నవంబర్ 5న చేపట్టిన నిరాహార దీక్షను 2016 ఆగస్టు 9న విరమించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 2380, మృతులు 21

### దేశంలో మొత్తం బాధితులు 4,49,69,630

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2380 కేసులు నమోదయ్యాయి. మృతి 21 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,69,630కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటివరకు 4,44,10,738మంది కోలుకోగా 27,212మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటివరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,680 చేరినట్లు కేంద్రప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీరేటు) 98.76శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాలరేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య81,67,342కి చేరగా,80,16,930మంది వరకు కోలుకున్నారు. 1,48,536మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,00,135కి చేరింది.అందులో 68,21,448మంది కోలుకున్నారు. 71,871 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,87,190కి చేరింది.అందులో 40,46,159మంది కోలుకున్నారు.40,351మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,09,751కి చేరింది. అందులో 35,70,251మంది కోలుకున్నారు. 38,074మంది మరణించారు.

## ప్రపంచదేశాల్లో పెరుగుతున్న వైరస్ బాధితులు

### 68.77 కోట్లకుపెరిగిన కరోనా కేసులు, 68.70 లక్షలకు చేరిన మరణాలు

**జెనీవా, మే 7:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఆదివారం నాటికి అన్నిదేశాల్లోను మొత్తం కలిపి 68.77కోట్లకుపైగా కేసులునమోదుకాగా 68.70 లక్షల మరణాలు సంభవించాయి. మరో 39,191 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.02 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.90 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.54 లక్షలమందిచనిపోయారు. మరో 67365 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.48 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.04లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.63 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.30 లక్షలమందిచనిపోయారు. మరో 6395 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.81 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుఓపోరాటంచేస్తున్నారు. ఆసియాదేశాల్లో మొత్తం 21.67 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.45 లక్షలమంది చనిపోయారు. మరో 15,666 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.06కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.45 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 6.86 కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.54 లక్షలమంది చనిపోయారు. మరో 10,128 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,95,057 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,735 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,76,804 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీప కల్పదేశాల్లో మొత్తం 1.42 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 27,416 మందిపరిస్థితి ఆందోళనగాఉంది. రికవరీలు 1.40కోట్లకుపైగా నమోదు కాగా మరో 1,36,303 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

## దేశం సంక్షోభంలో ఉంటే షరీఫ్, భుట్టోలు విదేశపర్యటనలా?

### లాహోర్‌లో పిటిఐ ర్యాలీలో మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్



**లాహోర్, మే 7:** దేశం తీవ్రస్థాయి ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుంటే ప్రధాని షరీఫ్, విదేశాంగమంత్రి బిలావల్ భుట్టోలు విదేశప్రయాణాలేమిటని పాక్ మాజీ ప్రధాని పిటిఐ అధినేత ఇమ్రాన్‌ఖాన్ ధ్వజమెత్తారు. నగరంలో జరిగిన పిటిఐ ర్యాలీలో ఇమ్రాన్‌మాట్లాడుతూ ప్రపంచంలో పాకిస్థాన్ అవమానాలకు గురవుతోందని, ప్రపంచవ్యాప్తంగా పర్యటిస్తున్నందున బిలావల్‌ను అడుగుతున్నాం. మీరు పర్యటనలకు వెళ్లబోయేముందు దేశం డబ్బును ఖర్చుయపెడుతున్నా దీనినుంచి ప్రయోజనమా నష్టమా అన్న దానిపై ఎవరినైనా ప్రశ్నించండి అని ఇమ్రాన్ అన్నారు. ప్రస్తుతం పాక్ ప్రధాని షరీఫ్‌యుకెలో కింగ్ ఛార్లెస్3 పట్టాభిషేకం వేడుకల్లో పాల్గొన్నారు. మరోవైపుభుట్టో ఎస్‌సిఒ సమావేశంలో పాల్గొనేందుకు గోవాకు వచ్చారు. ఎస్‌సిఒ విదేశాంగమంత్రుల మండలి సమావేశాలో బిలావల్ మాట్లాడుతూ తమ దేశం ఉగ్రవాదానికి బలయిందని అన్నారు.వ్యక్తిగతంగా తాను సైతం బాధితుడినేనని తన తల్లి బేనజీర్ భుట్టో కూడా ముష్కరుల చేతుల్లో హతమయ్యారని తెలిపారు. అయితే ఉగ్రవా దాన్ని దౌత్యసం బంధా ల్లో ఆయుధంగా వినియోగించకూడదంటూ పరోక్షంగా భారత్ ను దెప్పిపొడిచారు. ఈ సదస్సులో భారత విదేశాం గమంత్రి జైశంకర్ మాట్లాడుతూ ఉగ్రవాదం అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. పాక్‌పేరు ప్రస్తా వించకుండానే ఆదేశంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తీవ్రవాదాన్ని ఏరూపంలో ఉన్న సమర్థించకూడదని సీమాంతర ఉగ్రవాదం పెనుముప్పు అని ఆయన అన్నారు.

# సిఎం పర్యటనను విజయవంతం చేయండి

## పర్యాటక మంత్రి రోజా పిలుపు

**మచిలీపట్నం, మే 7, ప్రభాతవార్త' :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 19, 22 తేదీల్లో కృష్ణాజిల్లాలో పర్యటిస్తారని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక యువజన అభ్యుదయ శాఖ మంత్రి ఆర్‌కె రోజా తెలిపారు. మచిలీపట్నంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) ఎమ్మెల్సీ తలశిల రఘురాం, కలెక్టర్ పి.రాజబాబు, ఎస్సీ జాషువా, డిఆర్వో ఆర్డీవో, పోర్టు అధికారులతో సమావేశమై మంత్రి రోజా మాట్లాడారు. అనంతరం ఆమె నేరుగా మచిలీపట్నం పోర్ట్ నిర్మాణ స్థలం, హెలీ ప్యాడ్, పైలాన్‌లను పరిశీలించారు. అనంతరం జడ్పీ సమావేశ మందిరంలో ఆయా కార్యక్రమ నిర్వాహణ నిమిత్తం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ మచిలీపట్నం పోర్టు యావత్ కృష్ణాజిల్లా ప్రజలు చిరకాల వాంఛను సిఎం జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 22న నెరవేర్చబోతున్నారని ఆమె తెలిపారు. పోర్టు పనులకు భూమి పూజ ఒక చారిత్రాత్మకమైన మదుర ఘట్టమని, మంత్రి రోజా అబివర్ణించారు. సుమారు రూ.5వేల కోట్లతో 17 ఎకరాల్లో మొదటి దశ పోర్టు నిర్మాణ పనులు ఆరోజు నుంచే మొదలు కాబోతున్నాయని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్లు లంకా సూరిబాబు, తండిపూటి కవిత థామస్ నోబుల్, మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ సిలాం దాదా, జిల్లా రెవిన్యూ అధికారి, ఎం.వెంకటేశ్వర్లు, ఆర్.డి.వో ఐ.కిషోర్, తహశీల్దార్ సునీల్‌బాబు, పోర్టు ఎండి విద్యాశంకర్, మెగా ఇంజనీరింగ్ ప్రాజెక్ట్ హెడ్ తులసీదాస్, డ్వామా పిడి జివి సూర్యనారాయణ, కమిషనర్ చంద్రయ్య, పలువురు కార్పొరేటర్లు కో ఆప్షన్ మెంబర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం మచిలీపట్నంలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రులు రోజా, జోగి, ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులు



అల్లూరి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న సిఎం జగన్

## అల్లూరి నేటి తరానికి స్ఫూర్తిదాయకం: సిఎం జగన్

**విజయవాడ,మే7, ప్రభాతవార్త ప్రతినిధి:** స్వాతంత్ర్య సమర యోధుడు,మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ,ట్వీటరు వేదిక ఆయర అల్లూరి 99వ వర ్ధంతిని పురస్కరించుకుని నివాళిని అర్పించారు. తెలుగుజాతి తెగువకు నిలువెత్తు నిదర్శనమైన మన్యం వీరుడు అల్లూరి జీవితం తరతరాలకు స్ఫూర్తిదాయకమని సిఎం వైఎస్ జగన్ కొనియాడారు. ఈ మేరకు ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్య పోరాటం కోసం బ్రిటీష్ సామ్రాజ్యమనే మహాశక్తిని ఢీకొన్న విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు అని శ్లాఘించారు.స్వాతంత్రం కోసం మృత్యువుకు ఎదురెళ్ళిన అల్లూరి తెలుగువారి తెగువకు ప్రతిబింబం అన్నారు.

ఆయన చరిత్ర నేటి తరానికి స్ఫూరి_్తదాయకం కావాలన్నారు.గతఏడాది ఆయన జయంతి సందర్భంగా అల్లూరి ఆయన కాంశ్య విగ్రహాన్ని భీమవరంలో ప్రధాని ఆవిష్కరించిన సంఘటన మరువలేని చారిత్రక పరిణామన్నారు, అల్లూరి త్యాగాలు యువతకు స్ఫూర్తి కావాలన్నారు.

# యుపిఐ మోసాల పట్ల జరభద్రం : ఎస్పీ మలికాగర్గ్



**ఒంగోలు క్రైమ్, మే 7, ప్రభాతవార్త:** మీ బ్యాంకు ఖాతాల సమాచారం క్రెడిట్/ డెబిట్ కార్డు నెంబరు, యూపీఐ పిన్; ఓటీపీ, సీవీవీ వంటి వివరాలు ఎవరితోను షేక్ చేయవద్దని, ఇతరులకు ఫోన్ ద్వారా డబ్బులు పంపాలంటే పిన్ తప్పనిసరి కాని మనం డబ్బులు స్వీకరించడానికి అవసరం లేదని, యుపీఐ పిన్ వివరాలు బ్యాంకులు లేదా మరే ఇతర ప్రభుత్వ సంస్థ మిమ్మల్ని ఎప్పటికి అడగరని, ఇలా అడిగితే అది మోసమని గ్రహించండి, పోన్‌పే, గూగుల్ పే, పేటియం మొదలైన యూపీఐ యాప్‌ల ద్వారా డిజిటల్ చెల్లింపుల సమయాల్లో జరిగే మోసాలు పట్లప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో డిజిటల్ పేమెట్లు చేయుటకు యుపీఐ యూజర్ల సంఖ్య భారీగా పెరిగిందని, దాంతో సైబర్ మోసగాళ్లు వివిద మార్గాల ద్వారా మీ డబ్బులు దోచుకుంటారని, కాబట్టి ప్రజలు యూపీఐ మోసాల పట్ల చాలా అవగాహన కలిగి ఉండటం వలన ఆ మోసాలకు గురి కాకుండా ఉండవచ్చని ఎస్పీ తెలిపారు. ప్రజల ఫోన్ నుండి నగదు చెల్లింపులు చేసే సమయంలో ఏ మాత్రం జాగ్రత్తగా లేకపోయినా మీ అకౌంట్‌లో ఉన్న నగదు మోసగాళ్ల చేతుల్లోకి వెళ్ళిపోతుందని, యూపీఐ మోసాల్లో ఎక్కువగా పిన్ మోసాలు జరుగుతుంటాయని, నేరగాళ్లు పేటీఎం, గూగుల్ పే ఫోన్ పే, ఇతర యూపీఐల ద్వారా డబ్బుల కోసం అభ్యర్ధన పంపడం, కేవైసీ లేదా మీ ఖాతా అప్‌డేషన్ పేరుతో మీ యూపీఐ పిన్‌ను చెప్పమని అడుగుతారని, తద్వారా మీ బ్యాంకు అకౌంట్, ఆధార్, పాన్ నెంబరులతో సహా మొత్తం డేటాతో యూజర్ బ్యాంకు ఖాతా నుంచి నేరుగా నగదును కాజేస్తారని తెలిపారు. యూపీఐ మోసాలకు గురి కాకుండా పాటించాల్సిన జాగ్రత్తలు నియమాలు ఏదైనా యూపీఐ యాప్ లేదా ఇతర పేమెంట్స్ యాప్స్ గూగుల్, ప్లే స్టోర్, యాపిల్ స్టోర్ నుంచి మాత్రమే డౌన్‌లోడ్ చేసుకోవాలని, గుర్తు తెలియనివారి నుంచి వెరిఫైకాని లింక్‌లపై క్లిక్ చేయడం ద్వారా అప్లికేషన్‌ను ఆండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజీ, ఫైల్స్ డౌన్‌లోడ్ చేసుకోవద్దని, వెరిఫైకాని లింక్‌లపై క్లిక్ చేయడం ద్వారా గాని, గుర్తు తెలియని వారి నుంచి వచ్చే అప్లికేషన్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవద్దని, యూపిఐ యాప్స్ డౌన్లోడ్/ఇన్‌స్టాల్ చేసుకునే సమయంలో ఏమైనా అనుమతులు కోరితే జాగ్రత్తగా ఉండాలని, మీ ఖాతాలో ఎలాంటి అనాథరైజ్డ్ చర్యలు జరగకుండా మీ ఈమెయిల్ ఐడీతో రిజిస్టర్ చేసుకోండి, అలాగే రెగ్యులర్‌గా మీ అకౌంట్‌ను చెక్ చేసుకోండి, యూపీఐ యాప్స్‌కు శక్తివంతమైన స్క్రీన్ లాక్‌ను ఏర్పాటు చేయడం మంచిది. మొబైల్ నెంబర్లను పాస్వర్డుగా ఉపయోగించకండి, ఎందుకంటే వాటిని సులభంగా హ్యాక్ చేసే అవకాశం ఉంది. మీరు ఎవరైనా వ్యాపారికి పేమెంట్ చేస్తున్నట్లయితే యూపీఐ ఐడీని స్కాన్ చేసే సమయంలో వ్యాపారిని ఒకటికి రెండు సార్లు నిర్ధారణ చేసుకోవడం చాలా ఉత్తమం. మీకు తెలిసిన వ్యక్తి నుంచి రిక్వెస్ట్ మనీ ఆప్షన్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయాలనే విజ్ఞప్తి వస్తే వ్యక్తిగతంగా వారికి ఒకసారి ఫోన్ చేసి నిర్ధారించుకోండి, తెలియని వారి నుంచి మనీ రిక్వెస్ట్ వస్తే స్పందించకండి, ప్రతి నెలకి ఒకసారి మీ పిన్ నెంబరులను మార్చుకోవడం మంచిది. ఒక వేళ మీ పిన్ బహిర్గతమైందని మీకు అనుమానం వస్తే, వెంటనే దాన్ని మార్చుకోవడం మంచిది. ఆధార్ బయెమెట్రిక్‌ను యుఐడీ ఏఐ లేదా ఎం ఆధార్ మొబైల్ అప్లికేషన్ ద్వారా లాగ్ చేసుకోవడం మంచిది. ఆయా యూపీఐ పేమెంట్స్ యాప్స్ భారీగా ఆఫర్లను ఇస్తున్నాయని చెప్పి ఒకటి, రెండు కంటే ఎక్కువ యూపిఐ యాప్స్ వాడటం మంచిది కాదు. యూపీఐ యాప్స్‌ను ఎప్పటికప్పుడు తాజా వెర్షన్‌కి అప్‌గ్రేడ్ చేయడంతో మీ యూపీఐ ఖాతాలను సురక్షితంగా ఉంచొచ్చు. మీ కాంటాక్ట్, యూపీఐ సమాచారాన్ని సోషల్ మీడియా లేదా వెబ్‌సైట్‌లో ఎప్పుడు పోస్ట్ చేయవద్దని, మోసగాళ్లు మీ పోస్టులను చూసి మిమ్మల్ని మోసం చేసే అవకాశం ఉంటుందన్నారు. మీ ఫోన్‌ను ఎక్కడైనా పోగొట్టుకుంటే సిమ్ కార్డును బ్లాక్ చేయించి, ఫోన్లో మీరు లాగిన్ అయిన అకౌంట్ల నుంచి వెబ్‌లో లాగ్ ఔట్ అవ్వండి, మీకు తెలియకుండా ట్రాన్సాక్షన్ జరిగినట్లు తెలిస్తే వెంటనే బ్యాంకుకు తెలియజేయండి. ప్రజలు యూపీఐ మోసానికి గురయినప్పుడు ఆ లావాదేవీ యొక్క స్క్రీన్ షాట్ తీసి ఉంచాలని, దాన్ని బ్యాంకు అధికారులకు లేదా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లేదా సైబర్ హెల్ప్‌లైన్ నెంబరు 1930కు కాల్ చేయాలని, లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. సైబర్‌క్రైమ్. జీఓవీ. ఇన్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ మలికాగర్గ్ తెలిపారు.



అకాల వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్

## అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందా, లేదా!?

### టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, మే 7, ప్రభాతవార్త :** ఆరుగాలం శ్రమించి అప్పులుచేసి వ్యవసాయం చేసిన రైతులు పంట చేతికందే తుదిదశలో అకాల వర్షాల కారణంగా దారుణంగా నష్టపోవటం బాధాకరమణి, ఆవేదనలోవున్న రైతులను వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం ఆదుకుంటుందా లేదా అంటూ టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రశ్నించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని అన్నవరం గ్రామంలో ఆదివారం పర్యటించిన రాజగోపాల్ వర్షాలతో రంగుమారిన ధాన్యంతోపాటు మిరప, మొక్కజొన్న, పంటలను మామిడి తోటలను పరిశీలించి నష్టపోయిన రైతులతో మాట్లాడారు. మొలకెత్తిన ధాన్యాన్ని చూపుతూ రైతులు కంటనీరు పెట్టుకున్నారు. కోలుకోలేని రీతిలో నష్టపోయిన రైతులను ఆదుకోవటంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోందని రాజగోపాల్ విమర్శించారు. తక్షణమే రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని డిమాండ్‌చేశారు. అనంతరం అన్నవరం, షేర్‌మహ్మద్‌పేట గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల గురించి వివరించారు. కార్యక్రమాల్లో రాష్ట్రగ్రీ వెన్స్ కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, జగ్గయ్యపేట మండల టిడిపి అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, గ్రామపార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నైజీరియాలో చిక్కుకున్న శ్రీకాకుళం వాసులను తక్షణమే ఆదుకోవాలి

### కేంద్రానికి లేఖ రాసిన ఎంపి రామ్మోహన్ నాయుడు



**శ్రీకాకుళం, మే 7 ప్రభాతవార్త:** నైజీరియాలో చిక్కుకున్న ఆంధ్రులను తక్షణమే ఆదుకోవాలని శ్రీకాకుళం ఎంపి రామ్మోహన్‌నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. పని కోసం విదేశాలకు వెళ్లి మోసపోవడం ఎక్కువగా జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నైజీరియాలో శ్రీకాకుళానికి చెందిన వారు 23 మంది వున్నారని, వారు పని చేసే కంపెనీ 9 నెలలు నుంచి జీతాలు ఇవ్వకపోవడంతో కనీసం తినడానికి కూడా లేక అవస్థలు పడుతున్నారని, ఇదే విషయాన్ని వీడియోలో వారు వెల్లబుచ్చుకున్నారని అన్నారు. ఆ వీడియోను సోషల్‌మీడియాలో చూసితక్షణమే స్పందించి కేంద్ర మంత్రిత్వశాఖకు అప్రమత్తమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని అన్నారు. బాధితులతో వీడియో కాల్ ద్వారా మాట్లాడి భరోసా కల్పించానని తెలిపారు. తమ స్వదేశాలకు కూడా పంపడానికి వెళ్లనివ్వకపోవడం వారి కుటుంబ సభ్యులను సైతం కలవరపెడుతుందని అన్నారు. నైజీరియా ప్రభుత్వంతో సంప్రదించి వారికి తక్షణమే సాయం అందేలా చూడాలని కేంద్రప్రభుత్వానికి లేఖ రాసారు. ఆంధ్రులు, నా శ్రీకాకుళం ప్రజలు ఇబ్బం దుల్లో వుంటే ఎలాంటి పరిస్థితుల్లోనైనా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు. బాధితులను వారి స్వదేశాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని రామ్మోహన్ నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.



ప్రపంచ నవ్వుల దినోత్సవంలో డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ స్విమ్మర్లు

## జగ్గయ్యపేటలో స్విమ్మర్స్ ప్రపంచ నవ్వుల దినోత్సవం

**జగ్గయ్యపేట, మే 7, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణ శివారులోని కె అగ్రహారం ఓంకారేశ్వరస్వామి వారి పాలేటి ఘాట్ వద్ద ఆదివారం జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ స్విమ్మర్లు ప్రపంచ నవ్వుల దినోత్సవం నిర్వహించారు. నవ్వు ఎంతటి ఆరోగ్యమో అలాగే శారీరక వ్యాయామంలో ఈత అత్యంత ప్రధానమైనదని డ్రీమర్స్ స్విమ్మర్స్ కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు-లక్ష్మి అన్నారు. ఈత శిక్షణ పొందటం ద్వారా బాలలు నీటి ప్రమాదాలకు దూరం అవ్వవచ్చునని, వేసవి సెలవుల్లో సుశిక్షితుల వద్ద ఈత నేర్చుకోవటం ద్వారా బాలల అకాల నీటి ప్రమాదాల రేటు తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. జగ్గయ్యపేటలో బాలలతోపాటు మహిళలు ఎవరైనా ఉచితంగా ఈత నేర్చుకునేందుకు అవకాశం కల్పించినట్లు చెప్పారు. అలాగే ఈత శిక్షణ పూర్తిచేసుకున్న బాలలతో మొక్కలు నాటించే కార్యక్రమం కూడా చేపట్టామని, బాల్యం నుండే పర్యావరణ పరిరక్షణపై బాలలకు అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. ఈనెల 27వ తేదీ నుండి ఢిల్లీలో జరుగనున్న జాతీయ ఈతల పోటీలకు స్విమ్మర్లు శిక్షణ, సాధన చేస్తున్నారన్నారు. మహిళలతో పాటు 20 మందికి తగ్గకుండా జాతీయ ఈతల పోటీల్లో పాల్గొనన్నారని తెలిపారు. కాగా కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కలాలి నరేష్, టీమ్ మేనేజర్ ఏ కళ్యాణ్, స్విమ్మర్స్ కో-కన్వీనర్, సీనియర్ పాత్రికేయులు యలదండి శ్రీనివాసరావు తదితర సభ్యులు పాల్గొన్నారు.

# సొంతగడ్డపై చేతులెత్తేసిన రాజస్థాన్ రాయల్స్

# నాలుగు వికెట్ల తేడాతో సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయం



**జైపూర్:** సొంతగడ్డపై రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించింది ఆరెంజ్ ఆర్మీ హోరాహోరీగా జరిగిన పోరులో థ్రిల్లింగ్ విక్టరీ నమోదుచేసింది. చివరి ఓవర్‌లో హైడ్రామాకు దారితీసింది. చివరి బంతికి ఐదు పరుగులు అవసరమైన సమయంలో సందీప్ నోబాల్‌వేసాడు. ఆబంతికి సమద్ ఔట్ అయ్యాడు. అయితే నోబాల్‌ఖకావడంతో నాలుగుపరుగులు విజయానికి అవసరం వచ్చింది. ఆ బాల్‌ఫ్రీహిట్ అవడంతో సమద్ సిక్సర్‌బాది హైదరాబాద్‌కు విజయాన్ని తెచ్చాడు. 2015 పరుగుల భారీ టార్గెట్‌తో బరిలోక ఇదిగిన హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్లనష్టానికి 217 పరుగులుచేసింది. దీనితో నాలుగు వికెట్ల తేడాతో హైదరాబాద్ విజయం సాధించింది. హైదరాబాద్ బ్యాటర్లలో అభిషేక్‌శర్మ 34 బంతుల్లో ఐదుఫోర్లు రెండు సిక్స్‌లతో 55 పరుగులుచేసాడు. రాహుల్‌త్రిపాఠి 29 బంతుల్లో రెండుఫోర్లు మూడు సిక్స్‌లతో 47 పరుగులు చేసాడు. అన్మోల్‌ప్రీత్ 25 బంతుల్లో నాలుగుపోర్లు ఒక సిక్స్‌తో 33 పరుగులుచేసాడు. గ్లెన్‌ఫిలిప్స్ ఐ ఏడు బంతుల్లో 25పరుగులు, ఒకఫోర్ మూడు సిక్స్‌లు కూడా బాదాడు. హెన్రిచ్‌క్లాసెన్ 12 బంతుల్లో రెండుఫోర్లు రెండుసిక్స్‌లతో 26 పరుగులుచేసి రాణించారు. చివరిలో ఏడు బంతుల్లో 17 పరుగులుచేసి హైదరాబాద్‌కు సమద్ విజయం తెచ్చాడు. రాజస్థాన్ బౌలర్లలో చాహల్ నాలుగు వికెట్లతో సత్తా చాటగా కుల్దీప్‌యాదవ్ రవిచంద్రన్ అశ్విన్ చెరోవికెట్ తీసారు. భారీ టార్గెట్‌తో వచ్చిన సన్‌రైజర్స్‌కు అదిరిపోయే ఆరంభం లభించింది. యువ ఓపెనర్లు అన్మోల్‌ప్రీత్, అభిషేక్‌శర్మలు మంచి స్టార్ట్ ఇచ్చారు. ఈ యంగ్ ఓపెనర్లు వీలు చిక్కినపుడల్లా బౌండరీలు బాదారు. ఈ క్రమంలో తొలి వికెట్‌కు 50 పరుగుల భాగస్వామ్యాన్ని జోడించారు. అయితే ఈ జోడీకి చాహల్‌బ్రేకులు వేసాడు. 25 బంతుల్లో 33 పరుగులుచేసిన అన్మోల్‌ప్రీత్‌సింగ్‌చాహల్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. దీనితో 51 పరుగుల వద్ద తొలివికెట్‌నష్టపోయింది ఆరెంజ్ ఆర్మీ అయితే మొదటి వికెట్ చేజారినా తర్వాతకూడా మంచి భాగస్వామ్యం ఆరెంజ్ ఆర్మీకి లభించింది. మరో ఓపెనర్ అభిషేక్‌శర్మ, రాహుల్ త్రిపాఠితో కలిసి స్కోరుబోర్డును ముందుకు తీసుకువెళ్లారు. ఈ ఇద్దరు వీలుచిక్కినపుడల్లా సిక్సర్లు ఫోర్లతో రెచ్చిపోయారు. ఈ క్రమంలో అభిషేక్ తన అర్ధసెంచరీ పూర్తిచేసాడు. అయితే అర్ధసెంచరీ తర్వాత అభిషేక్‌శర్మ ను అశ్విన్ పెవిలితియన్ పట్టించాడు. అశ్విన్ బౌలింగ్‌లో చాహల్‌కు క్యాచ్ ఇచ్చి అభిషేక్‌క్రీజును వీడాడు. 34 బంతుల్లో ఈ యువబ్యాటర్ 55 పరుగులుచేసాడు. తర్వాత వచ్చిన హెన్రిచ్‌క్లాసెన్ వచ్చీరావడంతోనే మెరుపులు మెరిపించాడు. రెండుఫోర్లు రెండు సిక్సర్లతోస్కోరు బోర్డును పరుగులుపెట్టించాడు. అయితే ఈమెరుపులకు చాహల్ అడ్డుకట్టవేసాడు. 12 బంతుల్లో 26 పరుగులుచేసిన క్లాసెన్ చాహల్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. దీనితో 157 పరుగులవద్ద మూడో వికెట్‌పడింది. ఇక అప్పటికే జోరుమీదున్న రాహుల్‌త్రిపాఠిని కూడా చాహల్ క్రీజునుంచి బయటికి పంపించాడు.త్రిపాఠి 29 బంతుల్లో 47 పరుగులుచేసి బౌండరీమాద జైస్వాల్‌కి క్యాచ్ ఇచ్చి ఔట్‌ఖ అయ్యాడు. ఇక అదే ఓవర్‌లో మార్క్‌రమ్‌ని కూడా ఔట్‌చేసి ఆరెంజ్ ఆర్మీకి భారీ షాకిచ్చాడు చాహల్. దీనితో 174 పరుగులవద్ద ఐదో వికెట్‌నష్టపోయింది. చాహల్ 18వ ఓవర్‌లోకేవలం మూడుపరుగులిచ్చి రెండువికెట్లు తీసాడు. దీనితో హైదరాబాద్ చివరి రెండు ఓవర్లలో 41పరుగులుచేయాల్సివచ్చింది. 19వ ఓవర్‌లో గ్లెన్‌ఫిలిప్స్ రెచ్చిపోయాడు. కుల్దీప్ వేసిన ఆ ఓవర్‌లో హ్యాట్రిక్ సిక్సర్లతోపాటు ఓ ఫోర్ బాదాడు. మొదటి నాలుగు బొంతుల్లో 22పరుగులుచేసిన ఫిలిప్ ఐదో బంతి భారీ షాట్ ఆడబోయి క్యాచౌట్ అయ్యాడు. చివరి ఓవర్‌లో 17పరుగులు అవసరం వచ్చాయి. ఆ ఓవర్ సందీప్ వేస్తే మొదటి నాలుగు బంతుల్లో 11పరుగులు చేసాడు సమద్. చివరి రెండు బంతులకు ఆరుపరుగులు అవసరం అయ్యాయి.ఐదో బంతికి సింగిల్‌మాత్రమే సందీప్ వదిలాడు. చివరిబంతికి సందీప్‌నోబాల్‌వే సాడు. చివరి బంతికి నాలుగు పరుగులు అవసరం అయ్యాయి. ఆ బాల్‌ఫ్రీహిట్ ఇవ్వడంతో సమద్‌సిక్సర్‌బాది హైదరాబాద్‌కు విజయాన్ని అందించాడు. అంతకుముందు సొంతగడ్డపై రాజస్థాన్ రెచ్చిపోయింది. జట్టు టాపార్డర్ ఆకాశమే హద్దుగా చెలరేగడంతో హైదరాబాద్ ముందు భారీ టార్గెట్‌ను సెట్‌చేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న నిర్ణయానికి తగున్యాయం చేసారు.

రాజస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లనష్టానికి 214 పరుగులుచేసింది. ఆ జట్టు బ్యాటర్లలో జోస్‌బట్లర్ 59 బంతుల్లో 95 పరుగులుచేసాడు.పదిఫోర్లు, నాలుగుసిక్సర్లు కూడా లాగేసి అదిరిపోయే ఇన్నింగ్స్‌తో సూపర్‌కమ్‌బ్యాక్ ఇచ్చాడు. అయితే ఐదు పరుగులతేడాతో సెంచరీ మిస్ అయ్యాడు గత నాలుగు మ్యాచ్‌ల్లో బట్లర్ విఫలమైన సంగతి తెలిసిందే.సంజూశాంసన్ 38 బంతుల్లో 66పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. నాలుగుఫోర్లు, ఐదు సిక్స్‌లు కొట్టాడు. యశస్వి జైస్వాల్18 బంతుల్లో 35పరుగులుచేసాడు. ఐదుఫోర్లు రెండు సిక్స్‌లతోరాణించాడు. రాజస్థాన్ బ్యాటింగ్‌ముందు ఆరెంజ్‌ఆర్మీ బౌలర్లు తేలిపోయారు. మార్కో జాన్సెన్, భువనేశ్వర్‌కుమార్‌లు చెరొక వికెట్‌తీసారు.

# విద్యుత్ బకాయిల ఫైల్స్ సమర్పించండి

## వాటిని పరిశీలించన తదుపరే పిటీషన్‌పై విచారణ

### కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖకు తెలంగాణ హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, మే7, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నడుస్తున్న వివాదంపై తెలంగాణ హైకోర్టు ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇరు రాష్ట్రాల మధ్య ఉన్న విద్యుత్ బకాయిలకు సంబంధించిన ఫైళ్లను సమర్పించాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖను ఆదేశించింది. ఏప్రాతిపదికన తెలంగాణ విద్యుత్ సంస్థలు బకాయిల సొమ్మును ఆంధ్రప్రదేశ్‌కు చెల్లించాలని ఉత్తర్వులు ఇచ్చారో వాటి వివరాలతో కూడిన ఫైళ్లను అందచేయాలని తెలిపింది. కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖ సంబంధిత బకాయిల ఫైళ్లను అందచేసిన తదుపరి వాటిని పరిశీలించాకే తెలంగాణ పిటీషన్‌పై విచారణ చేస్తామని స్పష్టం చేసింది. అనంతరం విచారణను జూన్ 9వ తేదీ నాటికి వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ తుకారంజీలతో కూడిన డివిజన్ బెంచ్ ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. కాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం 2014 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తదుపరి విద్యుత్ వినియోగానికి సంబంధించి బకాయిల రగడ ఇరు రాష్ట్రాల మధ్య ఏర్పడింది. విద్యుత్ వినియోగించినందుకుగాను తమకు తెలంగాణ ప్రభుత్వం దాదాపు 7 వేల కోట్ల రూపాయల మేర బకాయిలను చెల్లించాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. విద్యుత్ ఉత్పత్తి సరఫరా నిమిత్తం చెల్లించాల్సిన బకాయిలు తాలూకా అసలు 3,441.78కోట్ల రూపాయలు, దీన్ని చెల్లించకుండా జాప్యం చేసినందుకుగాను సర్‌చార్జి తదితర వాటికింద మరో 3,315.14 కోట్ల రూపాయలు కలిపి మొత్తం 6,756.92కోట్ల రూపాయలను చెల్లించాలని తెలంగాణ విద్యుత్ సం స్థలకు 2022 అగస్టు నెలలో కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖ అధికారులు ఆదేశాలు జారీచేశారు. అయితే ఈ ఉత్తర్వులపై తెలంగాణ విద్యుత్ సంస్థలు, రాష్ట్రప్రభుత్వం కూడా హైకోర్టును ఆశ్రయించాయి. ఈ పిటీషన్ ఇటీవల విచారణకు వచ్చింది. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ కేంద్రానికి బకాయిల వివరాలను సమర్పించాలని ఆదేశించింది.

## మరోసారి తెలంగాణకు ప్రధాని మోడీ రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే7:** వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో సత్తా చాటాలని భావిస్తున్న బిజెపి రాష్ట్రంలో వరుస పర్యటనలు, కార్యక్రమాలకు సిద్దమవుతోంది. కర్ణాటక ఎన్నికల్లో బిజీబిజీగా ఉన్న ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి అమిత్‌షా, జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తదితర కీలక నేతలు ఇక తెలంగాణపై దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో త్వరలో ప్రధాని నరేంద్ర మోదీ మళ్లీ తెలంగాణకు రాబోతున్నారని బిజెపి శ్రేణుల్లో సన్నాహాలు మొదలయ్యాయి. వరంగల్‌లో ఏర్పాటు చేసిన టెక్స్‌టైల్ పార్కును ప్రారంభించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. సోమవారంతో కర్ణాటకలో ఎన్నికల ప్రచారానికి తెరపడుతుండగా... మరుసటి రోజు తెలంగాణకు రాబోతున్నట్లు తెలుస్తోంది. కర్ణాటక ఎన్నికల కోడ్ సమస్య లేకుండా జహీరాబాద్,నారాయణపేట లేదా మరెక్కడైనా సభ నిర్వహించే అవకాశం ఉందని చెబుతున్నారు. తెలంగాణలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రజలకు మరింత చేరువయ్యేందుకు అనేక వ్యూహాలు రచిస్తున్నారు. కెసిఆర్ ప్రభుత్వంపై విమర్శల దాడిని కొనసాగించడంతోపాటు కేంద్ర మంత్రులు,ముఖ్యనేతల పర్యటనల ద్వారా పార్టీ కేడర్‌లో ఉత్సాహం నింపాలని భావిస్తున్నారు. కేంద్ర పథకాల ద్వారా రాష్ట్రానికి వివిధ రంగాల్లో మంజూరైన నిధులు,ప్రయోజనాలను క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించాలని నిర్ణయించారు.

## ఆర్ఎస్ఎస్ వ్యక్తికి సోనియా ప్రచారం చేస్తారా

### ఇదేనా మీ సెక్యులరిజం: సోనియాగాంధీపై ఒవైసి విమర్శలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే7:** మాజీ సిఎం,బిజెపి నుంచి కాంగ్రెస్‌లో చేరిన జగదీశ్ షెట్టర్ తరఫున ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ ప్రచారం చేయడంపై ఎంఐఎం అధినేత,హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇదేనా సెక్యులరిజం అంటూ ప్రశ్నించారు. హుబ్బలిలో జరిగిన ఓ ర్యాలీలో ఒవైసీ మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌కు చెందిన వ్యక్తికి సోనియాగాంధీ ప్రచారం చేస్తారని తాము ఊహించలేదని అన్నారు. జగదీశ్ షెట్టర్ ఆర్ఎస్ఎస్‌కు చెందిన వ్యక్తి అని పేర్కొన్నారు. ఇదేనా మీ సెక్యులరిజం? మోడీని ఇలాగే ఎదుర్కోవాలా? అని మండిపడ్డారు. దురదృష్టవశాత్తు కాంగ్రెస్ సైద్ధాంతిక పోరాటంలో ఓడిపోయినందని, బిజెపికి బీ టీమ్ అంటూ ఆ పార్టీకి చెందిన జోకర్లు,సేవకులు,బానిసలు తమను నిందిస్తున్నారని ఒవైసి ధ్వజమెత్తారు. బిజెపి టికెట్ నిరాకరించడంతో మాజీ సిఎం జగదీశ్ షెట్టర్ ఇటీవల కాంగ్రెస్‌లో చేరారు. ప్రస్తుతం హుబ్బలి నుంచి పోటీ చేస్తున్నారు. ఆయన తరఫున సోనియాగాంధీ శనివారం ప్రచారం చేశారు. ఈ సీటును కాంగ్రెస్, బిజెపి ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ప్రచారం చేస్తున్నాయి.



రామానుజుల విగ్రహానికి సంప్రోక్షణ చేస్తున్న రామానుజం, రాజేందర్, సతీష్ తదితరులు

## రామానుజుల శోభయాత్రను అడ్డుకోవడం అన్యాయం

### అఖిల భారత చాత్తాద శ్రీవైష్ణవ సమాఖ్య

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** తిరుచానూరులో రామానుజుల వారి శోభ యాత్రను టిటిడి విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అడ్డుకోవడం అన్యాయమని అఖిల భారత చాత్తాద శ్రీవైష్ణవ సమాఖ్య జాతీయ అధ్యక్షుడు టి.రామానుజం అన్నారు. ఈ మేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల 30న భగవత్ రామానుజ జయంత్యుత్సవాల్లో భాగంగా 80 కిలోల రామానుజ ఉత్సవవిగ్రహాన్ని తిరుపతి తిరుచానూరు మాడ వీధుల్లో శోభ యాత్రను నిర్వహిస్తున్నామని, ఈ క్రమంలో అధికారులు యాత్రను అడ్డుకుని శ్రీవైష్ణవుల మనోభావాలు దెబ్బతీశారన్నారు. దీనిపై అక్కడి ప్రభుత్వం స్పందించి పవిత్రమైన శోభాయాత్రకు అడ్డంకులు లేకుండా చూడటంతోపాటు ప్రతి యేడాది టిటిడినే శోభయాత్ర నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే, హైదరాబాద్‌లో చాత్తాద శ్రీవైష్ణవుల కేంద్ర కార్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వం ఇతర కులాల మాదిరిగా స్థలం కేటాయించి, భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం రామానుజుడి విగ్రహానికి సంప్రోక్షణ నిర్వహించారు. ఈ సమావేశంలో సమాఖ్య ప్రధాన కార్యదర్శి కర్పూరం రాజేందర్, సతీష్‌కుమార్, మచ్చవరం వెంకటేశ్వర్లు, కిషన్, రాజేష్, మధుసూదనస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్లను విధుల్లోకి తీసుకోని విద్యుత్ సంస్థలు

### కార్మిక శాఖను ఆశ్రయించిన కార్మిక సంఘాలు

### 15న ఇరువర్గాలతో కార్మిక శాఖ సమావేశం

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** తొలగించిన విద్యుత్ ఆర్టిజన్లను తిరిగి విధుల్లోకి తీసుకోకపోవడంతో కార్మిక సంఘాలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. వేతన సవరణ తదితర డిమాండ్లను నెరవేర్చాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా ట్రాన్స్‌కో, జెన్‌కో, విద్యుత్ పంపిణీ సంస్థలల్లో పనిచేస్తున్న ఆర్టిజన్లను గత నెల 24, 25 తేదీల్లో సమ్మె చేశారు. ఎస్మా అమల్లో ఉండగా, నిబంధనలకు విరుద్ధంగా సమ్మె చేస్తున్నారనే ఆరోపణలతో తెలంగాణ విద్యుత్ సంస్థలు సమ్మె సందర్భంగా 200 మంది ఆర్టిజన్లను విధుల నుండి తొలడించింది. ఇక ఆర్టిజన్ల సంఘాలతో విద్యుత్ సంస్థల యాజమాన్యం జరిపిన చర్చల సందర్భంలో తొలగించిన వారిని వారం పది రోజుల్లోగా తిరిగి విధుల్లోకి తీసుకుంటామని మామీ ఇచ్చాయి. అయితే సమ్మె విరమించి పది రోజులు దాటిపోయినా తొలగించిన ఆర్టిజన్లను తెలంగాణ విద్యుత్ సంస్థలు గడువు పూర్తి అయినా తిరిగి విధుల్లోకి తీసుకోలేదు. దీంతో విద్యుత్ ఆర్టిజన్లకు సంబంధించి తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్, ఇదేహాద్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్‌లు కార్మిక శాఖను ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో విద్యుత్ సంస్థలోలన తొలగించిన ఆర్టిజన్ల విషయమై ఈ నెల 15వ తేదీన విద్యుత్ సంస్థల యాజమాన్యాలు, కార్మిక సంఘాలతో కార్మిక శాఖ సంయుక్త సమావేశాన్ని నిర్వహించనుంది.

## బీమా ప్రకటనల నిబంధనలు మరింత కఠినతరం

### బీమా నియంత్రణా సంస్థ ప్రతిపాదనలు

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** బీమా ప్రకటనలకు సంబంధించిన నిబంధనలను మరింత కఠినతరం చేయాలని ఇన్స్యూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఐఆర్‌డీఏఐ) కీలక నిర్ణయం తీసుకుంది. వీటికి సంబంధించి పలు ప్రతిపాదనలు చేసింది. బీమా ఉత్పత్తుల ప్రమోషన్ కోసం మీడియా ప్రచారాలను రూపొందించడం, అటువంటి యాడ్స్‌ను ఆమోదించడంలో ఇన్స్యూరెన్స్ కంపెనీల సీనియర్ మేనేజ్‌మెంట్‌కు కీలక బాధ్యతలను అప్పగించడం ద్వారా నిబంధనలను కలిగి ఉండాలని తెలిపింది. దీని కోసం ఇన్స్యూరెన్స్ యాడ్స్, డిస్క్లోజర్ విషయంలో 2021 నిబంధనలలో సవరణ చేయాలని ఇన్స్యూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ స్పష్టంగా పేర్కొంది. ఈ సవరణ ప్రకారం ప్రతీ బీమా సంస్థ ఆర్థిక వ్యవహారాలు, మార్కెటింగ్, కంప్లయన్స్ విభాగాల నుండి తప్పనిసరిగా కనీసం ముగ్గురు సభ్యులతో కూడిన ప్రకటనల కమిటీని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. ప్రధానంగా వినియోగదారుల కోసం ప్రకటనల రూపకల్పన, ఆమోదానికి సీనియర్ మేనేజ్‌మెంట్‌పై ఎక్కువ బాధ్యతలను అప్పగించడమే ఈ సవరణ లక్ష్యమని తేల్చిచెప్పింది. సవరణ తర్వాత ఏర్పడే యాడ్స్ కమిటీ ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్ కమిటీకి రిపోర్టు చేయాల్సి ఉంటుందని పేర్కొంది. అడ్వర్టైజ్‌మెంట్ కమిటీ సిఫార్సులను పరిశీలించిన అనంతరం ప్రకటనలను ఆమోదించేందుకు లేదా తిరస్కరించేందుకు బీమా ఉత్పత్తి నిర్వహ కమిటీకి తుది అధికారం ఉంటుందని ఇన్స్యూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రతిపాదనల్లో వెల్లడించింది.

### గొర్రెల పంపిణీ పథకంతో ఇతర రాష్ట్రాలకు

# మాంసం ఎగుమతి స్థాయికి ఎదిగిన తెలంగాణ

- ఢిల్లీలో అవార్డులు ఇచ్చి గల్లీలో తిడుతున్న బిజెపి: మంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** గొర్రెల పంపిణీ పథకంతో ఒక నాడు మాంసం దిగుమతి చేసుకున్న రాష్ట్రం నేడు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదిగమని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో స్వర్గీయ పి.వి.నర్సింహారావు తెలంగాణ పశువైద్య కళాశాల భవన సముదాయాలకు ఆదివారం రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లా డుతూ రాష్ట్ర అభివృద్ధిని, పథకాలను కేంద్ర ప్రభుత్వం కాపీ కొడుతుందన్నారు. రాష్ట్ర పథకాలను, అభివృద్ధి పనులను కేంద్ర మంత్రులే మెచ్చుకుంటున్నారని తెలిపారు. ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అవార్డులు ఇస్తూ గల్లీలో మాత్రం బిజెపి నాయకులు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. మత్స్య సంపద అభివృద్ధిలో తెలంగాణ దేశానికే అదర్శంగా నిలుస్తుందన్నారు. 1962కు ఫోన్ చేస్తే పశువుల వద్దకు వెళ్లి సేవలు అందించడం జరుగుతుందన్నారు. 1962 మనం అందుబాటులోకి తెస్తే దాన్ని నఖలు కొట్టి దేశమంతా అమలు చేస్తున్నారని తెలిపారు. పశువైద్య కళాశాల సిద్దిపేటకు ఇచ్చినందుకు సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సిఎం కెసిఅర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు దేశానికే దిక్సూచిగా మారయన్నారు. మాజీ ప్రధాని పి.వి. నరసింహ్మారావు ఘాట్ నిర్మాణానికి నాటి కాంగ్రెస్ పెద్దలు ఢిల్లీలో అనుమతి ఇవ్వలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హైదారాబాద్‌లో పి.వి.ఘాట్ నిర్మించ దంతోపాటు వెటర్నరీ విశ్వ విద్యాలయానికి పి.వి నరసింహారావు పేరుపెట్టి గౌరవిం చుకోవడం జరిగిందన్నారు. విద్యకు తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు.

**75 యేళ్లలో చేయలేని అభివృద్ధిని కెసిఆర్ తొమ్మిదేళ్లలో చేశారు: మంత్రి తలసాని**

75 యేండ్లలో ఎవరూ చేయని అభివృద్ధి పనులను సిఎం కెసిఆర్ నాయకత్వంలో సాగుతున్నాయని రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో బిజెపి నాయకులు అవకాలు, చెవకులు పేల్చడం సిగ్గుచేటన్నారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో 372,000 మంది మత్స్యకారులకు సభ్యత్వం అందించడం జరిగింద న్నారు. మరో లక్ష మందికి సభ్య త్వాలు అందించ దానికి చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. ప్రధాని మోడీ స్వంత రాష్ట్రంలో సైతం తెలంగాణ మాది రిగా 24 గంటల ఉచిత విద్యుత్‌ను ఇవ్వడం లేదన్నారు. 18 యేండ్లు నిండిని మత్స్యకారులకు సభ్యత్వం, 18 యేండ్లు నిండి గొల్ల కుర్మలకు గొర్రెలను పంపిణీ చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. సిద్దిపేటలో మంత్రి హరీష్‌రావు లాంటి నాయకుడు దొరకడం ఇక్కడి ప్రజల అదృష్టమన్నారు. ఎంపి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ, ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్ తదితరులు మాట్లాడారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ అధార్ సిన్హా, పశుసంవర్ధశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, బిఆర్‌ఎస్ శ్రేణులు మారెడ్డి రవీందర్‌రెడ్డి, సాయిరాం, ఎడ్ల సోమిరెడ్డి, జాప శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా మత్స్యకారులకు సభ్యత్వ కార్డులను మంత్రులు పంపిణీ చేశారు.



పశువైద్య కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రులు హరీశ్‌రావు, శ్రీనివాస్‌యాదవ్

## జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెను విరమింపచేయాలి

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రొబేషన్ కాలం ముగిసిన జూనియర్ పంచాయతీకార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెను విరమింప చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ప్రొబేషన్ కాలం పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి పనుల్లో వారి పాత్ర అధికమన్నారు.

ప్రతి గ్రామ పంచాయతీకి కార్యదర్శిని నియమించే బదులు జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం నియమిం చిందన్నారు. 4 సంవత్సరాలు ప్రొబేషన్ కాలం పూర్తి చేసిన తరువాత వారి ఉద్యోగాలు క్రమబద్ధీకరిస్తున్నట్టు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారని కూనంనేని గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 2019 ఏప్రిల్ నుంచి గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషన్ కాలం 2022 ఏప్రిల్‌తో పూర్తయిందన్నారు. వారి ప్రొబేషన్ కాలాన్ని మరొక ఏడాది పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేశారని.. అది కూడా ఈ ఏడాది ఏప్రిల్ 11తో ముగిసిందని గుర్తు చేశారు. నాలుగేళ్లు ప్రొబేషన్ పూర్తయినప్పటికీ రెగ్యులరైజ్ చేయకపోవడం అన్యాయ మన్నారు. 2008 పంచా యతీరాజ్ చట్టం అనుసరించి పంచాయతీ కార్యదర్శుల మూలవేతనం గ్రేట్‌ఫోర్ ఉద్యోగులకు రూ. 21,582 ఇవ్వాల్సి ఉండగా.. జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు రూ. 15000 మాత్రమే ఇస్తున్నారని కూనంనేని ఆవేదన వ్యక్తం చేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తూ.. 4 సంవత్సరాల ప్రొబేషన్ కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించాలని కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## త్వరలో రైతుల ఖాతాల్లో పిఎం కిసాన్ సొమ్ము

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం సొమ్ము రైతుల ఖాతాల్లో త్వరలో జమ కానున్నాయి. రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ సన్నాహాలు చేస్తోంది. పిఎం కిసాన్ పథకంలో ఉన్న రైతులకు 14వ విడత సొమ్ములు ఒక్కొక్కరికి 2 వేల రూపాయలు చొప్పున అందనున్నాయి. మరోపక్క 13 ఇనస్టాల్ మెంట్ కింద ఫిబ్రవరి నెలలో 2 వేల రూపాయలను విడుదల చేసినప్పుడు కొంద మంది రైతులకు వివిధ కారణాల వల్ల వారి ఖాతాల్లోకి ఈ నిధులు జమ కాలేదు. ఈ సమయంలో దేశ వ్యాప్తంగా 8,80,28,357 మంది రైతుల ఖాతాల్లోకి ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధులను విడుదల చేసింది. అయితే కొందరి రైతులకు సంబంధించిన వివరాలు సక్రమంగా లేకపోవడం, అబ్దిదారుల పేర్లలో తేడాలు ఉండటం వంటి సాంకేతిక కారణాల వల్ల వారికి ఈ సొమ్ములు జమ కాలేదు. ఈ నేపథ్యంలో అటువంటి పొరపాట్లను సరిచేసిన తదుపరి త్వరలో విడుదల చేసే 14వ విడత నిధులతోపాటు, 13వ విడత సొమ్మును వారికి జమ చేయనున్నట్లు వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.

# నీరా పేరుతో గౌడవృత్తిని నాశనం చేయొద్దు

### ప్రతి కల్లుగీత కార్మికుడికి లైసెన్స్ ఇవ్వాలి

### రౌండ్‌టేబుల్ సమావేశంలో అఖిలపక్ష నేతల డిమాండ్



సమావేశంలో అభివాదం చేస్తున్న గట్టు రామచంద్రారావు, రామారావుగౌడ్ తదితరులు

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** నీరా వల్ల గౌడ వృత్తికి నష్టజరగకుండా చూడాలని ప్రతి కల్లుగీత కార్మికుడికి లైసెన్స్ ఇవ్వాలని పలువురు అఃలపక్ష నేతలు డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జైగౌడ్ ఉద్యమం జాతీయ కమిటీ అధ్యక్షులు వట్టికూటి రామారావు ఆధ్వర్యంలో కల్లు,నీర తెలంగాణ ప్రభుత్వ పథకాలు అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి వైఎస్సార్‌టిపి నేత గట్టు రాంచందర్‌రావుగౌడ్‌తోపాటు వివిధ పార్టీలు, సంఘాలకు చెందిన నాయకులు హాజరయ్యారు. ఈసంరద్భంగా గటు రాంచందర్‌రావు మాట్లాడుతూ నీరాపేరుతో గౌడవృత్తిని నాశనం చేయొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగేగౌడ వృత్తికి రక్షణ చట్టాలు ఉం డాలని డి మాండ్ చేశారు. గౌడ్‌లు రాజకీయంగా ఎదిగి హక్కులు సాధించుకోవాలన్నారు. జైగౌడ్ ఉద్యమ అధ్యక్షులు వట్టికూటి రామారావు గౌడ్ మాట్లాడుతూ ప్రతి కల్లు గీత కార్మికుడికి లైసెన్స్ ఇవ్వాలని కల్లుగీతకు బీమాకు, ఎక్స్‌గ్రేషియాకు తేడా ఉండవద్దన్నారు. చట్టసభల్లో గౌడ్‌లకు అవకాశం కల్పించాలని అన్ని పార్టీలను డిమాండ్ చేశారు. నీరపరిశ్రమల వల్ల గౌడ్‌లకు అన్యాయం జరగకుండా చూడాల్సిన బాద్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అలాగే గౌడ్‌లకు 15శాతం వాటాగా వైన్‌షాపులు కేటాయించాలని జిల్లాపార్టీపదవుల్లో ,ఎమ్మెల్యే ,ఎంఎల్‌సి ,ఎంపి స్తానాల్లో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్, గౌడ విద్యావంతుల వేదిక అధ్యక్షులు పల్లె ఉపేందర్‌గౌడ్, జైగౌడ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు చిట్టిబొమ్మ కిశోర్, శేషగాని నరేష్‌గౌడ్ ,రవిగారి ప్రసాద్, బొంగు రఘుగౌడ్, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో వ్యాపారులపైకి దూసుకెళ్లిన కారు

### మహిళ మృతి.. మరో ముగ్గురికి తీవ్రగాయాలు

**రామాయంపేట, మే 7, ప్రభాతవార్త:** రామాయంపేట పట్టణంలో ఆదివారం తీవ్రవిషాదం నెలకొంది. హైదరాబాద్ వైపుకు వెళ్తున్న ఒక కారు రామాయంపేట ఆర్టీసి బస్టాండ్ వద్దకు చేరుకోగానే ఆదుపుతప్పి పండ్ల దుకాణాలపై దూసుకెళ్లి బీభత్సం సృష్టించింది. ఈ ప్రమా దంలో ఒక మహిళ మృతి చెందగా, మరో ముగ్గురికి తీవ్రగాయాలు ఆయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి, కారును డ్రైవర్ అతివేగంగా, ఆజాగ్రత్తగా నడపడంతో ఆదుపుతప్పి రోడ్డుపక్కన పండ్లు అమ్ముకుంటున్న వారిపైకి దూసుకెళ్లింది.

ఈ సంఘటనలో మామిడిపళ్లు అమ్ముకుంటున్న ప్రగతి ధర్మారం గ్రామానికి చెందిన రేణుక (55) మరణించగా, రామాయంపేటకు చెందిన జట గడుదుల సత్యనారాయణతో పాటు, కామారెడ్డి జిల్లా బాగిర్తిపల్లి గ్రామానికి చెందిన గంగమణి, యూపికి చెందిన ఇద్దరు వ్యక్తులకు గాయాలు ఆయ్యాయి. కారు భీబాత్సనికి సంఘటన స్థలంలో పళ్లు చెల్లాచెదురుగా పడిపోయాయి. కారు డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోని, బాధితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



రామయంపేట వద్ద పండ్ల వ్యాపారులపైకి దూసుకెళ్లిన కారు

### ఫిట్‌కాప్ యాప్ ద్వారా

## 16 వేల మంది పోలీసులకు ఆరోగ్య పరీక్షలు

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** జంట నగరాలలో పనిచేస్తున్న పోలీసు సిబ్బంది ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు ఉద్దేశించిన ఫిట్ కాప్ యాప్ ద్వారా గడచిన ఆరు నెలల వ్యవధిలో 16 వేల మందికి పైగా పోలీసుల ఆరోగ్య పరీక్షలు సమర్థవంతంగా చేయగలిగారు. ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్న సిటీ పోలీసులు దీని ద్వారా నిత్యం తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించడంతో పాటు విధి నిర్వహణలో మరింత చురుకుగా పని చేసేందుకు దోహదపడుతుందని కొత్వాల్ ఆనంద్ తెలిపారు. స్వచ్ఛంద సంస్థ హెల్పింగ్ హ్యాండ్ ఫౌం డేషన్ (హెచ్‌హెచ్‌ఎఫ్) ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఈ యాప్‌ను వాడుతూ కఠిన పరిస్థితుల్లో కూడా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న 60 మంది సిటీ పోలీసులకు కొత్వాల్ ఆనంద్ అవార్డులతో పాటు టీ షర్ట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు విధుల నిర్వహణలో ఎంత ఒత్తిడితో వున్నా ఆరోగ్యం విషయం లో కచ్చితంగా శ్రద్ధ వహించాలని, ఆహారం విషయంలో మరింత జాగ్రత్తగా వుండాలని కోరారు.

ఈ సందర్భంగా అవార్డులు అందు కున్న పోలీసులు తమ అనుభవాలను వివరించారు. ఆరోగ్యం సవ్యంగా లేని పోలీసుల విషయంలో హెచ్‌హెచ్‌ఎఫ్ నిర్వాహకులు తమ వంతుగా సహాయం అందిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిటీ పోలీసు విభాగం జాయింట్ కమిషనర్ (కో..ఆర్డినేషన్) డాక్టర్ గజారావు భూపాల్, డిసిపి సునితారెడ్డి, హెచ్‌హెచ్‌ఎఫ్ ముర్తబా తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ కీలక విధుల్లో రాణిస్తున్న పోలీసులకు రివార్డులు అందించిన కొత్వాల్ ఆనంద్

# సర్పంచ్‌లపై సిఎంకు ఎందుకింత వివక్ష?

- పంచాయతీల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి
- వారి హక్కుల్ని కాలరాస్తున్న సర్కారు: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** రాష్ట్రంలో గ్రామ పంచాయతీ సర్పంచులకు ప్రభుత్వం చేసిన పనులకు నిధులు విడుదల చేయకపోవడంతో ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉన్నదని సిఎం కెసిఆర్ సర్పంచులపై ఇంత వివక్ష ఎందుకు చూపుతున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సిఎం కెసిఆర్‌పై మండిపడ్డారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరాభవన్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఛలో ఎన్ఆర్ఐ సెల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరించారు. రాష్ట్ర అభివృద్ధికి ఆయువు పట్టైన గ్రామాలను అభివృద్ధి పథంలో నడుపుతూ జాతీయ స్థాయిలో అవార్డులు సాధించడంలో కీలకమైన సర్పంచులు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో అప్పుల ఊబిలోకి కూరుకుపోయారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా గ్రామాల్లో హరితహారం వైకుంఠదామాలు డంపింగ్ యార్డులు పల్లె ప్రకృతి వనాలు క్రీడా మైదానాలు పారిశుధ్య నిర్వహణ తాగునీరు వంటి అభివృద్ధి కార్యక్రమాలను సర్పంచులు, పాలక మండలి సభ్యులు విజయవంతంగా చేపడుతున్నారని అన్నారు. రాజకీయాలకతీతంగా గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న సర్పంచులకు ఆరు మాసాలుగా నిధులు మంజూరు కాకపోవడంతో అప్పుల పాలయ్యారు. ఒక్కొక్క సర్పంచ్‌కు రూ.20 నుండి రూ.50 లక్షల నిధులు రావాల్సి ఉంటాయి. బాధ్యతాయుతంగా పనిచేస్తున్న సర్పంచులు బిల్లులు రాక బలవన్మరణాలకు పాల్పడే పరిస్థితి నెలకొందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నిధులు వచ్చినప్పుడు డిజిటల్‌కీ సాయంతో మండల పంచాయతీ అధికారులు సర్పంచ్‌లకు సంబంధం లేకుండా నేరుగా కరెంటు చార్జీలు ట్రాక్టర్ వాయిదాలు చెల్లిస్తున్నారని, మండల పరిషత్ కార్యాలయంలో పనిచేసే కంప్యూటర్ ఆపరేటర్ల వేతనాలు సైతం పంచాయతీలపైనే భారం వేస్తున్నారు. మండల పంచాయతీ అధికారికి ప్రభుత్వం చెల్లించాల్సిన రవాణా భత్యాన్ని సైతం పంచాయతీలు చెల్లిస్తున్నాయని అన్నారు. అభివృద్ధి పనుల బిల్లులు సమర్పించి ఆరు నెలలు గడుస్తున్నా నేటికి నిధులు విడుదల కాలేదు. ప్రభుత్వ శాఖల కరెంటు బిల్లులు పెండింగ్ పెడుతూ గ్రామ పంచాయతీలను ముక్కు పిండి వసూలు చేయడం ఏంటన్నారు. ఆరు నెలలుగా ఎసిడిపి నిధులు కూడా రావడంలేదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వాపోయారు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదని రాష్ట్ర ప్రభుత్వం యుటిలైజేషన్ సర్టిఫికేట్ సమర్పించడం లేదని కేంద్ర ప్రభుత్వం ఆరోపణలు చేసుకుంటూ నిధుల విడుదల జాప్యం చేస్తూ సర్పంచులకు బలి చేస్తున్నారు. మహిళకు కేటాయించిన జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ పదవిలో మహిళకు కూర్చోబెట్టాలని హితవు పలికారు. వివిధ గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం అప్పులు తీసుకువచ్చి పనులు చేపట్టామని ఆరునెలలుగా నిధులు విడుదల కాకపోవడంతో ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. మా గ్రాంట్లు మాకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచులు అప్పుల ఊబిలో నుండి బయట పడేలా ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని సర్పంచులు కోరారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు గిరినాగభూషణం, పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ బండ శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# మోడీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్ విజయభేరి

## 56 పరుగుల తేడాతో లక్నోసూపర్‌జెయింట్స్ ఓటమి




**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ విజయ యాత్ర కొనసాగిస్తోంది. ప్రత్యర్థి ఎవరైనా సరే ధీటుగా ఎదుర్కొంటున్నది. అహ్మదాబాద్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో లక్నోసూపర్ జెయింట్స్‌ను హార్థిక్ పాండ్యాసేన చిత్తుగా ఓడించింది. 227 పరుగుల కొండంత లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నో నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లనష్టానికి 171 పరుగులుమాత్రమేచేసింది. దీనితో 56 పరుగుల తేడాతో సూపర్‌విక్టరీకొట్టింది గుజరాత్‌జట్టు. లక్నో బ్యాటర్లలో ఓపెనర్లు డీకాక్ 41 బంతుల్లో 70 పరుగులు, ఏడుఫోర్లుమూడు సిక్సర్లతో చెలరేగాడు.కైల్‌మేయర్స్ 32 బంతుల్లో ఏడు ఫోర్లు రెండు సిక్స్‌లతో 48 పరుగులుచేసి ఇద్దరుమాత్రమే రాణించారు. ఇతర బ్యాటర్లు విఫలం అయ్యారు.

గుజరాత్ బౌలర్లలో నాలుగు వికెట్లతో మోహిత్‌శర్మ దుమ్మురేపాడు. షమీ, నూర్ అహ్మద్, రషీద్‌ఖాన్ తలో వికెట్ తీసారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నోసూపర్‌జెయింట్స్‌కు సూపర్‌బోణీ వచ్చింది. ఆజట్టు ఓపెనర్లు రెచ్చిపోయి ఆడారు. క్వింటన్ డీకాక్, కైల్‌మేయర్స్ ఇద్దరూ పోటీపడిమరీ బౌండరీలు బాదేశారు. ఈ ఇద్దరి ధాటికి గుజరాత్ బౌలర్లు డిఫెన్స్‌లో పడ్డారు. ఈ క్రమంలో మొదటి వికెట్‌కు 50 పరుగుల భాగస్వామ్యం తెచ్చారు. ప్రమాదకరంగా మారుతున్న ఈజోడికి బ్రేకులు వేసాడు మోహిత్‌శర్మ. 32 బంతుల్లో 48 పరుగులుచేసిన కైల్‌మేయర్స్ మోహిత్‌శర్మ బౌలింగ్‌లో పెవిలియన్ బాట పట్టాడు. కైల్‌మేయర్స్ మోహిత్‌శర్మ బౌలింగ్‌లో పెవిలియన్ బాటపట్టాడు. కైల్‌మేయర్స్ ఇచ్చిన క్యాచ్‌ని రషీద్‌ఖాన్ అద్భుతంగా పట్టాడు. దీనితో 88 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. తర్వాతవచ్చిన దీపక్‌హుడా మళ్లీ నిరాశనే మిగిల్చాడు. 11 బంతుల్లో 11పరుగులుచేసి షమీ బౌలింగ్‌లోక్రీజును వీడాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా డీకాక్ తన అర్థసెంచరీపూర్తిచేసాడు. అయితే ఆతనికి మరో ఎండ్‌లో సహకారంలేదు. మార్కస్ స్టొయినిస్ నాలుగు పరుగులు మాత్రమేచేసి మోహిత్ బౌలింగ్‌లోఔట్ అయ్యాడు. దీనితో 130 పరుగులవద్ద మూడో వికెట్ నష్టపోయింది. తర్వాత దూకుడు మీదున్న క్వింటన్ డీకాక్‌కూడా 70 పరుగులుచేసి రషీద్‌ఖాన్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు.

తర్వాత నికొలస్ పూరన్ మూడు పరుగులుమాత్రమేచేసి నూర్ అహ్మద్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. తర్వాత ఆయుష్ బదోని కాసేపు మెరుపులు మెరిపించాడు. అయితే అప్పటికే ఆలశ్యమయింది. చివరిలో బదోని కృణాల్‌పాండ్యాలను మోహిత్‌శర్మ ఔట్‌చేయడంతో లక్నో కథముగిసింది. అంతకుముందు గుజరాత్ బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. గుజరాత్‌జోరుకు లక్నో బౌలర్లు అల్లాడిపోయారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లనష్టానికి 227పరుగులుచేసింది.

గిల్ 51 బంతుల్లో 94 పరుగులుచేసి నాటౌట్‌గానిలతిచాడు. ఏడుసిక్స్‌లు, రెండుఫోర్లుకూడా లాగేసాడు. వృద్ధిమాన్‌సాహా 43 బంతుల్లో 81 పరుగులుచేసాడు. పది ఫోర్లు, నాలుగు సిక్సర్లతో రాణించాడు. ఇద్దరిధాటికి ఓదశలో గుజరాత్ ఇన్నింగ్స్ 250 పరుగుల దిశగాసాగింది. అఈయితే మిడిల్‌ఓవర్లలో గుజరాత్ బ్యాటర్లు కాస్త స్లో అవడంతో రెండుపరుగుల టార్గెట్‌కుమాత్రమే పరిమితం అయింది. హార్థిక్ పాండ్యా 15 బంతుల్లో 25పరుగులు, డేవిడ్‌మిల్లర్ 12 బంతుల్లో 21పరుగులునాటౌట్‌గా నిలిచాడు. లక్నోబౌలర్లలో మోహిసిన్‌ఖాన్, అవేశ్‌ఖాన్‌లు చెరోవికెట్‌తీయగలిగారు.



## ఆర్సీబీ బౌలర్ సిరాజ్ తీరుపై నెటిజన్ల ఫైర్!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 16వ సీజన్ ఆటతోనే కాకుండా తరచూ ఆటగాళ్లమధ్యజరిగే ఘర్షణలతోనూ వార్తల్లో నిలుస్తోంది లక్నో సూపర్‌జెయింట్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్‌లో విరాట్‌కోహ్లీగంభీర్‌మధ్యజరిగిన గొడవ మర్చిపోకముందే మరోవివాదం తలెత్తింది. ఢిల్లీతోజరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ బౌలర్ మహ్మద్‌సిరాజ్ ఢిల్లీ ఓపెనర్ ఫిల్ సాల్ట్‌తో వాగ్వాదానికి దిగాడు. మధ్యలోకలగచేసుకున్న డేవిడ్ వర్నార్‌తోసైతం గొడవపడ్డాడు. ఢిల్లీకేపిటల్స్ ఓపెనర్లు ఫిల్‌సాల్ట్, డేవిడ్ వార్నర్లు మ్యాచ్‌లో ఎడాపెడా ఫోర్లు, సిక్సర్లు కొడుతూ స్కోరుబోర్డును పరుగులుపెట్టించారు. ఆర్సీబీ బౌలర్ మహ్మద్‌సిరాజ్ బౌలింగ్‌లోనూ దంచికొట్టాడు. బౌండరీతో సిరాజ్‌కు వర్నార్ వెల్కమ్ పలికితే సాల్ట్‌సైతం భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. ఐదో ఓవర్‌లో సిరాజ్ మళ్లీ బౌలింగ్‌కు వచ్చాడు. ఆ ఓవర్‌లో తొలిరెండు బంతులను స్టాండ్స్‌లోకి పంపిన సాల్డ్‌మూడో బంతికి నాలుగుపరుగులుచేసాడు. నాలుగోబంతి ఎత్తులోనుండి వెళ్లడంతో అంపైర్ వైడ్‌గా ప్రకటించకపోవడంతో సాల్ట్ లెగ్ ఎంపైర్‌వైపు చూసాడు. లెగ్ అంపైర్ బంతిని చెక్‌చేసి వైడ్‌అని ప్రకటించాడు. అపుడు సిరాజ్‌నుచూసి సాల్ట్ ఏదో అన్నాడు. దీనితో సిరాజ్ ఆగ్రహంగా సాల్ట్‌పైకి దూసుకెళ్లాడు. మధ్యలోకి వచ్చిన వర్నార్‌కు సిరాజ్‌వేలు చూపిస్తూ వార్నింగ్ ఇచ్చాడు. తర్వాత సాల్ట్‌వైపుచూస్తూ తన నోటిపై వేలుపెట్టి నోరుమూసుకో అనేవిధంగ ఆసైగచేసాడు. అక్కడే ఉన్న ఆర్సీబీ కెప్టెన్ డుప్లెసిస్ సిరాజ్‌ను అక్కడినుంచి తీసుకెళ్లాడు. దీనితో ఇపుడు సిరాజ్‌పై పలువురు నెటిజన్లు మండిపడుతున్నారు.

## పిన్నవయసులోనే జైస్వాల్ రికార్డు



**జైపూర్:** రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ యశస్విజైస్వాల్ ఐపిఎల్ 16వ సీజన్‌లో తన ఫామ్ కొనసాగిస్తున్నాడు. ఆదివారం ఎస్సార్‌హెచ్‌తో జరిగిన మ్యాచ్‌లో జైస్వాల్ కొత్తరికార్డు సాధించాడు. 27 పరుగుల వ్యక్తిగత స్కోరువద్ద ఐపిఎల్‌లో వెయ్యిపరుగులు పూర్తిచేసిన పిన్నవయసు బ్యాటర్‌గా రికార్డు సాధించాడు. రెండో పిన్నవయస్కుడని జైశ్వాల్‌ను క్రికెటర్లుప్రశ ంసించారు. 21 ఏళ్ల 130 రోజుల్లో 34 ఇన్నింగ్స్‌లో జైశ్వాల్ ఈఫీట్‌సాధించాడు. జైస్వాల్‌కంటేముందు రిషబ్‌పంత్ 20ఏళ్ల 218 రోజులు 35 ఇన్నింగ్స్‌లో వెయ్యిపరుగులుమార్క్ అందుకుని తొలిస్థానంలోనిలిచాడు.

## దాదాతో కోహ్లీ షేక్‌హ్యాండ్ నెట్టింట వైరల్!

**న్యూఢిల్లీ:** బిసిసిఐ మాజీ అధ్యక్షుడు టీమిండియా మాజీ సారథి సౌరబ్ గంగూలీ స్టార్‌క్రికెటర్ విరాట్‌కోహ్లీ మధ్య నెలకొన్న వివాదానికి తెరపడింది. ఐపిఎల్ 2023 సీజన్‌లో గతనెల 15న ఢిల్లీకేపిటల్స్ రాయల్‌ఛాలెంజర్స్ జట్లమధ్య జరిగిన తొలిమ్యాచ్ సందర్భంగా గంగూలీకి కరచాలనం ఇచ్చేందుకు విరాట్ విముఖత చూపించాడు. సోషల్‌మీడియాలో ఆసంఘటన వైరల్ అయింది. తాజాగా శనివారం మరోసారి రెండుజట్లమధ్యపోరుజరిగింది. ఇందులో బెంగళూరుపై ఢిల్లీ అద్భుత విజయం సాధించింది. ఈ క్రమంలోనూ ఆర్సీబీ బౌలర్ సిరాజ్ ఢిల్లీ బ్యాటర్‌సాల్ట్‌లమధ్య స్వల్ప వాగ్వాదంచోటుచేసుకుంది. అయితే అంపైర్లు ఆటగాళ్లకు సర్దిచెప్పడంతో ఆది అంతటితో ఆగిపోయింది. మ్యాచ్‌ముగిసిన తర్వాత మాత్రం ఆసక్తికరసంఘటన జరిగింది. గతమ్యాచ్‌లో సౌరభ్ గంగూలీ కోహ్లీ ఒకరినొకరు ఆగ్రహంగా చూసుకోడం కరచాలనంచేసుకోడానికి విముఖత చూపించడంవంటివి జరిగితే ఈసారి మాత్రం గంగూలీ వద్దకువెళ్లిన విరాట్ ఆతడితో కరచాలనంచేసి కాసేపు ముచ్చటించాడు. దీనితో సోషల్‌మీడియాలో ఫ్యాన్స్ హర్షం వ్యక్తంచేసారు. ఈ విడియో ఇపుడు నెట్టింట వైరల్‌గా మారింది. ఈసారి లక్నోతో మ్యాచ్‌జరిగితే గౌతమ్ గంభీర్ కోహ్లీ ఇలాగే కలిసిపోవాలని ఫ్యాన్స్ ఆకాంక్షించారు.



## సన్స్‌ఆఫ్ సెహ్వాగ్‌తో కోహ్లీ సరదా!

**మొహాలి:** ఢిల్లీకేపిటల్స్, ఆర్సీబీ జట్లమధ్య జరిగినపోటీలో విరాట్‌కోహ్లీని చూసేందుకు ఢిల్లీనుంచి కూడా అభిమానులు తరలివచ్చారు. గతంలో ఢిల్లీలో కోహ్లీ నివసించడం పశ్చిమ్‌విహార్‌లోని అద్దె ఇంట్లో ఉండే ఆతడితో పరిచయస్తులు అందరూ ఈమ్యాచ్ వీక్షించేందుకువచ్చారు. తర్వాత గుర్‌గాంవ్‌లోని డిఎల్‌ఎఫ్ ఫేజ్‌వన్‌లో సొంత ఇంటికి మారారు. బాలి వుడ్ నటి అనుష్కశర్మతో పెళ్లి తర్వాత తన కాపురం మొత్తం ముంబయికి షిఫ్ట్‌చేసాడు కింగ్‌కోహ్లీ. ఆలిబాగ్ ఏరియాలోని బంగ్లాలో నివసిస్తున్నాను. ఒకరకంగా విరాట్‌కోహ్లీ లోకల్‌బాయ్‌కావడంతో ఆతడినిచూడటానికి పెద్ద ఎత్తున ఫ్యాన్స్ వచ్చారు. మాజీ క్రికెటర్లుకూడా స్టేడియంలోకనిపించారు. టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేందర్ సెహ్వాగ్‌కుమారులు స్టేడియానికి వచ్చాడుఉ. ఆర్యవీర్ సెహ్వాగ్, వేదాంత్ సెహ్వాగ్ విఐపి బాక్స్‌లోకూర్చుని మ్యాచ్ తిలకించారు. మ్యాచ్‌ముగిసిన తర్వాత ఇద్దరూ కోహ్లీని కలిసారు. వారితో సరదాగా ఫోటోలకు కోహ్లీ ఫోజులిచ్చాడు.

## జట్టులోంచి పోతాడనుకుంటే తల్లకిందులుచేస్తాడు!

### లక్నో జట్టుపై చెలరేగిన వృద్ధిమాన్‌సాహా



**అహ్మదాబాద్:** ఐపిఎల్ ఆరంభ సీజన్‌నుంచి ఆడుతున్న అతికొద్దిమంది క్రికెటర్లలో వృద్ధిమాన్‌సాహా ఒకడు. వికెట్‌కీపర్ అనే ట్యాగ్‌లైన్ ఉండటంతో సాహా ఇన్నేళ్లయినా ఐపిఎల్‌లోకొనసాగుతూ వస్తున్నాడు. ఈ 16 ఏళ్లలో ఎన్నోజట్లకు ఆడిన సాహా మంచి అనుభవం గడించాడు. గతేడాది సాహా గుజరాత్ టైటాన్స్‌లోకి వెళ్లడం అరంగేట్రం ఏడాదిలోనే ఆజట్టు ఛాంపియన్‌గా నిలవడంతో సాహా జట్టులో రెగ్యులర్‌ప్లేయర్‌గా మారిపోయాడు.

తాజాగా ఐపిఎల్ 16వ సీజన్‌లో సాహా అంతగా రాణించిందిలేదు. ఒకటో రెండోమ్యాచ్‌ల్లో తన ప్రభావంచూపించిన సాహా త్వరగానే ఔట్ అయ్యాడు. వచ్చీరావడంతో బౌండరీలు సిక్సర్లు కొట్టాలనేప్రయత్నంతో వికెట్ పారేసుకున్నాడు. కెఎస్‌భరత్ లాంటి నాణ్యమైన వికెట్‌కీపర్ ఉన్నా పాండ్యామాత్రం సాహాకే అవకాశం ఇచ్చాడు. సాహాలో ఉన్న ప్రత్యేకత ఇక ఆడటంలేదు. జట్టులోచోటు ఉండదన్న పరిస్థితుల్లో బ్యాటింగ్‌తోరాణిస్తాడు. లక్నోసూపర్‌జెయింట్స్‌తోజరిగిన మ్యాచ్‌లో అదేజరిగింది. ఈ సైఈజన్లఓ సాహా తొలిసారి తన బ్యాటింగ్‌పవర్‌చూపించాడు. 43 బంతుల్లోనే 81 పరుగులుచేసినసాహా ఇన్నింగ్స్‌లో పదిఫోర్లు నాలుగుసిక్సర్లు లాగేసాడు.

# క్రెడిట్ కార్డులతో బీమా చెల్లింపులకు నో!

**న్యూఢిల్లీ, మే 7:** నగదు రహిత లావాదేవీలు ఇటీవల విపరీతంగా పెరిగిపోయాయి. రానున్న మూడేళ్లలో రోజువారీ పేమెంట్స్‌లో సగం డిజిటల్ చెల్లింపులేనని నివేదికలు చెబుతున్నాయి.



క్రెడిట్ కార్డుల వినియోగం మధ్య విపరీతంగా పెరిగిపోతోంది. బీమా చెల్లింపుల నుంచి వివిధ రకాల వ్యాపార లావాదేవీల వరకు వినియోగదారులు వీటిని ఉపయోగిస్తున్నారు. అయితే దీనికి అతి త్వరలో బ్రేక్ పడనుంది. బీమా పాలసీపై తీసుకున్న లోన్లు తిరిగి చెల్లింపు విధానంపై ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డిఎఐ) సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ తరహా లావాదేవీల్లో క్రెడిట్ కార్డు ద్వారా పేమెంట్ చేసే ఆప్షన్ నిలిపివేయాలని అన్ని జీవిత బీమా సంస్థలను ఉద్దేశించి సర్క్యులర్ విడుదల చేసింది. ఈ సూచనను వెంటనే అమల్లోకి తేవాలని ఆదేశంచింది. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ యాక్ట్, 1999లోని సెక్షన్ 14 కింద ఈ సర్క్యులర్‌ను ఐఆర్‌డిఎఐ జారీ చేసింది. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్ మెంట్ అథారిటీ కూడా నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పిఎస్) టైర్-2 ఖాతాలలో సబ్‌స్క్రిప్షన్‌లు, కంట్రిబ్యూషన్‌ల కోసం క్రెడిట్ కార్డు చెల్లింపులు ఆమోదించడాన్ని నిలిపివేస్తున్నట్లు ఆగస్టు 2022లో ప్రకటించింది. అప్పు తీసుకోవడమే పరమావధి అన్నట్లు అంతగా అవసరంలేకున్నా బీమా పాలసీపై కస్టమర్లు రుణాలకు వెళ్తున్నట్లు ఐఆర్‌డిఎఐ గుర్తించిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ ప్రక్రియ పేపర్ లెస్‌గా ఉండడంతో చాలాసులభంగా ఈలోన్లు ఆమోదం పొందుతున్నట్లు నిపుణులుపేర్కొంటున్నారు. అత్యవసర ఆర్థిక పరిస్థితుల్లో మిక్కిలి ఉపయోగకరమైన ఎంపికను తక్షణ అవసరాల కోసం ఎక్కువగా యాక్సెస్ చేస్తున్నట్లు రెగ్యులేటరీ దృష్టికి వెళ్లనట్లు భావిస్తున్నారు.

# లాభాలను పంచుతున్న స్మాల్‌క్యాప్ షేర్లు

**ముంబై, మే 7:** వరుసగా స్మాల్ క్యాప్ షేర్లు తమ ప్రతాపాన్ని నిరూపించుకుంటున్నాయి. తమను నమ్మి ఇన్వెస్ట్ చేసిన పెట్టుబడి దారులకు దీర్ఘకాలంలో మంచి రాబడులను అందిస్తున్నాయి. స్టాక్ ఎంపికలోనే ఇదంతా ఉంటుందని నిపుణులు చెబుతుంటారు. మంచి ఫండమెంట్స్ చూసుకుని షేర్లలో పెట్టుబడులు పెట్టడం చాలా ముఖ్యం. కిల్బర్న్ ఇంజినీరింగ్ లిమిటెడ్ కంపెనీ షేర్లు గడచిన 20 యేళ్ల కాలంలో పెట్టుబడి దారులు డబ్బును ఈ స్మాల్ క్యాప్ కంపెనీ 85 రెట్లు పెంచేసింది. తనను నమ్ముకున్న ఇన్వెస్టర్లకు కనకవర్షం కురిపిస్తూ మల్టీబ్యాగర్ రాబడులను అందించింది. రూ.382.44 కోట్లు విలువైన స్మాల్‌క్యాప్ కంపెనీ గడచిన మూడు సంవత్సరాల్లో కూడా పెట్టుబడిదారులకు ఏకంగా 740 శాతం రాబడిని అందించింది. ఈ కంపెనీ పారిశ్రామిక ఉత్పత్తులను తయారు చేసే వ్యాపారంలో నిమగ్నమై ఉంది. మూడేళ్ల కిందట బిఎస్ఇలో షేర్ విలువ రూ.12.55 వద్ద ఉండగా, ప్రస్తుతంమార్కెట్లో స్టాక్ ధర రూ. 106.05 వద్ద ఉంది. ఎవరైనా ఇన్వెస్టర్ మూడేళ్ల కిందట కిల్బర్న్ ఇంజినీరింగ్ షేర్లలో రూ.లక్ష పెట్టుబడి పెట్టిన వారికి ప్రస్తుతం మార్కెట్ విలువ ప్రకారం రూ.8.45 లక్షలకు చేరుకుంది. అలాగే ఎవరైనా 20 యేళ్ల కిందట ఈ కంపెనీలో లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టిన ఇన్వెస్టర్లు ప్రస్తుతం మార్కెట్ విలువ ప్రకారం దీర్ఘకాలం కొనసాగించి నట్లయితే రూ.85.5 లక్షలకు చేరుకుని ఉండేది.




# 10 నెలల గరిష్టానికి విదేశీ నిల్వలు!

**ముంబై, మే 7:** భారత విదేశీ మారక నిల్వలు 10 నెలల గరిష్టానికి చేరాయి. భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) తాజా గణాంకాల ప్రకారం ప్రస్తుత యేడాది ఏప్రిల్ 28తో ముగిసిన వారానికి విదేశీ మారక నిల్వలు అంతకుముందు వారంతో పోలిస్తే 4.5బిలియన్ డాలర్లు పెరిగి 588.78 బిలియన్ డాలర్లకు చేరాయి. రూపాయి మారకానికి మద్దతిస్తూ ఆర్‌బిఐ జోక్యం చేసుకోవడంతో నిల్వలు పెరిగాయి. విదేశీ మారక నిల్వల్లో సింహభాగమైన కరెన్సీ ఆస్తుల విలువ 4.996 బిలియన్ డాలర్లు పెరిగి 519.485బిలియన్ డాలర్లకు చేరిందని ఆర్‌బిఐ తెలిపింది. అయితే బంగారం నిల్వలు 494 మిలియన్ డాలర్లు తగ్గి 45.657 బిలియన్ డాలర్లకు చేరాయి. దేశంలో 2021 అక్టోబర్‌లో ఎప్పుడూ లేనంతగా విదేశీ మారకపు నిల్వలు 645 బిలియన్ డాలర్ల గరిష్ట స్థాయికి చేరాయి. అయితే అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో రూపాయిపై ఒత్తిడి తలెత్తడంతో ఆర్‌బిఐ చర్యలు చేపట్టింది. దానికోసం పెద్ద ఎత్తున డాలర్లు ఖర్చు చేసింది. దాంతో ఇటీవల విదేశీమారకపు నిల్వలు కొంత మేర తగ్గాయి. ఈ క్రమంలో ఆర్థిక కార్యకలాపాలు పుంజుకోవడం, ద్రవ్యోల్బణం కట్టడి, మూలధన వ్యయంపై దృష్టి, కరెంట్ ఖాతా లోటు తగ్గడం వంటి అంశాలు విదేశీ మారక నిల్వలు పెరిగేందుకు దోహదపడ్డాయని ఆర్‌బిఐ పేర్కొంది.



# అదానీ, టాటా పవర్‌లకు లాభాల జోరు

**ముంబై, మే 7:** దేశంలో ప్రైవేట్ విద్యుత్ రంగ సంస్థ అదానీ పవర్ తాజాగా తన నాలుగో త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. దీనికి ముందు టాటాల నేతృత్వంలో నడుస్తున్న టాటా పవర్ కూడా అద్భుతమైన ఫలితాలను నమోదు చేసింది. నాలుగో త్రైమాసికంలో అదానీ పవర్ కంపెనీ రూ.5,242 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గత సంవత్సరం ఇదే కాలంలో కంపెనీ నికర లాభం కేవలం రూ.4,645.47 కోట్లుగా ఉంది. యేడాది ప్రాతిపదికన 13శాతం అధిక లాభాన్ని నమోదు చేసింది. 2023 మొత్తం ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికాల్లో కలిగి కంపెనీ రూ.10,727 కోట్లను నికర లాభంగా నమోదు చేసింది. ఇక టాటా పవర్ కూడా లాభాల విషయంలో ఏ మాత్రం తగ్గనంటూ మంచి ఫలితాలను నమోదు చేసింది. నాలుగో త్రైమాసికంలో నికర లాభం రూ.939 కోట్లుగా నమోదు చేసింది. ఇది గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే 48శాతం అధికమైంది. ఈ క్రమంలో కంపెనీ ఒక్కో షేరుపై రూ.2 డివిడెండ్ చెల్లించాలని నిర్ణయించింది. మొత్తం ఆర్థిక సంవత్సరానికి కంపెనీ లాభం 3,810 కోట్ల రూపాయలుగా నిలిచింది.




## వాణిజ్యం

# ఫోన్‌పేలో యుపిఐ లైట్ ఫీచర్

**ముంబై, మే 7:** యుపిఐ చెల్లింపులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్న మొత్తాలకూ యుపిఐని వినియోగించడం ఇప్పుడు సర్వ సాధారణమైంది. ఏ చిన్న వస్తువు కొన్నా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి బ్యాంకు ఖాతాలోని డబ్బులు చెల్లించొచ్చు. ఇందుకోసం యుపిఐ పిన్ ఎంటర్ చేయాల్సి ఉంటుంది. ఇప్పుడు పిన్ ఎంటర్ చేసే పని కూడా లేకుండా మరింత సులభంగా చెల్లింపుల కోసం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ (ఎన్‌పిసిఐ) యుపిఐ లైట్ ఫీచర్‌ను తీసుకొచ్చింది. గతేడాది సెప్టెంబర్‌లోనే దీనిని ప్రవేశపెట్టింది. ఇప్పటికే పేటిఎం ఈ ఫీచర్‌ను ప్రారంభించింది. తాజాగా ఫోన్‌పే కూడా అదే జాబితాలో చేరింది. యుపిఐ లైట్ అంటే చిన్న మొత్తాల డిజిటల్ చెల్లింపుల కోసం తీసుకొచ్చిన ఫీచర్. సాధారణంగా పేమెంట్ చేయాలంటే యుపిఐ పిన్ తప్పనిసరి. ఈ ఫీచర్ యాక్టివేట్ చేసుకుంటే సింగిల్ క్లిక్‌తో పిన్ ఎంటర్‌చేసే పనిలేకుండా చెల్లింపులు చేయొచ్చు. ఇందుకోసం వ్యాలెట్‌లో కొంత మొత్తం యాడ్ చేయాల్సి ఉంటుంది. ఒకేసారి గరిష్టంగా రూ.2వేల వరకు అమౌంట్ యాడ్ చేసుకోవచ్చు. ఒకసారి రూ.200 వరకూ లావాదేవీని సింగిల్ క్లిక్‌తో పూర్తి చేయొచ్చు. ఒకవేళ బ్యాంకు సేవల్లో అంతరాయం ఉన్నా పేమెంట్ చేయడానికి ఎలాంటి ఇబ్బందీ ఉండదు. సత్వరమే లావాదేవీ పూర్తి చేయొచ్చు.




# చాట్‌జిపిటికి ఇన్ఫోసిస్ నారాయణ్ మూర్తి ఓకే..

**వాషింగ్టన్, మే 7:** ప్రపంచవ్యాప్తంగా టెక్ రంగంలో ప్రస్తుతం సంచలనాలు సృషిస్తోంది ఏఐ టూల్ చాట్‌జిపిటి. ఇది మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయం కాబోతోందని, లక్షల ఉద్యోగాలు రానున్న కాలంలో పోనున్నాయని వార్తలు వెల్లువెత్తుతున్నాయి. అయితే దీనిపై ఇన్ఫోసిస్ ఫౌండర్ ఎన్ నారాయణ మూర్తి తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించారు. టెక్ రంగంలో సుదీర్ఘ అనుభవం కలిగిన 76 యేళ్ల నారాయణ మూర్తి పెరుగుతున్న ఆర్టిఫీషియల్ ఇంటెలి జెన్స్ ఉపయోగం గురించి మాట్లాడారు. జానాన్ని పెంచుకునేందుకు చాట్‌జిపిటి ఆధునిక కాలంలో మంచి సాధనమని మూర్తి వెల్లడించారు. మానవ మెదడు చాలా శక్తివంతమైనదని, ఇది చాట్‌జిపిటి లాంటి ఏఐ టూల్స్ కంటే అత్యుత్తమంగా అవసరానుగుణంగా మార్పులు చేసుకోగలదని అన్నారు. అందువల్ల వేగంగా చాట్‌జిపిటి విస్తరించడంతో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. ఇలాగే 80ల దశకంలో కోడ్ జనరేటర్లు వచ్చినప్పుడు యువత ఉద్యోగ అవకాశాలను కోల్పోతుందని ఆందోళనలు వెల్లువెత్తాయని, అయితే మానవ మేధస్సు వాటి కంటే అత్యుత్తమ పనితీరుతో పెద్ద సమస్యలకు పరిష్కారా లను చూపారన్నారు.




# బ్లూస్టోన్‌లో టీమ్‌సెక్ 100 మిలియన్ డాలర్ల పెట్టుబడి!

**బెంగళూరు, మే 7:** రతన్ టాటా మద్దతు గత బెంగళూరుకు చెందిన ఆభరణాల కంపెనీ బ్లూస్టోన్‌లో 100 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని సింగపూర్ స్టేట్ ఇన్వెస్టర్ టీమ్‌సెక్ ఆలోచిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ పెట్టుబడి ద్వారా బ్లూస్టోన్‌లో సుమారు 20శాతం వాటా ఆ కంపెనీకి సొంతం కానుంది. తర్వాత క్రమంగా ఈ పెట్టుబడి 500 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని తెలిసింది. కరోనా మహమ్మారి తర్వాత క్రమంగా ఆభరణాలకు డిమాండ్‌పెరుగుతుంది. చైనా తర్వాత ఇండియా రెండవ అతిపెద్ద ఆభరణాలను వినియోగించే దేశంగా ఉంది. బ్లూస్టోన్ స్టోర్లను విస్తరించడానికి ఇదే సరైన సమయం. ఈ ఒప్పందం ద్వారా భారత్ మార్కెట్లో ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ వ్యాపారం పుంజుకుంటుందని బ్లూస్టోన్ వర్గాలు పేర్కొన్నాయి. అన్ని చర్చలు సఫలమైతే జులై-సెప్టెంబరు నాటికి డీల్ కుదుర్చుకోనున్నట్లు తెలుస్తోంది. బ్లూస్టోన్ 2024 నాటికి 300 స్టోర్లను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఈ ఒప్పందం గురించి టీమ్‌సెక్ ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps